



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**వరికపూడిసెల లిఫ్ట్ స్కీమ్ ప్రక్రియ వేగవంతం**

- అక్టోబరు నాటికి డీపీఆర్, ప్రీ ఫీజిబిలిటీ రిపోర్ట్, ప్రజాభిప్రాయ సేకరణ
- నాలుగు నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలి
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల

9

# రివ్యూలు కాదు.. రిజల్ట్స్ కావాలి

- ఫైళ్లు పెండింగులో ఉంటే పాలన స్తంభించినట్టే
- వన్ స్టేట్-వన్ విజన్-వన్ టీమ్-వన్ మిషన్... ఇదే స్వర్ణాంధ్ర లక్ష్యం
- రియాక్టివ్ నుంచి ప్రో యాక్టివ్ దిశగా అధికారులు పని చేయాలి
- జిల్లాకు 25, నియోజకవర్గానికి 10-15 ప్రాధాన్యతాంశాలను గుర్తించాలి
- 8వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2




*శాఖలు, అంశాలపై గంటల తరబడి రివ్యూలు చేయడం కాదు... రిజల్ట్స్ కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలెక్టర్లను, అధికారులను నిర్దేశించారు. అధికారుల బల్లలపై ఫైళ్లు పెండింగ్‌లో పడి ఉంటే రాష్ట్రంలో అభివృద్ధితో పాటు పాలన కూడా పూర్తిగా స్తంభించిపోయినట్లేనని ఆయన వ్యాఖ్యానించారు. రెండురోజుల పాటు జరిగే 8వ కలెక్టర్ల సదస్సు రాష్ట్ర సచివాలయంలో గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీఎం కలెక్టర్లకు, అధికారులకు సరికొత్త దిశానిర్దేశం చేశారు. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి 'ప్రోయాక్టివ్ గవర్నెన్స్' వైపు వేగంగా అడుగులు వేయాలని, నాయకత్వ పటిమ పెరిగితేనే ప్రభుత్వ పథకాలు, ఫలాలు ప్రజలకు సమర్ధవంతంగా చేరుతాయని స్పష్టం చేశారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్ చరిత్రలోనే తొలిసారిగా లీడర్‌షిప్ స్కిల్స్‌పై ప్రత్యేక సెషన్‌ను అజెండాలో చేర్చి అధికారుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. కేవలం సమీక్షలకే పరిమితం కాకుండా ఫలిత సాధనే ధ్యేయంగా పనిచేయాలని తేల్చిచెప్పారు. "వన్ స్టేట్-వన్ మిషన్-వన్ ఎయిమ్" సూత్రంతో స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ప్రతి జిల్లాలో 25 టాప్ ప్రాజెక్టులు, ప్రతి నియోజకవర్గంలో 10-15 ప్రాధాన్య ప్రాజెక్టులను గుర్తించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. 2027 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను భూ వివాదాలు లేని మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని, ప్రభుత్వంపై వచ్చే ఫేక్ ప్రచారాలను క్షణాల్లో తిప్పికొట్టకపోతే ఆ నష్టం యంత్రాంగానికే చుట్టుకుంటుందని హెచ్చరించారు.*

ఇళ్ల పట్టాలు, క్రమబద్ధీకరణ

**జాబితాను సిద్ధం చేయండి**

పది రోజుల్లో సమగ్ర ప్రణాళికతో రండి

3

నాయకత్వంలో కొత్త ఆలోచన

**పాలనలో సరికొత్త వేగం**

న్యూ ఏజ్ గవర్నెన్స్‌తో స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన

4





**సీసీఎల్ఏలో స్ట్రక్చర్డ్ ల్యాండ్ బ్యాంక్ పోర్టల్**

- ఎస్సీలకు కలిగే ప్రయోజనాలను బుడగ జంగాలకూ వర్తింప చేయండి
- ప్రణాళిక ప్రకారం కలెక్టర్లు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి
- యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సీఎం ఆదేశాలు

3

**రాష్ట్ర ఆర్ధిక వృద్ధికి జిల్లాలే చోదకశక్తులు**

5

- అవకాశాలను అన్‌లాక్ చేస్తేనే జీఎస్‌డీపీ లక్ష్యం సాధ్యం
- పెట్టుబడులను ఆకర్షించేలా అక్టోబరులో ప్రాంతీయ సదస్సులు

4

రైతులు, వినియోగదారులపై

**ఎల్ నినో ప్రభావం పడనివ్వొద్దు**

నిత్యావసరాల ధరల నియంత్రణకు యాక్షన్ ప్లాన్ రూపొందించండి




**పర్యాటక గమ్యస్థానంగా ఏపీ**

- అపార వనరులు రాష్ట్రం సొంతం
- టూరిజం అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ
- కేంద్రం నుంచి పూర్తి సహకారం
- పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఉద్ఘాటన
- విశాఖలో ఘనంగా ప్రారంభమైన 41వ ఐఏటీవో వార్షిక సదస్సు
- దేశానికే ప్రధాన పర్యాటక కేంద్రంగా ఏపీ: రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్

7



**నాగార్జున యూనివర్సిటీ గోల్డెన్ జూబ్లీ వేడుకలు**

ప్రత్యేక పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన మంత్రి లోకేష్

6

**కూటమిలో విభేదాలే గొడ్డలి పార్టీ లక్ష్యం**



- ఫేక్ ఖాతాలతో మిత్రపక్షాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు
- టీడీపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

9

**ప్రైవేటు భూమిని 22(ఎ)లో పెడితే అధికారులపై చర్యలు**



- జాబితా నుంచి తొలగింపు, చేర్పులకు విధి విధానాలతో జీవోలు
- 9 లక్షల ఎకరాల ఫ్రీ హోల్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు
- మీ భూమి-బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ప్రాజెక్ట్‌తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- కలెక్టర్ల సదస్సులో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని

9

**రాష్ట్రంలో నిశ్శబ్ద నీటి విప్లవం**

- సాగునీటి రంగంలో సీఎం చంద్రబాబు ముందుచూపు, పట్టుదల, కృషి అనితర సాధ్యం
- వాటర్ మ్యాన్‌గా ప్రస్తుతిస్తూ ఎకనమిక్ టైమ్స్ పత్రిక ప్రత్యేక కథనం
- కలెక్టర్ల సదస్సులో ప్రస్తావించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

10

# రివ్యూలు కాదు... రిజల్ట్స్ కావాలి

- ఆలోచనలతో పాటు... అమలూ ఉండాలి
- వన్ స్టేట్-వన్ విజన్-వన్ టీమ్-వన్ మిషన్... అదే స్వర్ణాంధ్ర
- కరవు ప్రాంతాలకు నీళ్లిస్తేనే నాకు సంతృప్తి
- రియాక్టివ్ నుంచి ప్రో యాక్టివ్ దిశగా అధికారులు పనిచేయాలి
- జిల్లాకు 25, నియోజకవర్గానికి 10-15 ప్రాధాన్యతాంశాలను గుర్తించాలి
- మభ్యపెట్టే విధంగా కాదు... వాస్తవ నివేదికలు కావాలి
- కలెక్టర్లు, అధికారులు, మంత్రుల మధ్య పోటీ ఉండాలి
- 8వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- సాగునీటి రంగంలో విశేష కృషి చేసి వాటర్ మ్యాన్‌గా నిలిచిన సీఎం చంద్రబాబుకు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో స్టాండింగ్ ఒవేషన్




అమరావతి (చైతన్యరథం): శాఖలు, అంశాలపై గంటల తరబడి రివ్యూలు చేయడం కాదు... రిజల్ట్స్ కావాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలెక్టర్లను, అధికారులను నిర్దేశించారు. రాష్ట్ర సచివాలయంలో 8వ జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రారంభమైంది. గురువారం తొలిరోజు సమావేశంలో కలెక్టర్లకు, అధికారులకు వివిధ అంశాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజా సేవకులుగా ఉందాం... ఈగోలు వద్దని కలెక్టర్లకు సూచించారు. గత సమావేశంలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులు ఇక నుంచి తప్పనిసరి కావాలన్నారు. ఓనర్షిప్ తీసుకోగలిగితేనే... లీడర్షిప్ ఇవ్వగలరంటూ అంటూ మంత్రులకు, అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... '27 నెలల్లో అనేక వ్యవస్థాగత మార్పులు చేశాం. ఆ ఫలితాలు కనిపిస్తున్నాయి. 28 కొత్త పాలసీలతో అవకాశాలను అన్‌లాక్ చేశాం. రియాక్టివ్ గవర్నెన్స్ నుంచి ప్రో యాక్టివ్ గవర్నెన్స్‌కు వెళ్లాలి. ఫైల్ పెండింగ్ అంటే అభివృద్ధి పెండింగే. ఫిర్యాదు పెండింగ్ అంటే ప్రజలకు న్యాయం పెండింగ్. విజన్ ఉన్నా.. దాన్ని అమలు చేయకుంటే... అవి నెరవేరని ఆశలుగానే మిగిలిపోతాయి. ఇప్పుడు కాలం మారింది. పనిచేస్తేనే సరిపోదు.. ఫేక్ ప్రచారాలకు కౌంటర్ కూడా ఇవ్వాలి. ఫేక్ ప్రచారం చేస్తుంటే లీడ్ తీసుకుని రియాక్ట్ అవ్వాలి. ప్రభుత్వాన్ని మభ్యపెట్టే నివేదికలు వద్దు... వాస్తవాలు చెప్పాలి. రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ మొత్తంగా 12 గంటలు జరుగుతుంది... ఇది చాలా కీలకం. సమస్యను దాచిపెడితే పెద్దది అవుతుంది... ఓపెన్‌గా చర్చిస్తే పరిష్కారం లభిస్తుంది. సాధారణ పరిపాలన కాదు... ప్రజలు మెచ్చే సుపరిపాలన కావాలి. శాఖలు పోటీ పడాలి. జిల్లాలు పోటీ పడాలి. సెక్రటరీలు పోటీ పడాలి, కలెక్టర్లు పోటీ పడాలి. బెస్ట్ ప్రాక్టీసెస్ షేర్ చేసుకుందాం... బెస్ట్ పాలసీలు అమలు చేద్దాం. వన్ స్టేట్-వన్ విజన్-వన్ టీమ్-వన్ మిషన్... అదే స్వర్ణాంధ్ర.' అన్నారు.

## టీమ్ సక్సెస్‌తోనే అభివృద్ధి

'ఈసారి లీడర్‌షిప్ అంశంపై కలెక్టర్ల సదస్సులో ప్రత్యేకంగా చర్చించాలి. కొన్నిచోట్ల లీడర్‌షిప్ లోపం ఉంది. ఉద్యోగుల సామర్థ్యం పెంపు కోసం వివిధ కోర్సులు కూడా నిర్వహిస్తున్నాం. ఇప్పటిదాకా 1.50 కోట్ల కోర్సులను సామర్థ్యాలను పెంచేందుకు నిర్వహించాం. డీప్‌టెక్ గవర్నెన్స్ ఉంటే అనూహ్యమైన ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంది. టెక్నాలజీని వినియోగించడం ద్వారా డేటా లేక్, అవేర్ లాంటి వ్యవస్థలతో నిర్ణయాల్లో వేగం పెరగాలి... సేవల్లో నాణ్యత పెంచాలి. గతంలో 50 ఏళ్లలో చేసే అభివృద్ధిని ఇప్పుడు 10-15 ఏళ్లలోనే సాధించేందుకు ఆస్కారం ఉంది. మనకు వనరులున్నాయి. టెక్నాలజీ కూడా అందు బాటులో ఉంది. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగంగా 27 నెలల్లో రాష్ట్ర ఆర్థికవ్యవస్థను గాడినపెట్టాం. రూ.1.40 లక్షల కోట్లు సంక్షేమానికి, రూ.1.50 లక్షల కోట్లు అభివృద్ధికి ఖర్చు చేశాం. రాయలసీమ రైజింగ్, కోస్తాంధ్ర భవిష్యత్ కొత్త పుంతలు, ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు పేరిట ప్రగతి కార్యక్రమాలు చేపట్టాం. హంద్రీనీవా, వెలిగొండ ఫేజ్-1, పోలవరం ఎడమ కాలువ, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రాజెక్టులు పూర్తిచేశాం. పోలవరం ప్రాజెక్టును 2027 మార్చి నాటికల్లా పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్డును పూర్తిచేసి గుంటూరు, విజయవాడకు రాజధానిని కనెక్ట్ చేశాం. ఎకనామిక్ టైమ్స్ పత్రిక సీఈవో టూ వాటర్‌మ్యాన్ అంటూ కథనం రాసింది. సంతోషం కలిగింది. గ్లోబల్ డ్రీమ్ కేబినెట్లో నా పేరు వచ్చినప్పుడు, సీఈవో సీఎం అన్నప్పుడు కూడా నేను ఇంత ఆనందించలేదు. రాష్ట్రంలోని భౌగోళిక అసమానతల కారణంగా కొన్ని ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఉంది... దానిని సరిచేస్తూ నీటిని ఆయా ప్రాంతాలకు నీటిని ఇవ్వగలిగితే కలిగే సంతోషం వేరు. గోదావరి-కావేరి-మహానది-గంగ లాంటి నదులు అనుసంధానమై వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తే భారత అభివృద్ధి అన్ స్టాపబుల్. ఈ నీటి భద్రత, సంరక్షణా చర్యల్ని గుర్తించి వాటర్ మ్యాన్‌గా పేరు పెట్టినందుకు సంతోషంగా ఉంది. 36 ప్రాజెక్టులు చేపట్టేందుకు క్యాలెండర్ కూడా ఇచ్చాం. వాటిని పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ప్రధాని నరేంద్రమోదీ, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సహకారం అధికారుల తోడ్పాటుతో ఈ విజయాలను సాధించగలిగాం. ఇప్పటిదాకా సాధించింది ఏ ఒక్కరివల్లో సాధ్యం కాలేదు.. మంత్రులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు.. ఇలా అందరివల్లా సాధ్యమైంది.. ఈ విజయం టీమ్ సక్సెస్.' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

## అవకాశాలను అన్‌లాక్ చేయండి... అభివృద్ధి సాధించండి

'మనకు ఉన్న అవకాశాలను అన్‌లాక్ చేయగలిగాం. ప్రతి శాఖలోనూ సంస్కరణలు తీసుకొచ్చాం. ప్రతి జిల్లాలోనూ 25 టాప్ ప్రాజెక్టులను గుర్తించాలి... నియోజకవర్గానికి 10-15 ప్రాజెక్టులను ప్రాధాన్యతగా గుర్తించి అభివృద్ధి చేయాలి. జిల్లాల్లో గ్రోత్ ఇంజిన్లను గుర్తించి దానికి అనుగుణంగా సంపద, ఆదాయాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలి. కోనసీమ కొబ్బరికి, వరికి ఫేమస్... కానీ ఇప్పుడు ఆదాయంలో వెనుకపడింది. నూతన ఆదాయ మార్గాల్ని అన్వేషించాలి. కొత్త అవకాశాలను అందిపుచ్చుకుని ఏలూరు జిల్లా ఇప్పుడు అత్యుత్తమ జిల్లాగా మారింది. అందుకే అవకాశాలను అన్‌లాక్ చేయాలని పదేపదే చెప్తున్నాను. ప్రతిస్పందించే పాలన ద్వారా సుపరిపాలన అందించాలి. క్షేత్రస్థాయిలో ప్రజలను కలవాలి. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారంపై సత్వరం స్పందించాలి. జిల్లా కలెక్టర్లుగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి... మంచి జ్ఞాపకాలను మిగుల్చుకోవాలి. మా హయాంలో పలానా జిల్లాలో ఈ పని చేశామని ప్రతి కలెక్టర్ గర్వంగా చెప్పుకునేలా పనిచేయాలి. రియాక్టివ్ గవర్నెన్స్ కంటే ప్రో యాక్టివ్ గవర్నెన్స్ ఉండాలి. ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయంటే అంటే అభివృద్ధి-పాలన పెండింగులో ఉన్నట్టే. ప్రభుత్వ సేవలను సక్రమంగా అందినప్పుడే ప్రజల నుంచి సానుకూల స్పందన ఉంటుంది. నాకు పరిపాలన కంటే సుపరిపాలన ముఖ్యం. మంత్రులు, అధికారులు, కలెక్టర్లు ప్రభుత్వ సేవలు అందించే విషయంలో... అభివృద్ధి సాధించే విషయంలో పోటీపడాలి.' అని ముఖ్యమంత్రి వివరించారు.

## నెలవారీ నివేదికలతో అభివృద్ధి ప్రయాణం

"ప్రతి నెలా ఆర్థిక నివేదికను విడుదల చేసి ఎప్పటికప్పుడు లక్ష్యాలను బేరీజు వేసుకుంటున్నాం. ప్రతి మూడు నెలలకూ జీఎస్‌డీపీని కూడా లెక్కించి ప్రగతిలో ఎక్కడ ఉన్నామో చూస్తున్నాం. 2022-23 బేస్ ఇయర్‌గా ప్రస్తుత ధరలకు అనుగుణంగా 13.44 శాతం వృద్ధి రేటు నమోదైంది. తయారీ రంగంలోనూ అభివృద్ధి నమోదైంది. జీఎస్టీ వసూళ్లు గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది రూ.25,450 కోట్ల మేర పెరిగాయి. రెవెన్యూ శాఖలో సంస్కరణల్ని అమలు చేస్తున్నాం. 120 ఏళ్ల నాటి భూ సమస్యల్ని కూడా పరిష్కరిస్తున్నాం. 1908 నుంచి అమలాపురంలో గ్రౌండ్ రెంట్ భూముల విషయంలో నిర్ణయం తీసుకుని 1,416 మందికి పట్టాలు ఇచ్చాం. 2027 నాటికి భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారుచేసే బాధ్యత మనందరిదీ. పాలన అంటే గుడ్డిగా పనిచేయటం కాదు. వినూత్న ఆలోచనలు చేయాలి. బెస్ట్ ప్రాక్టీసెస్ అనుసరించాలి. బెస్ట్ పాలసీలు తెచ్చి ప్రభుత్వ సేవలను సులభతరం చేయాలి. కొత్త ఆలోచన-కొత్త ఆవిష్కరణలతో అంతా కలిసి పనిచేద్దాం. ప్రస్తుతం 13.44 శాతం వృద్ధి నమోదైంది. దీనిని 15శాతం దిశగా తీసుకెళ్దాం.' అని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

## ఇద్దరు మహిళా అధికారులకు సీఎం ప్రశంసలు

'కొందరు వ్యక్తులు ఫేక్ ప్రచారంతో సమస్యలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. వేగంగా స్పందిస్తే దానికి కౌంటర్ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. సరైన సమయంలో స్పందించకపోతే ఆ శిక్ష ప్రభుత్వానికి పడుతుంది. కొందరు రాజకీయాలు చేస్తూ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. డీఎస్సీ-2025లో ఎక్కడా తప్పు జరగలేదు. స్పోర్ట్స్ కోటాలో నిబంధనల ప్రకారమే ఉద్యోగాలిచ్చాం. కానీ కొందరు అదే పనిగా ప్రభుత్వంపై బురదజల్లుతున్నారు. దీనిపై ఇద్దరు మహిళా అధికారులు చక్కగా స్పందించి కౌంటర్ ఇచ్చారు... వారిని అభినందిస్తున్నా. ఉద్యోగాలు వచ్చిన ఉపాధ్యాయులు కొండారెడ్డి బురుజు, విజయవాడ అంబేద్కర్ విగ్రహం, విశాఖ బీచ్ రోడ్డులో ఆరోపణలకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. దుష్ప్రచారం ఆపకపోతే వారి పార్టీని బంగాళాఖాతంలో కలుపుతామని నినదించారు. గత ప్రభుత్వం నిర్వాకంతో మార్కెట్టులోకి వచ్చిన జే బ్రాండ్ మద్యం వల్ల 30వేల మంది చనిపోయారు. వారి ఆరోగ్యం కూడా దెబ్బతింది. కల్తీ బ్రాండ్లన్నీ రద్దు చేసి పారదర్శకంగా విక్రయాలు జరిగేలా చూస్తున్నాం. విద్యుత్ టారిఫ్ పెంచకుండా నాణ్యమైన విద్యుత్ పంపిణీ చేస్తున్నాం. ఈ ఏడాది తీవ్రమైన ఎల్ నినో కారణంగా నీటి భద్రత ఓ సవాలుగా మారింది. ఈసారి రాష్ట్రంలో 54 శాతం లోటు వర్షపాతం నమోదైంది. గతేడాది ఇదే సమయానికి రిజర్వాయర్లలో 85శాతం నీటి నిల్వలు ఉంటే ఈసారి 57శాతం మాత్రమే ఉన్నాయి. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పోలవరం లాంటి ప్రాజెక్టులు పూర్తి కాలేదు. కేంద్ర ప్రాయోజిత పథకాలైన జలజీవన్ లాంటి మిషన్‌ను గత ప్రభుత్వం సరిగ్గా వినియోగించుకోలేదు. అవిచేసి ఉంటే నీటి భద్రతకు ఆస్కారం ఉండేది. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీరివ్వగలిగే వాళ్లం. తాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి రాజీ లేదు. పీఎండీఎస్, ప్రకృతి సేద్యం ద్వారా ప్రతి ఎకరానూ సాగులోకి తీసుకురావాలి. సంక్షోభంలోనే కలెక్టర్ల నాయకత్వం వెలుగు చూడాలి.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## సీఈవో టు వాటర్ మ్యాన్

ఎకనమిక్ టైమ్స్‌లో వచ్చిన వాటర్ మ్యాన్ ఆర్టికల్ గురించి కలెక్టర్ల కాన్ఫరెన్సులో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. సాగునీటి రంగంలో సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిని అభినందిస్తూ కలెక్టర్ల కాన్ఫరెన్సులో స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... 'నీటి వనరుల రంగంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం సాధించిన విజయాలను దేశం గుర్తించింది. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువల ద్వారా నీటి విడుదల గురించి వివిధ రాష్ట్రాల్లో చర్చ జరుగుతోంది. ఈ నిశ్శబ్ద పురోగతి వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారు. మొదటి కలెక్టర్ల కాన్ఫరెన్సులోనే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు నీళ్లు ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. అందుకే హంద్రీనీవా, వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ద్వారా నీళ్లు ఇవ్వగలిగాం. ఉమ్మడి రాష్ట్రంలో ఇజ్రాయెల్ నుంచి డ్రిప్ టెక్నాలజీని తీసుకువచ్చి రాష్ట్రంలో అమలుచేశాం. గతంలో డ్రిప్ పైప్ ఖరీదు మీటరు రూ.16. ఇప్పుడు 30 ఏళ్ల ద్రవ్యోల్బణం తర్వాత రూ.1.60కే దొరుకుతోంది. రాయలసీమ జిల్లాల్లో డ్రిప్ ద్వారా చేసిన సాగు, సృష్టించిన సంపదే దీనికి ఉదాహరణ. పట్టిసీమ ప్రాజెక్టును కొందరు వ్యతిరేకించారు. కానీ ఆదే ప్రాజెక్టు నుంచి ఇప్పటిదాకా 500 టీఎంసీల నీటిని తరలించగలిగాం. ప్రకాశం బ్యారేజీని ఇప్పటివరకు 200 సార్లు నింపగలిగాం. డెల్టా ప్రాంతానికి నీరు ఇచ్చాం. ముఖ్యమంత్రి చంద్రబాబు సృష్టించిన నిశ్శబ్ద నీటి ప్రయాణాన్ని రాష్ట్ర ప్రజలు, దేశం కూడా గుర్తించింది. రైతుల గురించి సీఎం పడుతున్న నిరంతర తపనను ఎకనమిక్ టైమ్స్ పత్రిక వాటర్‌మ్యాన్‌గా ఆయన్ను కీర్తిస్తూ కథనం రాసింది. ఇది సీఎం సాధించిన విజయం.. ముఖ్యమంత్రి విజయంలో ఏపీ అభివృద్ధి ఉంది." అని మంత్రి అన్నారు. కాన్ఫరెన్సులో మంత్రులు, సీఎస్ సాయిప్రసాద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# సీసీఎల్ఏలో స్ట్రక్చర్డ్ ల్యాండ్ బ్యాంక్ పోర్టల్

- **ఎస్సీలకు కలిగే ప్రయోజనాలను బుడగ జంగాలకూ వర్తింప చేయండి**
- **ప్రణాళిక ప్రకారం కలెక్టర్లు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి**
- **కలెక్టర్ల సదస్సులో యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సీఎం చంద్రబాబు ఆదేశాలు**





అమరావతి (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్న భూములకు సంబంధించి స్ట్రక్చర్డ్ ల్యాండ్ బ్యాంక్ పోర్టల్ తయారు చేయాలని రెవెన్యూ శాఖను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. 8వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో యాక్షన్ టేకెన్ రిపోర్టులపై చర్చ సందర్భంగా వేర్వేరు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉండిపోతున్న భూములను గుర్తించి వాటి వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని సీఎం స్పష్టం చేశారు. రీ సర్వే పూర్తయ్యాక ప్రభుత్వ భూములపై పూర్తి స్పష్టత వస్తుందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల వద్ద ఏళ్లుగా వినియోగం లేని భూములను గుర్తించాలన్నారు. వాటి వివరాలను కామన్ ల్యాండ్ బ్యాంక్ పోర్టల్ కిందకు తీసుకు రావాలన్నారు. జిల్లాలు, శాఖల వారీగా ప్రభుత్వ భూముల వివరాలను నమోదు చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఏ ప్రభుత్వ శాఖకు భూమి అవసరమైనా ఈ పోర్టల్ ద్వారా కేటాయించే పరిస్థితి ఉండాలన్నారు. భూమి కొరత అభివృద్ధికి అడ్డంకి కాకూడదని స్పష్టం చేశారు. ప్రాజెక్టు మంజూరైన తర్వాత భూమి కోసం వెతకకుండా ముందుగానే పారిశ్రామిక, అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన భూమిని గుర్తించాలని సూచించారు.

### మూడు నెలల కార్యాచరణ ముందుగానే...

ప్రతి ప్రభుత్వ శాఖ, కలెక్టర్ స్పష్టమైన యాక్షన్ క్యాలెండర్ రూపొందించుకుని నిర్దేశిత గడువులోగా ఫలితాలు సాధించాలన్నారు. కలెక్టర్ల సదస్సు కేవలం చర్చలకు మాత్రమే పరిమితం కాకుండా ఫలితాలు సాధించేలా ఉండాలన్నారు. జిల్లాల అధిపతులుగా కలెక్టర్లు అన్ని శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై 360 డిగ్రీల కోణంలో దృష్టి సారించాలన్నారు. శాఖల మధ్య ప్రభావితమయ్యే పనుల్ని కలెక్టర్ పరిష్కరించాలన్నారు. సమస్యల్ని ప్రస్తావించడం ఒక్కటే కాకుండా పరిష్కారం చూపేలా కలెక్టర్లు వేగంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. బాధ్యతను మరొకరికి బదిలీచేసే తత్వాన్ని విడనాడాలన్నారు. ముఖ్యమంత్రిగా తాను మూడు నెలల కార్యక్రమాలను ముందే నిర్దేశించుకుంటానని వెల్లడించారు. ప్రతి నెలా ఎస్ఐపీబీ సమావేశాలతో పాటు ప్రతి 15 రోజులకూ కేబినెట్ సమావేశంతో పాటు ప్రతి మూడు నెలలకూ కలెక్టర్ల సదస్సు, ప్రతినెలా నాలుగు రోజుల పాటు క్షేత్రస్థాయిలో ప్రజల దగ్గరకు వెళ్తున్నానన్నారు. సీఎంగా తనపై కేంద్ర ప్రభుత్వం కూడా ఉంటుందని, దానికి అనుగుణంగానే ప్రణాళిక చేసుకుంటున్నట్టు సీఎం కలెక్టర్లకు వివరించారు. కాలాన్ని సద్వినియోగం చేసుకునేలా కలెక్టర్లు కూడా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. నిర్ణయాల్లో ఎస్కేపిజం కుదరదని, రియాక్టివ్ గవర్నెన్స్ కంటే ప్రోయాక్టివ్ గవర్నెన్సుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

### యాక్షన్ టేకెన్ రిపోర్టుపై దిశా నిర్దేశం

ఎస్సీ వర్గాలకు ఇచ్చే ప్రయోజనాలను బుడగ జంగాలకు పొడిగించే అంశంపై తక్షణం ఉత్తర్వులు జారీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బుడగ జంగాలకు ఎస్సీ హోదా కల్పించే అంశం పెండింగులో ఉన్న నేపథ్యంలో ఎస్సీలకు కలిగే ప్రయోజనాలను వారికీ అందించాలని స్పష్టం చేశారు. వివిధ పరిశ్రమలతో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని అనుసంధానించాలని కోరారు. కరిక్యులమ్, పరికరాలు తదితర అంశాలను 90 రోజుల్లోగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే మంజూరైన గృహాలను వేగంగా పూర్తి చేయాలన్నారు. అదనంగా మంజూర య్యే గృహాలను దశలవారీగా అమలు చేయాలని సీఎం నిర్దేశించారు. త్వరలోనే మరో 1.5 లక్షల గృహాలు ఏపీకి అదనంగా మంజూరయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం ఉన్న నేపథ్యంలో రాష్ట్రంలో తాగునీటి సరఫరా విషయంలో అత్యవసర పనుల్ని వేగంగా పూర్తి చేయాలని నిర్దేశించారు. రాష్ట్రంలో 50శాతం హరిత ప్రాంతాన్ని సాధించేలా ప్లాంటేషన్ సీజన్‌కు ముందే అవసరమైన 20కోట్ల విత్తనాలను, మొక్కలను సిద్ధం చేసుకోవాలన్నారు. తక్కువ నీటి అవసరం ఉన్న మొక్కల్ని ప్రోత్సహించాలని, నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ విధానంలో సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 905 స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు సంబంధించి కేంద్రంతో మాట్లాడాలని స్పష్టం చేశారు.

# ఇళ్ల పట్టాలు, క్రమబద్ధీకరణ జాబితాను సిద్ధం చేయండి

### పది రోజుల్లో సమగ్ర ప్రణాళికతో రండి: ముఖ్యమంత్రి

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు లేదా ఇంటి పట్టా అందేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఇళ్ల పట్టాల పంపిణీ, గృహ నిర్మాణాలపై పరిమిత సమయం పెట్టుకుని పనిచేయాలని స్పష్టం చేశారు. ఇళ్ల పట్టాలు, గృహ నిర్మాణాలకు సంబంధించి పది రోజుల్లో సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో రావాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. 8వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో గృహ నిర్మాణం, పేదల ఇళ్ల పట్టాలు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణపై చర్చించారు. ప్రస్తుతం 1.43 లక్షల మందిని ఇళ్ల పట్టాలకు అర్హులుగా గుర్తించినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరో 1.26 లక్షల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, వచ్చే నెల 15వ తేదీ నాటికి వాటి పరిశీలన పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని 1,692 గ్రామాల్లో 18వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు అవసరమైన భూమిని గుర్తించామని అధికారులు వెల్లడించారు. ఇళ్ల పట్టాల పంపిణీ ప్రక్రియను ఏడాదిలోపు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఎంతమందికి కొత్తగా ఇళ్ల పట్టాలు ఇవ్వాలి.. ఎంతమందికి పట్టాలను క్రమబద్ధీకరించాలనే అంశాలపై స్పష్టమైన జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. రాష్ట్రంలో గృహ నిర్మాణాల పురోగతిపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. ఇప్పటివరకు 5.92 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయిందని అధికారులు తెలిపారు. మరో 5.32 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లన్నింటినీ వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తిచేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ప్రతి ఒక్కరికీ ఇల్లు లేదా ఇళ్ల పట్టా అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో జాప్యానికి తావులేకుండా నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఇళ్ల పట్టాల పంపిణీ, గృహ నిర్మాణాలకు అధిక ప్రాధాన్యమివ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇన్చార్జి మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అర్హుల గుర్తింపు నుంచి పట్టాల పంపిణీ, గృహ నిర్మాణాల పూర్తి వరకు ప్రతి దశను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేసేలా పర్యవేక్షించాలని ఆదేశించారు.




## నాయకత్వంలో కొత్త ఆలోచన

# పాలనలో సరికొత్త వేగం

**న్యూ ఏజ్ గవర్నెన్స్‌తో స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన: 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు**



అమరావతి (చైతన్యరథం): నాయకత్వంలో కొత్త ఆలోచనా విధానంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. అమరావతిలో నిర్వహించిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో 'లీడర్‌షిప్-న్యూ ఏజ్ గవర్నెన్స్' అంశంపై ఆయన మాట్లాడారు. ప్రస్తుతం తాము లీడర్‌షిప్ ట్రాన్సిషన్‌లో ఉన్నామని, న్యూ లీడర్‌షిప్ అప్రోచ్‌తో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నాయకత్వం అనేది సెల్ఫ్ మోటివేషన్‌తో ముడిపడి ఉంటుందని పేర్కొన్నారు. టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో ఆన్‌లైన్‌లో ఫైల్స్, డేటా లేక్ వంటి వనరులను సమర్థంగా వినియోగించుకోవాలని సీఎం సూచించారు. ఏఐ ద్వారా డేటాను విశ్లేషించుకుని ఎక్కడా పొరపాట్లు జరగకుండా చూసుకుంటూ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ఉండాలన్నారు. టెక్నాలజీ యుగంలో నేర్చుకోవడం నిరంతర ప్రక్రియగా మారిందని, నైపుణ్యానికి ఎంత పదును పెడితే అంత ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందన్నారు.

### ప్రపంచంలోనే అత్యుత్తమంగా భారతీయ ఎంట్రప్రెన్యూర్స్

మహిళలు-పురుషులు అనే వ్యత్యాసం గత కాలపు నినాదమని, ఇప్పుడు ఆ తేడా లేదని సీఎం చంద్రబాబు అన్నారు. బ్యూరోక్రసీకి, రాజకీయ నేతలకు వేర్వేరు నైపుణ్యాలు ఉండాల్సిందేనని పేర్కొన్నారు. ప్రతి నాయకుడూ తన బృందాన్ని ఎంత ప్రభావవంతంగా నిర్మిస్తారన్నదే ఫలితాలను నిర్ణయిస్తుందని తెలిపారు. ప్రతి రంగంలోనూ సంతృప్తి అనేదే ముఖ్యమన్నారు. ప్రపంచంలోనే భారతీయ ఎంట్రప్రెన్యూర్స్ అత్యుత్తమంగా ఉన్నారని, ప్రతిష్ఠాత్మక కంపెనీలకు వారే సారథ్యం వహిస్తున్నారని సీఎం చెప్పారు. ఏ వ్యవస్థలో అయినా ఇమిడిపోయే తత్వం భారతీయులదని, దానికి అనుగుణంగా మనం కూడా ఉండాలని సూచించారు. ప్రస్తుతం ఉద్యోగ వ్యవస్థలే మారిపోతున్నాయని, అంతిమంగా క్రెడిబిలిటీ అనేదే కీలకమని స్పష్టం చేశారు. సమాజంలోని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కలెక్టర్లు తమను తాము మార్చుకోవాలని సీఎం సూచించారు. గతంలో చాలా అంశాలపై దృష్టి పెట్టామని, ఇప్పుడు నాయకత్వంపైనే ఆలోచన చేయాలని నిర్ణయించామని తెలిపారు. నూతన నాయకత్వ విధానంతో పనిచేయడం ద్వారా వేగంగా ఫలితాలను సాధించడంతో పాటు స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యాలను చేరుకునేందుకు ఆస్కారం ఉంటుందని చంద్రబాబు చెప్పారు.

---

## రైతులు, వినియోగదారులపై

# ఎల్ నినో ప్రభావం పడనివ్వొద్దు

- **ఇరిగేషన్ ప్రాజెక్టులే కరవు నుంచి కాపాడతాయి... అందుకే వాటికి ప్రాధాన్యత**
- **నిత్యావసరాల ధరల నియంత్రణకు యాక్షన్ ప్లాన్ రూపొందించండి**
- **డిమాండ్ ఉన్న పంటల సాగుకు ప్రోత్సాహం... రైతులకు రాయితీపై విత్తన భరోసా**
- **అవసరమైతే కొన్ని పంటలకు కనీస మద్దతు ధర**
- **ఎల్‌నినో వేళ పంటల బీమా లబ్ధి రైతులకు దక్కేలా చర్యలు**
- **విపత్తులను ఆపలేం... ప్రభావాన్ని తగ్గించడం ప్రభుత్వం బాధ్యత**
- **ఎల్‌నినో ప్రభావంపై సీఎం చంద్రబాబు దిశానిర్దేశం**

అమరావతి (చైతన్యరథం): కరవు నుంచి రాష్ట్రాన్ని కాపాడేది ఇరిగేషన్ ప్రాజెక్టులేనని... అందుకే తాను వాటికి అత్యధిక ప్రాధాన్యమిస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన 8వ కలెక్టర్ల సమావేశంలో ఎల్ నినో ప్రభావం.. తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఎల్ నినో వేళ రైతులకు అవగాహన కల్పించడంతో పాటు ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎల్‌ని నో కారణంగా పంటలు నష్టపోతే రైతులకు బీమా డబ్బులు వచ్చేలా చూడాలని, వారు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టపోకూడదని సూచించారు. ఎల్‌నినో విపత్తు కాలంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దన్నారు. తాను ఇకపై ప్రతివారం ఎల్‌నినో ప్రభావంపై సమీక్షిస్తానని... ఈ అంశంపై క్షేత్రస్థాయి పర్యటనలు చేపడతానని తెలిపారు. మంత్రులు, అధికారులు, కలెక్టర్లు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ ఎల్‌నినోపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... 'ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంపై తీవ్రంగా ఉంది. తాగునీటికి, పశుగ్రాసానికి ఇబ్బంది లేకుండా చూసుకోవాలి. వర్షాధార పంటలను ప్రోత్సహించాలి. ఎల్‌నినో సమయంలో నీటి ఇబ్బందులే కాదు.. ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంది. పంటలు సరిగా పండవు కాబట్టి... నిత్యావసరాల ధరలు పెరిగే అవకాశం ఉంటుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ధరలను అదుపులో పెట్టేలా మంత్రులు, అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలి. ఈ మేరకు ఓ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి. భవిష్యత్తులో ఏ పంటలకు డిమాండ్ ఉంటుందో అంచనా వేయాలి. ఆ పంటలు వేసేలా రైతులను ప్రోత్సహించాలి. అవసరమైతే ఆ మేరకు రైతులకు సదురు పంటలకు సంబంధించిన విత్తనాలను రాయితీపై సరఫరా చేయాలి. భవిష్యత్తులో డిమాండ్ ఉన్న పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించే అంశాన్ని కూడా పరిశీలించండి. డిమాండ్ ఉన్న పంటలను ప్రోత్సహిస్తే... ఇతర ప్రాంతాల నుంచి దిగుమతులు చేసుకునే అవస్థలు తప్పుతాయి. ఉల్లి, పప్పుధాన్యాలు, చిరుధాన్యాల వంటి పంటలను ప్రోత్సహించాలి. మల్టీ క్రాప్స్ వేసేలా చూడాలి. రైతు బజార్లను యాక్టివేట్ చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఏయే పంటలను కొనుగోలు చేస్తోందో ననే అంశాన్ని పరిశీలించాలి.' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

### బీమానే రైతులకు ధీమా...

'రైతులకు ఏ రకమైన పంటలకు బీమా చేయించారో... తెలుసుకుని ఆ రకమైన పంటలు వేయించడం ద్వారా రైతులు బీమా మొత్తాలు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలి. రైతులు ఏయే పంటలకు బీమా చేసుకున్నారోననే అంశంపై కలెక్టర్లు స్పష్టమైన జాబితాలను సిద్ధం చేసుకుని.. దానికి అనుగుణంగా రైతుల్లో అవగాహన కల్పించాలి. ఓ రకమైన పంటకు బీమా చెల్లించి... వేరే పంటలు వేస్తే బీమా వర్తించకుండా పోయే ప్రమాదం ఉంది... ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఎల్ నినో విపత్తు కాలంలో ప్రకృతి వ్యవసాయాన్ని, పీఎండీఎస్ విధానాన్ని ప్రోత్సహించాలి. పచ్చదనం తగ్గకుండా చర్యలు తీసుకోవాలి. వర్షాధార పంటలు వేయడం.. పశుగ్రాసం పండించడం.. చివరి అంశంగా మల్చింగ్ కోసం విత్తనాలు వేసి పచ్చదనం తగ్గకుండా చూడాలి. విత్తనాలను డ్రోన్ల ద్వారా చల్లించే విధానంపై విస్తృతంగా ప్రోత్సహించాలి. తాగునీటికి, పశు గ్రాసానికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి. వాతావరణ పరిస్థితులను అంచనా వేసుకోవాలి. వ్యవసాయ శాస్త్రవేత్తలతో నిరంతరం చర్చించాలి. ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేలా.. రైతులు, వినియోగదారులపై భారం పడకుండా చూసేలా ఓ కార్యాచరణ సిద్ధం చేయాలి" అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### క్షేత్ర స్థాయిలో ఉండాలి... రైతుల్లో అవగాహన పెంచాలి

'ఎల్ నినో ప్రభావం మీద ఇకపై ప్రతి వారం సమీక్షిస్తాను... నేనూ ఫీల్డుకు వెళ్తాను. మంత్రులు, కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు అందరూ క్షేత్రస్థాయికి వెళ్లాలి. రైతులకు అవగాహన కల్పించాలి. ఎల్ నినో ప్రభావం రైతుల మీద పడకుండా చూడడంతో పాటు... వినియోగదారుల మీద పడకుండా చూసుకోవాల్సి ఉంటుంది. ఈ రెండు అంశాలకు హై ప్రయార్టీ ఇవ్వాలి. ఎల్ నినో విపత్తును సవాల్‌గా తీసుకుని ఉత్తమ పద్ధతులు అవలం బించేలా చర్యలు తీసుకోవాలి. విపత్తులను ఆపలేం. కానీ... ప్రజలపై ఆ విపత్తుల ప్రభావం పడకుండా చూడడమే ప్రభుత్వాల బాధ్యత. 2019 తర్వాత వచ్చిన ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో చాలా ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి కాలేదు.

ప్రాజెక్టులు పూర్తై ఉంటే... ఇప్పుడు ఎల్ నినో లాంటి విపత్తుల్లోనూ ఇబ్బందులుండేవి కావు. పట్టిసీమ 8,100 క్యూసెక్కుల నీరు డిశ్చార్జి ఉంది. ప్రకాశం బ్యారేజీకి 6,700 క్యూసెక్కులు వస్తోంది. ఈ సీజన్లో పట్టిసీమ నుంచి ఇప్పటివరకు 39.5 టీఎంసీల గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తీసుకువచ్చాం. ఈ నీటితోనే తీవ్రమైన ఎల్ నినో పరిస్థితుల్లోనూ డెల్టాలోని లక్షల ఎకరాల సాగును కాపాడగలిగాం." అని సీఎం చంద్రబాబు చెప్పారు.

### వచ్చే వేసవి వరకు ప్రణాళికలు

"36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను 3ఏళ్లలోగానే పూర్తి చేయాలి. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ, హంద్రీనీవా కాలువను వేగంగా పూర్తి చేశాం. ఇదే స్ఫూర్తితో 36 ప్రాజెక్టులను పూర్తి చేయాలి. కరవు నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవటంలో ఈ ప్రాజెక్టులే కీలకం. గోదావరి కావేరి అనుసంధానంతో పాటు జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ నీళ్లు ఇచ్చేందుకు ఆస్కారం ఉంటుంది. నిర్దేశిత గడువులోగా నెల ముందే ఆ ప్రాజెక్టులు పూర్తి కావాలి. పనులు పూర్తిచేసిన కాంట్రాక్టర్లకు, అధికారులకు ప్రోత్సాహకాలు ఇస్తాం. సంకల్పం తీసుకుని పనులు చేస్తే ప్రాజెక్టులు పూర్తి చేయడం సులభమవుతుంది. కరవు నివారణ పనుల్లో భాగంగా షెడ్లు, పశువుల దాణాకు కొరత రాకుండా చూడాలి. ఈ నెలలోనే గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌కు శంకుస్థాపన చేస్తాం. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చూడాలి. సాధ్యమైనంత మేర చెరువులను నింపి తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోండి. వచ్చే వేసవి దాకా ఇబ్బంది లేకుండా నీటి సరఫరా ప్రణాళికల్ని సిద్ధం చేసుకోవాలి. నీటి లభ్యత లేని ప్రాంతాలకు సమీపంలోని నీటి వనరుల నుంచి వివిధ ప్రాంతాలకు నీటిని తరలించేందుకు చర్యలు చేపట్టాలి. గతంలో తిరుమలకు నీటి ఎద్దడి వచ్చినప్పుడు వంద రోజుల్లోనే పైపులైన్ వేసి సంక్షోభాన్ని నివారించాం. ఇప్పటి నుంచే ప్రణాళిక చేస్తే నీటి సంక్షోభాన్ని సులువుగా ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. నీటి సరఫరాతో పాటు రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి. జలధార పనులు నిరంతరం కొనసాగాలి. ట్రెంచ్‌లు తవ్వకాలు స్ట్రక్చర్ల నిర్మాణం జరగాలి. అన్నమయ్య జిల్లా తరహాలో అంతర్గత బేసిన్లను అనుసంధానించి భూగర్భ జలాలను పెంచండి. చెరువులు నింపే అంశంపై ఓ బ్లూప్రింట్ సిద్ధం చేయండి. కరవు నివారణ చర్యల్లో భాగంగా పశువుల షెడ్లు, పశువుల దాణాకు కొరత రాకుండా చూడాలి. వ్యవసాయ శాఖతో పాటు పశు సంవర్థక, జలవనరులు, గ్రామీణాభివృద్ధి తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలి.' అని ముఖ్యమంత్రి సూచించారు.

# రాష్ట్ర ఆర్థిక వృద్ధికి జిల్లాలే చోదకశక్తులు

- **అవకాశాలను అన్‌లాక్ చేస్తేనే జీఎస్‌డీపీ లక్ష్యం సాధ్యం**
- **పెట్టుబడులను ఆకర్షించేలా అక్టోబరులో ప్రాంతీయ సదస్సులు**
- **కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు**
- **2026-27 వృద్ధిరేటు అంచనా 13.44శాతంగా నమోదైందన్న అధికారులు**



అమరావతి (చైతన్యరథం): జీఎస్‌డీపీ లక్ష్యాన్ని చేరుకునేలా జిల్లాల్లో ఉన్న అవకాశాలను అన్‌లాక్ చేయాలని, స్థానిక వనరులను సమర్థంగా మార్కెటింగ్ చేసుకుని సంపద సృష్టించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. జిల్లాల వారీగా వృద్ధి సమాచారాన్ని మంత్రులు, కలెక్టర్లకు అందించేలా ఆర్టీజీఎస్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెట్టుబడుల గ్రౌండింగ్, జీఎస్‌డీపీ సహా వివిధ అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. ధరల సూచీ సహా వివిధ అంశాలను పరిగణించేందుకు 2022-23ను బేస్ ఇయర్‌గా కేంద్రం నిర్ధారించిందని అధికారులు తెలిపారు. ప్రస్తుత ధరల మేరకు 2026-27 వృద్ధిరేటు అంచనా 13.44 శాతంగా నమోదైందని వెల్లడించారు. వ్యవసాయ అనుబంధ రంగాల జీవీఏ వృద్ధిరేటు 2026-27 తొలి త్రైమాసికంలో 14.19 శాతానికి పెరిగిందని, పరిశ్రమల రంగంలో 14.81 శాతం, సేవల రంగంలో 12.70 శాతం వృద్ధి నమోదైందని వివరించారు. ఆక్వా రంగంలో 6.61 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో 31.77 శాతం వృద్ధి నమోదైందన్నారు.


**14.28 శాతం పెరిగిన విద్యుత్ వినియోగం**

విద్యుత్ ఉత్పత్తి 24,248 మిలియన్ యూనిట్ల నుంచి 28,664 మిలియన్ యూనిట్లకు పెరిగిందని, వినియోగం 14.28 శాతం పెరిగిందని అధికారులు తెలిపారు. ఇక పారిశ్రామిక ఉత్పత్తిలో తొలి త్రైమాసికంలో రూ.1,13,638 కోట్ల జీవీఏ నమోదైందని, సేవల రంగంలో 2026-27 తొలి త్రైమాసికానికి రూ.1,60,107 కోట్ల జీవీఏ నమోదైందని వివరించారు. జీఎస్టీ ఆదాయంలోనూ 18శాతం మేర పెరుగుదల నమోదైందన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టాస్క్‌ఫోర్స్ కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని తెలిపారు. ఇప్పటివరకు జరిగిన 20 రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశాల్లో 359 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామని, రూ.13.85 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు, 10.6 లక్షల ఉద్యోగాలు వచ్చేలా ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎస్ఐపీబీ సమావేశాల్లో ఆమోదం పొందిన ప్రాజెక్టుల్లో ఇప్పటికే 160 ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయని, రూ.4.03 లక్షల కోట్ల పెట్టుబడులతో 5.9 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఎస్ఐపీబీలో అనుమతులు పొందిన ప్రాజెక్టులను వేగంగా గ్రౌండ్‌చేసేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ప్రాజెక్టుల ప్రారంభ తేదీలను కూడా ఖరారు చేయాలని, ప్రాజెక్టులు గ్రౌండ్ కావడంలో మంత్రులు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని ఆదేశించారు.

**ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం**

రాష్ట్రంలో ప్రస్తుతం తయారీ, సేవలు, వాణిజ్య రంగాల్లో 23.85 లక్షల ఎంఎస్ఎంఈలు ఉన్నాయని అధికారులు తెలిపారు. 175 ఎంఎస్ఎంఈ పార్కులకు గాను ఇప్పటికే 138 పార్కులకు ఆమోదం లభించిందని, 22 పార్కులు ప్రారంభమయ్యాయని, మిగతా 116 పార్కులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. వీటి ద్వారా రూ.2,036 కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉండగా... 31,163 మందికి ఉద్యోగాలు లభించే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది పెట్టుబడుల సదస్సులో భాగంగా విశాఖ, కాకినాడ, అమరావతి, అనంతపురం, తిరుపతిల్లో సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. వివిధ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు అక్టోబరులో ప్రాంతీయ కాన్ఫరెన్సులు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. పెట్టుబడులను మరింతగా ఆకర్షించేలా నవంబరులో 2026 భాగస్వామ్య సదస్సు జరుపుతామని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న హెలిపాడ్‌లను నోటిఫై చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వీటిని పర్యాటక రంగంతోనూ అనుసంధానించే అవకాశం ఉంటుందని సూచించారు. జిల్లా కేంద్రాల్లో నైట్ ల్యాండింగ్ ఫెసిలిటీలను ప్రారంభించేలా కేంద్రం నుంచి అనుమతులు పొందేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఆర్వోబీలు, ఆర్యూబీల నిర్మాణానికి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాల్లో అభివృద్ధి, పెట్టుబడులు, మౌలిక వసతుల పురోగతిని సమన్వయం చేస్తూ లక్ష్యాలను వేగంగా సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.





# అమూల్య బాల్యాన్ని మత్తులోకి జారనీయొద్దు

- **విద్యార్థులతో స్నేహపూర్వక సంభాషణలు పెరగాలి**
- **తల్లి, తండ్రి, డాక్టర్, పోలీస్, స్నేహితుడి పాత్ర టీచర్లు పోషించాలి**
- **సమాజం అంతా కలిసి పని చేస్తేనే డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ సాధ్యం**
- **నశాముక్త్ విద్యాలయ రాష్ట్ర స్థాయి శిక్షణలో ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు చల్ల మధుసూదనరావు**




అమరావతి (చైతన్యరథం): అమూల్యమైన బాల్యాన్ని మత్తులోకి జారకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిదీ అని ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు చల్ల మధుసూదన రావు పేర్కొన్నారు. పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో 'డ్రగ్స్ వద్దు బ్రో', నశాముక్త్ భారత్ అభియాన్ 2026-29 కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జిల్లా స్థాయి మాస్టర్ కోచ్‌లకు రాష్ట్ర స్థాయి శిక్షణ ముగింపు కార్యక్రమం చినకాకానిలోని హాయ్‌ల్యాండ్‌లో జరిగింది. రాష్ట్రంలోని ప్రతి పాఠశాల, ప్రతి విద్యార్థికీ డ్రగ్స్ నివారణ, అవగాహన, అవసరమైన సహాయాన్ని అందించేందుకు జిల్లా స్థాయి బృందాల సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఈ శిక్షణ జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల నుంచి వచ్చిన మాస్టర్ కోచ్‌లు 'డ్రగ్స్ వద్దు బ్రో' క్యాంపెయిన్‌కి ఉద్దేశించిన తమ ప్రణాళికలను ప్రదర్శనల ద్వారా వివరించారు. ఆటలు, పాటలు, స్కిట్స్ ద్వారా పిల్లలను ఆలోచింపజేసేలా కార్యక్రమాలను ప్రదర్శించారు. APSCPCR సభ్యుడు చల్ల మధుసూదనరావు మాట్లాడుతూ... డ్రగ్స్ భూతాన్ని విద్యాలయాల నుంచి తరిమికొట్టేందుకు టీచర్లు తల్లి, తండ్రి, డాక్టర్, పోలీస్, స్నేహితుడి పాత్రలను ఏకకాలంలో పోషించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. దీనికోసం జరిపే కృషిలో సమాజమంతా భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. బాలలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన, ఆనందకరమైన భవిష్యత్తును అందించేందుకు పిల్లల తల్లిదండ్రులతో పాటు అంతా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈగల్ క్లబ్ సభ్యులు, డ్రగ్స్ వద్దు బ్రో నోడల్ ఆఫీసర్ వాసిరెడ్డి విజయదుర్గ, రిసోర్స్‌పర్సన్స్ తోట పూర్ణచంద్రరావు, దుర్గారావు, సీహెచ్ దొర, సమగ్ర శిక్షా, పాఠశాల విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వివాహ వార్షికోత్సవ వేళ సతీమణి భువనేశ్వరికి సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు-భువనేశ్వరి దంపతులు గురువారం 45వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా సీఎం చంద్రబాబు తన సతీమణికి అత్యంత ప్రేమానురాగాలతో కూడిన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "హ్యాపీ యానివర్సరీ, భు! అందరూ నన్ను ముఖ్యమంత్రి అనో, పార్టీ అధ్యక్షుడు అనో పిలవవచ్చు... కానీ నా మనసుకు అత్యంత చేరువైన, నేను ఎంతో గర్వంగా భావించే 'భర్త' అనే హోదాను నాకు అందించినందుకు నీకు నా ధన్యవాదాలు" అని భావోద్వేగానికి లోనయ్యారు. ఇన్ని సంవత్సరాలుగా జీవిత ప్రయాణంలో నీతో కలిసి నడుస్తానన్న ఒకే ఒక్క ప్రమాణానికి ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. అంతకు ముందు భువనేశ్వరి కూడా సామాజిక మాధ్యమాల్లో స్పందిస్తూ... ఈ 45 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో మధుర జ్ఞాపకాలను, నిరంతర తోడ్పాటును అందించినందుకు చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుతూ సరదాగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్ర స్థాయి పోటీల్లో మంగళగిరి యువ క్రీడాకారుల ప్రతిభ







- **అభినందించిన మంత్రి నారా లోకేష్**
- **అన్ని విధాల అండగా ఉండి ప్రోత్సహిస్తామని హామీ**

మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన మంగళగిరికి చెందిన యువ క్రీడాకారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించారు. స్విమ్మింగ్‌లో రాణిస్తున్న తాడేపల్లి మండలం వడ్డేశ్వరం గ్రామానికి చెందిన కవల బాలికలు షేక్ నజ్రీన్, షేక్ నస్రీన్ కుటుంబ సభ్యులతో ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్‌ను కలిశారు. వడ్డేశ్వరంలోని జడ్పీ హైస్కూల్ ప్లస్‌లో పదో తరగతి చదువుతున్న ఈ యువ క్రీడాకారిణులు 2025-26 వైజాగ్‌లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్పోర్ట్స్ మీట్ కాంపిటీషన్స్‌లో రాణించి మూడు బంగారు, మూడు కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. వైజాగ్‌లో జరిగిన అసోసియేషన్ మీట్ 2025-26లో ఒక బంగారు, 5 వెండి పతకాలను సాధించారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన నజ్రీన్, నస్రీన్‌లను మంత్రి అభినందించారు. జాతీయ, అంతర్జాతీయ



స్థాయిల్లో సత్తా చాటేలా అన్ని విధాల అండగా ఉండి ప్రోత్సహిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాశ్రీ పాల్గొన్నారు.

**ధీరజ్ శ్రీకృష్ణను అభినందించిన మంత్రి లోకేష్**

ఇటీవల తిరుపతిలో జరిగిన అమరావతి చాంపియన్‌షిప్ 2.0లో అండర్-17 యోగా ఆర్టిస్టిక్ సోలో విభాగంలో బంగారు పతకం సాధించిన తాడేపల్లి పట్టణానికి చెందిన డి.ధీరజ్ శ్రీకృష్ణ కుటుంబ సభ్యులతో మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. అమరావతి చాంపియన్‌షిప్‌లో రాణించి మంగళగిరికి గర్వకారణంగా నిలిచిన ధీరజ్ శ్రీకృష్ణను మంత్రి అభినందించారు.

# నాగార్జున యూనివర్సిటీ గోల్డెన్ జూబ్లీ వేడుకలు

## - ప్రత్యేక పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన మంత్రి లోకేష్ -

అమరావతి (చైతన్యరథం): ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గోల్డెన్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకుని.. స్వర్ణోత్సవ వేడుకలు ఎప్పటికీ గుర్తుండిపోయేలా రూపొందించిన ప్రత్యేక పోస్టల్ స్టాంప్‌ను గురువారం సచివాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. విశ్వవిద్యాలయం 50ఏళ్ల ప్రస్థానాన్ని పురస్కరించుకుని చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలను ఈ సందర్భంగా అధికారులు వివరించారు. కార్యక్రమంలో విద్యా శాఖ కార్యదర్శి శ్యామలరావు, ఉన్నత విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె.గంగాధరరావు, రెక్టార్ ఆర్.శివరామ్‌ప్రసాద్, రిజిస్ట్రార్ జి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.







# పర్యాటక గమ్యస్థానంగా ఏపీ

- అపార వనరులు రాష్ట్రం సొంతం
- టూరిజం అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ
- కేంద్రం నుంచి పూర్తి సహకారం
- పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఉద్ఘాటన
- విశాఖలో ఘనంగా ప్రారంభమైన 41వ ఐఏటీవో వార్షిక సదస్సు
- దేశానికే ప్రధాన పర్యాటక కేంద్రంగా ఏపీ: రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్





విశాఖపట్నం (చైతన్యరథం): ఏపీని ప్రపంచస్థాయి పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడానికి అవసరమైన అన్ని రకాల ప్రకృతి, ఆధ్యాత్మిక, సాంస్కృతిక వనరులు పుష్కలంగా ఉన్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. భారతదేశంలో ఇన్ బౌండ్ టూరిజం వృద్ధిని మరింత వేగవంతం చేయడమే ప్రధాన లక్ష్యంగా, "ఇండియా - ది వరల్డ్స్ నెక్స్ట్ టూరిజం ఆపర్చునిటీ" థీమ్ తో గురువారం సాయంత్రం విశాఖపట్నంలోని 'నోవాటెల్' హోటల్ వేదికగా 41వ 'ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్' (ఐఏటీవో) వార్షిక సదస్సు అత్యంత వైభవంగా ప్రారంభమైంది.ఈ ప్రతిష్ఠాత్మక సదస్సుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సదస్సు ప్రారంభ సూచికగా 'ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ మాన్యువల్ బుక్'ను అతిథులు ఆవిష్కరించారు. అనంతరం కుంభమేళా తరహాలో ఆధ్యాత్మికత, సంస్కృతి, వారసత్వాన్ని ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఉద్దేశంతో ఏపీ పర్యాటక శాఖ రూపొందించిన ప్రతిష్ఠాత్మక 'ది గోదావరి కాల్స్' పోస్టర్‌ను మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు. అందులో 2027లో జరగబోయే గోదావరి పుష్కరాల విశిష్టతను, పర్యాటక సర్క్యూట్‌ల వివరాలున్నాయని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని వెల్లడించారు. దార్శనికుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భవిష్యత్తంలో పర్యాటక రంగానిదేనని బలంగా విశ్వసిస్తున్నారని, అందుకే ఈ రంగానికి ప్రత్యేక శ్రద్ధతో ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు.రాష్ట్రానికి ఇప్పటికే మెరుగైన అనుసంధానం ఉందన్న కేంద్ర మంత్రి, విశాఖపట్నంతో పాటు రాష్ట్రంలోని ప్రధాన పర్యాటక ప్రాంతాలకు విమాన అనుసంధానాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కొత్త విమానాశ్రయాల ఏర్పాటుతో పాటు సీప్లేన్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పర్యాటకుల ప్రయాణాలను మరింత వేగవంతం, సులభతరం చేస్తామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సరైన సమయంలో అత్యంత సమర్థుడైన, సరైన వ్యక్తి చేతిలో ఉందంటూ రాష్ట్ర పర్యాటక మంత్రి కందుల దుర్గేష్‌ను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రత్యేకంగా కొనియాడారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు పక్కా ప్రణాళికలతో చర్యలు తీసుకుంటున్నారని అభినందించారు.

**పర్యాటక గమ్యస్థానంగా ఏపీ: మంత్రి దుర్గేష్**

మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ భారతదేశ పర్యాటక చిత్రపటంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అత్యంత కీలకమైన, ప్రధానమైన పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. ఈ సదస్సు ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. పర్యాటకులు ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠాత్మక పర్యాటక అనుభవాల ద్వారా భారతదేశ సమగ్ర సంస్కృతిని అనుభూతి చెందుతారని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో దేశ విదేశాల నుంచి విచ్చేసిన పర్యాటక ప్రతినిధులు, టూర్ ఆపరేటర్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సందర్శించి, ఇక్కడి సంస్కృతి, ఆతిథ్యంతో మమేకమవ్వాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని పర్యాటక అవకాశాలను స్వయంగా తెలుసుకొని, ఏపీ పర్యాటకాన్ని ప్రపంచ వేదికపై ప్రచారం చేయడానికి భాగస్వాములు కావాలని కోరారు.ఈ సందర్భంగా 2, 3, 4, 7 రోజుల ప్రత్యేక ఏపీ పర్యాటక ప్యాకేజీలను రూపొందించాలని కోరారు. ఏపీ పర్యాటక ప్రతినిధులకు ఐఏటీఓ నమోదులో ఉచిత రిజిస్ట్రేషన్ కల్పించినట్లు తెలిపారు.

**పర్యాటకం పరుగులు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించిందని, నూతన పర్యాటక పాలసీ (2024-29) ద్వారా పెట్టుబడిదారులకు భారీ రాయితీలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. అంతేగాక క్యారవాన్, హోమ్ స్టే, ల్యాండ్ అలాట్ మెంట్, ఎంప్లాయిమెంట్ జనరేషన్, తదితర అనుబంధ పాలసీలతో గడిచిన రెండేళ్లలోనే రాష్ట్రానికి రూ. 20,000 కోట్ల పర్యాటక పెట్టుబడులు వచ్చాయని హర్షం వ్యక్తం చేశారు. పర్యాటకాభివృద్ధిని పాలసీ, ప్రాసెస్, పార్టనర్‌షిప్, ప్రాజెక్ట్, ప్రమోషన్, ప్రొడక్ట్ అనే ఆరు ప్రాథమిక సూత్రాల ఆధారంగా పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దూరదృష్టి కలిగిన నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో పర్యాటకరంగాన్ని రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, స్థానిక ఉపాధి కల్పనకు ప్రధాన 'గ్రోత్ ఇంజిన్'గా మారుస్తున్నామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రసాద్, శాస్కి, సీబీడీడీ, స్వదేశీ దర్శన్ పథకాల సహకారంతో రాష్ట్రంలో పర్యాటక ప్రదేశాలను ఆధునీకరిస్తూ మౌలిక సదుపాయాలను వేగంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విధానాలు పర్యాటక రంగానికి గొప్ప ఊతాన్నిచ్చాయని వెల్లడించారు.

**గోదావరి తీరంలో 7 ప్రత్యేక పర్యాటక సర్క్యూట్లు**

గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందించేలా ఏపీ పర్యాటక శాఖ గోదావరి పరివాహక ప్రాంతాల్లో 7 పర్యాటక సర్క్యూట్లను రూపొందించిందని మంత్రి దుర్గేష్ తెలిపారు.అందులో పంచారామ క్షేత్రాలు, శక్తిపీఠాలు, దేవీ క్షేత్రాలు, వైష్ణవ దివ్య క్షేత్రాలు, గోదావరి హెరిటేజ్ టెంపుల్స్, పుష్కర్ ఘాట్స్, అఖండ గోదావరి ప్రాంతాలుంటాయని వెల్లడించారు. చారిత్రక హేవలాక్ వంతెన, పాపికొండల పడవ ప్రయాణం, పుష్కర్ ఘాట్లు, హారతి కార్యక్రమాలు, అంతర్వేది, వాడపల్లి, అప్పనపల్లి, మందపల్లి, సామర్లకోట, ద్రాక్షారామం, పాలకొల్లు తదితర క్షేత్రాలను అనుసంధానిస్తూ పర్యాటక ప్యాకేజీలు రూపొందించామన్నారు.

పర్యాటక ప్రాంతాల్లో అత్యుత్తమ సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నామని, ఇందులో టూర్, ట్రేడ్ ఆపరేటర్ల క్రియాశీల భాగస్వామ్యం అత్యంత ఆవశ్యకమని స్పష్టం చేశారు."ప్రచారం నుంచి వ్యాపారం... పర్యాటకం నుంచి స్థానిక ఆర్థికాభివృద్ధి" అనే స్పష్టమైన ప్రణాళికతో పనిచేస్తున్నామని మంత్రి దుర్గేష్ పునరుద్ఘాటించారు. రాష్ట్రానికి విచ్చేసే పర్యాటకుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నామని, బాధ్యతాయుత పర్యాటక విధానాలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన టూర్ ఆపరేటర్లను ప్రత్యేకంగా అభినందించారు. టూర్ ఆపరేటర్లే పర్యాటక రంగానికి అసలైన స్తంభాలు అని మంత్రి కొనియాడారు.

దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన ఐఏటీఓ ప్రతినిధులను, టూర్ ఆపరేటర్లను పర్యాటక శాఖ అధికారులు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఏపీ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు విచ్చేసిన అతిథులను విశేషంగా అలరించాయి.

ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ టీడీసీ ఛైర్మన్ నీలూ శర్మ, పర్యాటక,సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్, ఏపీటీడీసీ మేనేజింగ్ డైరెక్టర్ పట్టాన్ శెట్టి రవి సుభాష్, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ విద్యాధరి, ఐఏటీఓ ప్రెసిడెంట్ రవి గోసేన్, ఛైర్మన్ సునీల్ మిత్రా, ప్రతినిధులు రాజ్ నిష్ కైస్రా, సంజయ్ రాజ్దాన్, దీపక్ కుమార్ భట్నాగర్, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన వందలాది మంది టూర్ ఆపరేటర్లు, పర్యాటక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్‌పై అప్రమత్తం

- వేసవి స్థాయిలో వినియోగం.. ముందస్తు కొనుగోళ్లకు ఆదేశం
- ప్రజలకు విద్యుత్ కొరత ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి
- మంత్రి గొట్టిపాటి రవికుమార్

అమరావతి (చైతన్యరథం): ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిన నేపథ్యంలో విద్యుత్ పరిస్థితిపై ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ వినియోగం వేసవిని తలపించే స్థాయిలోనే కొనసాగుతోందని అధికారులు మంత్రికి వివరించారు. ప్రస్తుతం రోజుకు 280 నుంచి 290 మిలియన్ యూనిట్ల మేర విద్యుత్ వినియోగం నమోదవుతోందని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలన్నింటిలోనూ ఇదే తరహా పరిస్థితులు నెలకొన్నాయని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వాతావరణ పరిస్థితుల కారణంగా విద్యుత్ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ముందుగానే విద్యుత్‌ను కొనుగోలు చేయాలని అధికారులను మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. అవసరమైన విద్యుత్‌ను ముందస్తుగా సమకూర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో కొరత ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ డిమాండ్, సరఫరా పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు స్పష్టం చేశారు. డిమాండ్ పెరిగే అవకాశాలను ముందుగానే అంచనా వేసి అందుకు అనుగుణంగా సరఫరా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

**ప్రజలకు ఇబ్బందులు రాకూడదు**

విద్యుత్ కొరత కారణంగా ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు కలగకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ లోటు లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో డిస్కంలు, విద్యుత్ ఉత్పత్తి, కొనుగోలు విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని మంత్రి రవికుమార్ ఆదేశించారు.



# స్వచ్ఛతాన్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి లోకేష్



- అక్టోబర్ 2న విజయవాడలో స్వచ్ఛతా రన్
- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో భారీస్థాయిలో నిర్వహణ

అమరావతి (చైతన్యరథం): స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 2న విజయవాడలో భారీ స్థాయిలో నిర్వహించే స్వచ్ఛతాన్ పోస్టర్ ని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖల మంత్రి నారా లోకేష్ బుధవారం రాత్రి ఉండవల్లిలోని తమ నివాసంలో ఆవిష్కరించారు. స్వచ్ఛతా రన్‌లో పాల్గొనేవారు తమ పేర్లను రిజిస్టర్ చేసుకునేందుకు అమరావతిరన్నర్స్.కామ్(డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.అమరావతిరన్నర్స్.కామ్)/టీఏఅవతీం.ఏశీఎ) పోర్టల్‌ని కూడా మంత్రి లాంచ్‌చేశారు. ఈ కార్యక్రమం లో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఈ ఈవెంట్ నిర్వహించే అమరావతి రన్నర్స్ అధ్యక్షుడు రమేష్ రావి, వారి బృందం సభ్యులు పాల్గొన్నారు.

విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ ఇంటర్నేషనల్ స్టేడియమ్ వద్ద ఆ రోజు ఉదయం 5 గంటలకు స్వచ్ఛతా రన్ ప్రారంభమవుతుంది. 5కే, 10కే, 21.1కే (హాఫ్ మారథాన్) మూడు కేటగిరీలలో ఈ రన్ ని 'అమరావతి రన్నర్స్' నిర్వహిస్తోంది. బాలురు, బాలికలు, యువత ... అన్ని వయసుల వారు పాల్గొనవచ్చు.

### టీషర్ట్స్ తోపాటు బ్రేక్ ఫాస్ట్

అన్ని విభాగాలలో విజేతలకు దాదాపు రూ.10 లక్షల విలువైన బహుమతులతోపాటు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేస్తారు. పాల్గొన్నవారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేస్తారు. టీ షర్టులతో అందజేయటంతో పాటు, ఉదయం అల్పాహారం కూడా నిర్వాహకులే ఏర్పాటు చేస్తారు. ఈ రన్ లో పాల్గొనేవారు ఈ నెల 20వ తేదీ లోపల తమ పేర్లను ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి. రాష్ట్రంతోపాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 10 వేల మంది స్వచ్ఛతా రన్‌లో పాల్గొనే అవకాశం ఉంది. ముఖ్యంగా విద్యార్థులు, యువత శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు వారికి ఆరోగ్యకరమైన జీవనశైలి, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, సామాజిక కార్యక్రమాలలో పాల్గొనేవిధంగా ప్రోత్సహిస్తారు. విజయవాడలోనే ఇటువంటి రన్ నిర్వహించడం విద్యార్థులకు, యువతకు మంచి అవకాశంగా భావిస్తున్నారు.

# చిన్నారుల కోసం 21 కొత్త పోషకాహార కేంద్రాలు

- అందుబాటులోకి అదనంగా 175 పడకలు
- ప్రస్తుతం 21 కేంద్రాలు.. 340 పడకలు
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో తీవ్ర పోషకాహార లోపంతో బాధపడు తున్న చిన్నారులకు వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయి. కొత్తగా 21 పోషకా హార పునరావాస కేంద్రాలు (ఎన్ఆర్‌సీలు) ఏర్పాటు కాబోతున్నాయి. వీటి ద్వారా 175 పడకలు అదనంగా అందుబాటు లోకి రానున్నాయి. ఇందులో ఎనిమిది 10పడకల ఎన్ఆర్‌సీలు, ఏడు 5 పడకల ఇంటిగ్రేటెడ్ ఎన్ఆర్‌సీలు, మరో ఆరు 10 పడకల కొత్త కేంద్రాలు దశలవారీగా వినియోగంలోకి రానున్నాయి. ఇవన్నీ అందుబాటులోకి వస్తే రాష్ట్రంలో ఎన్ఆర్‌సీల సంఖ్య 21 నుంచి 42కు, పడకల సంఖ్య 340 నుంచి 515కు పెరుగుతాయని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

### అరకుతో మొదలు.. నరసరావుపేట వరకు

ఇంతకు ముందు మంజూరైన ఎనిమిది 10 పడకల కేంద్రాలు అల్లూరి సీతారామరాజుజిల్లాలో అరకు, ముంచింగి పుట్, చింతపల్లి, అనకాపల్లి, బాపట్ల, నంద్యాల, సున్నిపెంట; పల్నాడు జిల్లాలో నరసరావుపేటలో రానున్నాయి. ఒక్కో కేంద్రంలో 10 పడకలు చొప్పున మొత్తం 80 పడకలు అందుబాటులోకి వస్తాయి. వీటిలో అరకు, నంద్యాల కేంద్రాల్లో పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. త్వరలో ఇవి వినియోగంలోకి వస్తాయి. ముంచింగి పుట్‌లో సివిల్ పనులకు టెండర్ ప్రక్రియ లో ఉంది. చింతపల్లిలో కొత్త భవనం నిర్మాణంలో ఉంది. అనకాపల్లిలో పనులు జరుగుతున్నాయి. గిరిజన ప్రాంతాల్లో పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారుల కోసం 7 ఇంటిగ్రేటెడ్ ఎన్ఆర్‌సీలు ఏర్పాటు చేస్తున్నారు. పోల వరం ప్రాంతంలోని అడ్డతీగల, వై.రామ వరం, పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరు,పాలకొండ, భద్రగిరి, కురుపాం, చినమేరంగిలో ఇవి రానున్నాయి. ఒక్కో కేంద్రంలో ఐదు పడకలు చొప్పున మొత్తం 35 పడకలు ఉంటాయి. అడ్డతీగల, వై.రామవరం కేంద్రాలను త్వరలో ప్రారం భించనున్నారు. కొత్త కేంద్రాల వల్ల తీవ్ర పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలకు వారి ప్రాంతానికి దగ్గర్లోనే చికిత్స అందుతుంది.

### మరో ఆరు కేంద్రాల మంజూరు

పైవాటికి అదనంగా 2026-27 ఆర్థిక సంవత్సరంలో మరో ఆరు 10 పడకల ఎన్ఆర్‌సీలను ప్రభుత్వం మంజూరు చేసింది. అన్నమయ్య జిల్లా మదనపల్లె, చిత్తూరు, తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం, కృష్ణా జిల్లా మచిలీపట్నం, శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం, పశ్చిమగోదావరి జిల్లా తణుకులో వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో కేంద్రంలో 10 పడకలు చొప్పున మరో 60 పడకలు అందుబాటులోకి వస్తాయి. 10 పడకల ఎన్ఆర్‌సీకి ఒక వైద్యాధికారి, ఒక పోషకాహార సలహాదారు, ఒక స్టాఫ్ నర్స్, ఒక వంట/సంరక్షణ సిబ్బంది, ఒక క్లీనర్ కమ్ అటెండర్‌ను మంజూరు చేశారు. 20 పడకల కేంద్రానికి ఇద్దరు వైద్యాధికారులు, ఇద్దరు పోషకాహార సలహాదారులు, ఇతర సిబ్బంది ఉంటారు.

### నిధుల కేటాయింపు

ఎన్ఆర్‌సీలకు 2026-27లో మౌలిక వసతులు, సిబ్బంది సామర్థ్యం పెంపు, ఆశా కార్యకర్తల ప్రోత్సాహకాలు, నిర్వహణ ఖర్చుల కోసం మొత్తం రూ.4.42 కోట్లు కేటాయించారు. 2024-25లో రూ.3.75 కోట్లు, 2025-26లో రూ.3.56 కోట్లు కేటాయించారు. మానవ వనరుల కోసం ఏడాదికి రూ.12.22 కోట్లు మంజూరు చేశారు.

### 99 శాతం కేసుల విజయవంతం

ఐదేళ్లలోపు తీవ్ర పోషకాహార లోపం (ఎస్ఏఎం)తో పాటు వైద్య సమస్యలు ఉన్న చిన్నారులకు ఎన్ఆర్‌సీల్లో ప్రత్యేక వైద్యం, పోషకాహారం అందిస్తున్నారు. ఈ కేంద్రాల్లో చికిత్స పొందుతున్న పిల్లల్లో అత్యధికులు ఆరోగ్యంగా కోలుకుంటున్నారు. 2024-25లో 5,961 మంది చిన్నారులు చేరగా.. 5,878 మంది కోలుకుని డిశ్చార్జి అయ్యారు. వీరి శాతం 98.60గా ఉంది. 2025-26లో 6,195 మంది చేరగా.. 6,168 మంది కోలుకున్నారు. 2026 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 2,492 మంది చేరగా.. 2,462 మంది కోలుకున్నారు. ఈ కాలంలో 98.80 శాతంగా నమోదైంది.

## అధికారులు స్పష్టంగా వివరణ ఇస్తున్నా...

# డీఎస్సీపై ఆగని జగన్ విషం చిమ్ముడు

- కోర్టు మొట్టికాయలు వేసినా సిగ్గులేకుండా దుష్ప్రచారం
- దొంగే దొంగ అన్నట్లుగా జగన్ రెడ్డి వ్యాఖ్యలు
- విద్యార్థులపై అంత ప్రేమ ఉంటే నీట్ నిరసనలకు దూరం ఎందుకు?
- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మండిపాటు

అమరావతి (చైతన్యరథం): మెగా డీఎస్సీపై వైసీపీ నాయకులు చేస్తోన్న ప్రతీ ఆరోపణకు అధికారులు సమాధానం ఇచ్చినప్పటికీ జగన్మోహన్ రెడ్డి కావాలనే బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మండిపడ్డారు. గురుపూజోత్సవం నాడే ఆర్మీ మాజీ ఉద్యోగిని అవమానించి ఆయన సర్టిఫికేట్స్ చూపించాలని డిమాండ్ చేసిన సాక్షి విలేకర్లు.. జగన్మోహన్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన డిగ్రీ సర్టిఫికేట్ కూడా అడగాలని సూచించారు. 16వేల కుటుంబాల్లో వెలుగులు నింపిన డీఎస్సీపై సంవత్సరం తరువాత నిందలు వేయడం సరికాదని ధ్వజమెత్తారు. ఈ మేరకు ఎమ్మెల్సీ శ్రీకాంత్ గురువారం ఓ వీడియో విడుదల చేశారు.

దొంగే దొంగ అన్నట్లుగా గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతున్నారు. జగన్ వ్యాఖ్యలు విని జనం నవ్వుకుంటున్నారు. డీఎస్సీపై వైసీపీ నాయకులు చేస్తోన్న ఆరోపణలపై విద్యాశాఖ అధికారులు ఆధారాలతో సహా జవాబులు ఇచ్చారు. స్పోర్ట్స్ కోటా, రెగ్యులర్ డీఎస్సీలపై పూర్తి వివరణ ఇచ్చారు. అయినప్పటికీ అదే అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజం అని భ్రమింపజేయాలని చూస్తున్నారు. 2019 ఏడాదిలో అవే అబద్ధాలతో జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసగించారు.

### జగన్ డిగ్రీ ఏమిటి?

యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు మంత్రి నారా లోకేష్ జాతీయ, అంతర్జాతీయ స్థాయి కంపెనీలను ఇవాళ రాష్ట్రానికి తీసుకొస్తున్నారు. కానీ వైసీపీ నాయకులు మాత్రం రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తున్నారు. జర్నలిస్టు ముసుగులో సాక్షి విలేకర్లు టీచర్లను వేధిస్తున్నారు. గురు పూజోత్సవం నాడు ఆర్మీ ఉద్యోగిని అవమానించారు. స్కూల్‌కి వెళ్లి ఆయన సర్టిఫికేట్ ఇవ్వాలని బెదిరించారు. సాక్షి విలేకర్ ఏమైనా న్యాయవాదా.. పోలీసు అధికారా? ఆయనకు ఎందుకు ఇవ్వాలి.



మేము ఇప్పుడు డిమాండ్ చేస్తున్నాం జగన్మోహన్ రెడ్డి డిగ్రీలను చూపించాలి. ఆయన క్వాలిఫికేషన్ ఏంటో చెప్పాలి. ఒక రాజకీయపార్టీని నడిపే అధికారం కూడా జగన్మోహన్‌రెడ్డికి లేదని ఎమ్మెల్సీ శ్రీకాంత్ ధ్వజమెత్తారు.

### కాక్రోచ్‌లపై ప్రేముంటే ఢిల్లీ నిరసనలకు ఎందుకెళ్లలేదు?

జగన్మోహన్ రెడ్డి నిజంగా కాక్రోచ్... మనిషి కాదు. కాక్రోచ్ లపై అంత ప్రేమ ఉంటే నీట్‌కు వ్యతిరేకంగా ఢిల్లీ నిరసనల్లో ఎందుకు పాల్గొనలేదు. విద్యార్థుల నిరసనలకు మద్దతు ఎందుకు పలకలేదు. ర్యాలీలు ఎందుకు చేయలేదు. ఎందుకు ప్రెస్ మీట్ పెట్టలేదు. జగన్మోహన్ రెడ్డిపై ఉన్న 11సీబీఐ కేసుల కు భయపడే కేంద్రానికి వ్యతిరేకంగా నిరసన తెలప లేక పోయారు. కేంద్రం కన్నెర్ర చేస్తే జగన్ బతుకు తీహార్ జైలుకే. ఢిల్లీ వెళ్లిన ప్రతీసారి బీజేపీ పెద్దల కాళ్లు పట్టుకుని ఇవాళ ఇక్కడ నాటకాలు ఆడుతున్నారు.

### కోర్టు మొట్టికాయలు వేసినా..

చుట్టం చూపుకి వచ్చినట్లు స్పెషల్ ఫ్లైట్ లో బెంగళూరు నుంచి తాడేపల్లి వచ్చి ఏదో ప్రెస్ మీట్ పెట్టి బురద జల్లి ఇవాళ వెళ్లిపోతున్నారు. ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి కానీ ఇలా మాట్లాడటం సిగ్గుమాలిన పని. ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసి 11మందిని ఎమ్మెల్యేలుగా చేశారు. వారితో సహా అసెంబ్లీకి రాని జగన్ తీరు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నా రు. మెగా డీఎస్సీ ఎంతో పారదర్శకంగా జరిపాం. సుమారు 42వేల ప్రశ్నలు తయారు చేసి జంబ్లింగ్ ప్రక్రియ ద్వారా ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించాం. డీఎస్సీపై సందేహాలు ఉంటే కోర్టులకు వెళ్లి తేల్చుకోవాలి. ఈ విషయంలో వైసీపీ నాయకులకు కోర్టు కూడా మొట్టికాయలు వేసింది. ఇప్పటికే జగన్ చేసిన ప్రతి ఆరోపణకు అధికారులు సమాధానం చెప్పారు. మంత్రి లోకేష్ ఎంతో కార్యదీక్షతో 16,347 కుటుంబాలకు డీఎస్సీ ద్వారా వెలుగులు ఇస్తే సంవత్సరం తర్వాత ఇప్పుడు వాళ్లను అవమానించి నట్లు ప్రవర్తించడం దారుణం. కష్టపడి ఉద్యోగం తెచ్చుకున్న వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం సరికాదని ఎమ్మెల్సీ శ్రీకాంత్ స్పష్టం చేశారు.

# కూటమిలో విభేదాలే గొడ్డలిపార్టీ లక్ష్యం

- ఐక్యతను దెబ్బతీసేందుకు వైసీపీ కుట్రలు
- ఫేక్ ఖాతాలతో మిత్రపక్షాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు
- టీడీపీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి
- కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధి, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి ఎన్డీఏ కూటమిగా ఏర్పడ్డాయని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సహకారంతో, మంత్రి నారా లోకేశ్ చొరవతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో రాష్ట్రానికి భారీగా నిధులు, ప్రాజెక్టులు, పెట్టుబడులు వస్తున్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక జగన్ రెడ్డి, గొడ్డలి పార్టీ నేతలు మిత్రపక్షాల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

**సోషల్ మీడియా ఫేక్ ఖాతాలతో..**

కూటమి నేతలు, కార్యకర్తల పేర్లతో నకిలీ సోషల్‌మీడియా ఖాతాలు సృష్టించి.. ఒక పార్టీకి చెందిన వ్యక్తులుగా మరో మిత్రపక్ష నాయకులపై వ్యక్తిగత విమర్శలు, దూషణలకు పాల్పడుతున్నారని పల్లా మండిపడ్డారు. టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య అపోహలు సృష్టించి కూటమి ఐక్యతను దెబ్బతీయడమే గొడ్డలి పార్టీ లక్ష్యమన్నారు. ఇలాంటి కుతంత్రాలకు టీడీపీ శ్రేణులు రెచ్చిపోవద్దని సూచించారు. ఫేక్ ఖాతాల వ్యవహారాన్ని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకురావాలని, నేరుగా సోషల్ మీడియాలో స్పందిస్తూ కూటమి ఐక్యతకు విఘాతం కలిగించేవారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

**చంద్రబాబు విజన్.. పవన్ సహకారం.. బీజేపీ అండ**

చంద్రబాబు అనుభవం, పాలనా దక్షతతో రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొస్తూ మౌలిక వసతులు కల్పిస్తున్నారని పల్లా అన్నారు. పవన్ కల్యాణ్ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ కూటమి సమన్వయానికి బలంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేశ్ యువత, విద్య, ఉపాధి, పరిశ్రమల రంగాల్లో చొరవ తీసుకుంటూ రాష్ట్ర ప్రగతికి కొత్త ఊపునిస్తున్నారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలకు అండగా నిలుస్తూ కూటమి ప్రభుత్వానికి సహకరిస్తోందని చెప్పారు. టీడీపీ, జనసేన, బీజేపీ సమన్వయంతోనే రాష్ట్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లగలమన్నారు.

**తప్పుడు ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టాలి**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పల్లా సూచించారు. గొడ్డలి పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కూటమి పక్షాల మధ్య అంతర్గత విభేదాలు ఉన్నట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తే రాష్ట్ర ప్రగతిని ఎవరూ అడ్డుకోలేరని పల్లా అన్నారు. కార్యకర్తలు సంయమనం పాటిస్తూ కూటమి బలోపేతానికి కృషి చేయాలని, వ్యక్తిగత విమర్శలు, సోషల్ మీడియా వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. కూటమి ఐక్యతే మన బలం.. కూటమి విజయమే రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా అని పల్లా స్పష్టం చేశారు.

### ప్రైవేటు భూమిని 22 ఏలో పెడితే

# అధికారులపై చర్యలు

- జాబితా నుండి తొలగింపు, చేర్పులకు విధివిధానాలతో జీవోలు
- 9 లక్షల ఎకరాల ఫ్రీహోల్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు
- మీ భూమి - బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ప్రాజెక్ట్‌తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- కలెక్టర్ల సదస్సులో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి (చైతన్యరథం): నిబంధనల ప్రకారం ఉన్న 9 లక్షల ఎకరాల ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పిస్తున్నట్లు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఇది తక్షణం అమల్లోకి వస్తుందన్నారు. రాజధాని అమరావతిలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో రెవెన్యూ సంస్కరణలపై మంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం కీలక ప్రకటనలు చేశారు. నిబంధనల ప్రకారం ఉన్న 9 లక్షల ఎకరాల ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అక్రమాలు చోటుచేసుకున్న 4 లక్షల ఎకరాలపై సమగ్ర విచారణ చేపడుతున్నామని, గత ప్రభుత్వం 22-ఏలో చేర్చిన 28 లక్షల ఎకరాలను ఇప్పటికే నిషేధిత జాబితా నుంచి తొలగించామని చెప్పారు. 22-ఏ నుంచి భూముల తొలగింపును సులభతరం చేసేందుకు జీవో 444, కొత్తగా భూములను 22-ఏలో చేర్చే విధానాన్ని స్పష్టం చేస్తూ జీవో 445 జారీ చేశామని వివరించారు. ఈ జీవో ప్రకారం భూమిని 22ఏ జాబితాలో పెట్టాలంటే ఆ అధికారే దాన్ని నిరూపించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ భూమిని 22ఏలో పెడితే ఆ అధికారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భూమి హక్కులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు 'మీ భూమి-బ్లాక్ చెయిన్' టెక్నాలజీ ప్రాజెక్టును అమలు చేస్తున్నామని తెలిపారు.

రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మీ భూమి - బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నామని తెలిపారు. దీర్ఘకాలంగా శతాబ్దాల కాలం పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. వట్టిచెరుకూరు, శెట్టిపల్లి, పుల్లడిగుంట, కంగుంది, అవులపల్లి, గూటుపల్లి, డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లోని నాలుగు ప్రాంతాల్లో వేల మందికి వారి ఆస్తులపై సంపూర్ణ హక్కులు వస్తాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు.

# వరికపూడిసెల లిఫ్ట్ స్కీమ్ ప్రక్రియ వేగవంతం



- అక్టోబర్ నాటికి డీపీఆర్, ప్రీ ఫీజిబిలిటీ రిపోర్ట్, ప్రజాభిప్రాయ సేకరణ
- నాలుగు నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలి
- సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి (చైతన్యరథం): పల్నాడు జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా చేపట్టిన వరికపూడిసెల లిఫ్ట్ స్కీమ్ ప్రాజెక్టు పనులను వేగవంతంచేయాలని అధికారులను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. అమరావతి సచివాలయంలో వరికపూడిసెల లిఫ్ట్ స్కీమ్ ప్రాజెక్టుపై పల్నాడు జిల్లా ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ ఉన్నతాధికారులతో గురువారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, ప్రాజెక్టు సీఈ, ఎస్ఈ, నిర్మాణ ఏజెన్సీల ప్రతినిధులు, ఇరిగేషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈసందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్,సర్వే,భూసేకరణ అంశాలపై మంత్రి సమగ్రం గా సమీక్షించారు. ప్రాజెక్టు పురోగతికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పల్నాడు జిల్లాలో సుమారు 84 వేల ఎకరాల మెట్ట భూములకు సాగునీరు అందించడమే వరికపూడిసెల లిఫ్ట్ స్కీమ్ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. మెట్ట ప్రాంత రైతుల చిరకాల సాగునీటి అవసరాలను తీర్చేందుకు ఈప్రాజెక్టుకు కూటమిప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం వరికపూడిసెల ప్రాజెక్టును 36 ప్రాధాన్యతా ప్రాజెక్టుల్లో చేర్చిందని మంత్రి నిమ్మల తెలిపారు. ప్రాజెక్టును కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా, అవసరమైన అన్ని ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. అక్టోబర్ నాటికి వరికపూడిసెల లిఫ్ట్ స్కీమ్ డీపీఆర్, ప్రీ ఫీజిబిలిటీ రిపోర్ట్, ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియలను పూర్తి చేయాలని అధికారులకు మంత్రి స్పష్టమైన గడువు విధించారు. అదేవిధంగా ప్రాజెక్టుకు అవసరమైన 586 ఎకరాల భూమిని రూ.63 కోట్ల వ్యయంతో సేకరించి, నాలుగు నెలల్లో ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రాజెక్టుకు సంబంధించిన సర్వే, డీపీఆర్, భూసేకరణ, తదితర పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి సూచించారు. పల్నాడు మెట్ట ప్రాంతాలకు సాగునీరు అందించే ఈ కీలక ప్రాజెక్టును నిర్దేశిత కాలపరిమితిలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

### 46వ రోజూ విజయవంతంగా

# 'ఇంటింటికీ తెలుగుదేశం'

- 1,03,985 ఇళ్లను సందర్శించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు
- మొత్తంగా 1.09 కోట్ల ఇళ్లకు చేరిక
- ప్రజలకు-ప్రభుత్వానికి వారధిలా నిలుస్తున్న కార్యక్రమం

అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'ఇంటింటికీ తెలుగుదేశం-2026' కార్యక్రమం 46వ రోజు గురువారం కూడా విజయవంతంగా కొనసాగింది. మరో 1,03,985 ఇళ్లను టీడీపీ శ్రేణులు సందర్శించారు. ఇప్పటివరకు 1.09 కోట్ల ఇళ్లకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు చేరుకున్నారు. ప్రతి కుటుంబాన్ని నేరుగా కలుసుకుంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు, అభివృద్ధి కార్యక్రమాలను పార్టీ శ్రేణులు వివరిస్తున్నారు. అదే సమయంలో ప్రజల నుంచి వస్తున్న స్పందనను తెలుసుకోవడంతో పాటు, వారి సమస్యలు, స్థానిక అవసరాలు, అభిప్రాయాలను నేరుగా సేకరిస్తున్నారు.

ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా 'ఇంటింటికీ తెలుగుదేశం-2026' ప్రజలకు-ప్రభుత్వానికి మధ్య బలమైన వారధిగా నిలుస్తోంది. ప్రతి గడపకు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చేరుకోవాలనే లక్ష్యంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం ఇంటింటి పర్యటనలను కొనసాగిస్తున్నారు.



# రాష్ట్రంలో నిశ్శబ్ద నీటి విప్లవం

- సాగునీటి రంగంలో సీఎం చంద్రబాబు ముందుచూపు, పట్టుదల, కృషి అనితర సాధ్యం
- డ్రిప్ టెక్నాలజీకి ఆద్యుడు, కరువు ప్రాంతాలకు జలప్రదాత
- వాటర్ మ్యాన్‌గా ప్రస్తుతిస్తూ ఎకనమిక్ టైమ్స్ పత్రిక ప్రత్యేక కథనం
- కలెక్టర్ల సదస్సులో ప్రస్తావించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

అమరావతి (చైతన్యరథం): సాగునీటి రంగంలో సీఎం చంద్రబాబు చేస్తున్న కృషికి జాతీయస్థాయిలో ప్రశంసలు వస్తున్నాయని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. అమరావతిలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో గురువారం మంత్రి కేశవ్ మాట్లాడుతూ ఎకనమిక్ టైమ్స్ పత్రికలో సీఎం చంద్రబాబు వాటర్ మ్యాన్‌గా అభివర్ణిస్తూ వచ్చిన కథనాన్ని ప్రస్తావించారు. నీటి వనరుల రంగంలో ఏపీ సాధించిన విజయాలను దేశం గుర్తించిందన్నారు. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువల ద్వారా నీటి విడుదల గురించి వివిధ రాష్ట్రాల్లో చర్చ జరుగుతోంది. ఈ నిశ్శబ్ద పురోగతి వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి, పట్టుదల, ముందుచూపు ఉన్నాయి. మొదటి కలెక్టర్ల కాన్ఫరెన్సులోనే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు నీళ్లు ఇవ్వాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అందుకే హంద్రీనీవా, వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ద్వారా నీళ్లు ఇవ్వగలిగాం. ఉమ్మడి రాష్ట్రంలో ఇజ్రాయెల్ నుంచి డ్రిప్ టెక్నాలజీని తీసుకువచ్చి రాష్ట్రంలో అమలు చేశాం. గతంలో మీటరు డ్రిప్ పైప్ ధర రూ.16 ఉంటే... ఇప్పుడు 30 ఏళ్ల ద్రవ్యోల్బణం తర్వాత రూ.1.60 పైసలకే దొరుకుతోంది. రాయలసీమ జిల్లాల్లో డ్రిప్ ద్వారా చేసిన సాగు, సృష్టించిన సంపదే దీనికి ఉదాహరణ. పట్టిసీమ ప్రాజెక్టును కొందరు వ్యతిరేకించారు. కానీ ఆదే ప్రాజెక్టు నుంచి ఇప్పటి వరకూ 500 టీఎంసీల నీటిని కృష్ణాడెల్టాకు తరలించగలిగాం. ప్రకాశం బ్యారేజీని 200 సార్లు ఇప్పటి వరకూ నింపగలిగాం. డెల్టా ప్రాంతానికి నీరు ఇచ్చాం. ముఖ్యమంత్రి చంద్రబాబు సృష్టించిన నిశ్శబ్ద నీటి విప్లవాన్ని రాష్ట్ర ప్రజలతో పాటు, దేశం కూడా గుర్తించింది. రైతుల గురించి సీఎం చంద్రబాబు పడుతున్న నిరంతర



తపనను గమనించిన ఎకనమిక్ టైమ్స్ పత్రిక ఆయనను వాటర్ మాన్‌గా కీర్తిస్తూ కథనం రాసింది. ఇదే ఆయన సాధించిన విజయం.. ఆయన విజయంలో ఏపీ అభివృద్ధి దాగి ఉందని మంత్రి కేశవ్ అన్నారు.

# డీఎస్సీపై పదేపదే అవే అబద్ధాలు

- వాస్తవాలు కళ్లముందున్నా అసత్య ప్రచారం మానని జగన్
- తప్పుడు ఆరోపణలతో యువతను తప్పుదోవ పట్టించొద్దు
- స్పోర్ట్స్ కోటాపై ఒక్క ఆధారం లేకుండా మీడియాలో విషం చిమ్ముతున్నారు
- మంత్రి లోకేష్ ప్రజాదరణకు ఓర్వలేకనే బురదజల్లుడు
- జగన్ హయాంలో జరిగిన గ్రూప్-1 పై త్వరలోనే హైకోర్టు తీర్పు
- దానినుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ కుట్ర
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మండిపాటు

అమరావతి (చైతన్యరథం): తనకు తానుగా అభినవ కాక్రోచ్‌గా వర్ణించుకుంటున్న వైఎస్సార్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి మరోసారి డీఎస్సీపై అవాస్తవ ఆరోపణలు చేస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. పాడిందే పాడరా పాచిపళ్ల దాసరా.. అన్న చందంగా గతంలో చెప్పిన ఆరోపణలనే మళ్లీ మళ్లీ చెబుతూ ప్రభుత్వం, విద్యాశాఖపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎలాంటి ఆధారాలు లేకుండా పదే పదే అబద్ధాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని ఒక ప్రకటనలో రాంగోపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. గత మే నెల నుంచి డీఎస్సీ అభ్యర్థులు, ఉద్యోగాలు పొందిన వ్యక్తులపై జగన్ మోహన్ రెడ్డి అనేక ఆరోపణలు చేశారు. ఫలానా వ్యక్తికి అన్యాయంగా ఉద్యోగం వచ్చిందని, అక్రమంగా నియామకాలు జరిగాయని ఆరోపించిన ప్రతి సందర్భంలో ప్రభుత్వం, అధికార యంత్రాంగం కేసు వారీగా పరిశీలించి, సాక్ష్యాధారాలతో నిజాలను వెల్లడించింది. అయినప్పటికీ వాస్తవాలను అంగీకరించకుండా మళ్లీ అదే అబద్ధాలను ప్రచారం చేయడం జగన్ మోహన్ రెడ్డి తీరుకు నిదర్శనమన్నారు.

### ఒక్క ఆధారమైనా ఉందా..

మెరిటోరియస్ స్పోర్ట్స్‌కోటా అభ్యర్థుల విషయంలో వైఎస్సార్సీపీ నాయకులకే ముందుగా స్పష్టత రావాలని అన్నారు. ఒకసారి టెట్ లేకుండానే ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపిస్తారని, మరోసారి టెట్ రాసినా అర్హత మార్కులు సాధించలేదని చెబుతున్నారు. అసలు ఏ ఆరోపణ చేస్తున్నారో వారికే స్పష్టత లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. ముందు వైఎస్సార్సీపీ నాయకులు తమ ఆరోపణలపై స్పష్టత తెచ్చుకోవాలని సూచించారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు సాధించిన 16 వేల మంది అభ్యర్థుల్లో ఎవరికైనా ఒక్క రూపాయి ఇచ్చి ఉద్యోగం సంపాదించామని చెప్పే ఆధారం ఉందా అని ప్రశ్నించారు. రాజకీయ నాయకుడి సిఫారసుతో ఉద్యోగం వచ్చిందని చెప్పగల ఒక్క ఆధారం చూపాలని సవాల్ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బట్టకాల్చి మొహాన వేసినట్లుగా వేలాది మంది యువతపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని రాంగోపాల్ రెడ్డి ప్రశ్నించారు.

### మీడియాను అడ్డుపెట్టుకుని అసత్య ప్రచారం

అన్నదమ్ములు, అన్నాచెల్లెళ్లు, భార్యాభర్తలు ఒకే డీఎస్సీలో ఉద్యోగాలు పొందితే అది నేరమన్నట్లుగా జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతున్నారు. ఒక కుటుంబంలో ఇద్దరు వ్యక్తులు అర్హత సాధించి, మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు పొందితే అందులో తప్పేంటని ప్రశ్నించారు. పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నియామకాలు జరిగాయి కాబట్టే ప్రజలు జగన్ మోహన్ రెడ్డి ఆరోపణలను నమ్మడం లేదన్నారు. అందుకే కొన్ని మీడియా సంస్థలను అడ్డుపెట్టుకుని అసత్యాలను పదే పదే ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈడబ్ల్యూఎస్ కోటాపై కూడా జగన్ మోహన్ రెడ్డి వాస్తవాలను వక్రీకరిస్తున్నారని భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. కర్నూలు జిల్లాలోని కొంతమంది అభ్యర్థులకు గతంలో 2022 వరకు బీసీ సర్టిఫికెట్లు జారీ అయ్యాయని, పెరిక బలిజ సామాజిక వర్గానికి సంబంధించిన కుల వివాదం కోర్టు పరిధిలోకి వెళ్లిందన్నారు. కోర్టు తీర్పు ప్రకారం వారి సామాజిక వర్గం విషయంలో మార్పులు జరిగితే, నిబంధనల ప్రకారం అగ్రకుల సర్టిఫికెట్ తీసుకుని, తమ ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా సంబంధిత రెవెన్యూ అధికారుల నుంచి ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ పొందడం నేరం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఎవరు అర్హులు, ఎవరు అనర్హులు అన్నది జగన్ మోహన్ రెడ్డి తనకు తానుగా తీర్పు చెప్పే అంశం కాదన్నారు.

### గ్రూప్ - స్కాంపై ప్రజల దృష్టిని మళ్లించేందుకే..

కడప జిల్లాలో దాదాపు 17 నుంచి 18 మంది అభ్యర్థులు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధిస్తే, వారిని కూడా ఫేక్ టీచర్లుగా ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. ఆ అభ్యర్థులు ఏ క్రీడలో పాల్గొన్నారు, ఎక్కడ పాల్గొన్నారు, ఎప్పుడు అవార్డులు సాధించారు, వారికి ఎలాంటి సర్టిఫికెట్లు ఉన్నాయో అన్న వివరాలను సాక్ష్యాధారాలతో సహా త్వరలోనే జగన్ మోహన్ రెడ్డి ముందుంచుతామని తెలిపారు. గ్రూప్-1 అంశంలో సీబీఐ విచారణకు సిద్ధమని జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతున్నారని, అయితే ఆ



వ్యవహారం ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం పరిధిలో ఉందని గుర్తు చేశారు. వారం, పది రోజుల్లో దీనిపై కీలక తీర్పు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఆ అంశం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇప్పుడు డీఎస్సీని కూడా వివాదాస్పదం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. గ్రూప్-1, డీఎస్సీ రెండూ ఒకటేనన్న భావన ప్రజల్లో కల్పించేందుకు జగన్ మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని రాంగోపాల్ రెడ్డి విమర్శించారు.

### ఉద్యోగం రాకపోయినా వచ్చినట్లుగా..

డీఎస్సీలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ గతంలో హైకోర్టును ఆశ్రయించిన వారే, కోర్టులో ఆశించిన ఫలితం రాకపోయిన తర్వాత సుప్రీంకోర్టుకు ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు. తమ ఆరోపణల్లో నిజం ఉంటే, తమ వాదనలో పస ఉంటే సుప్రీంకోర్టును ఎందుకు ఆశ్రయించలేదని నిలదీశారు. కోర్టు ముందు నిలబడలేని ఆరోపణలను మీడియా ముందు పదే పదే చెప్పడం ద్వారా ప్రజలను మభ్యపెట్టాలని చూడటం తగదన్నారు. కృష్ణా జిల్లా తిరువూరుకు చెందిన రామకృష్ణ అనే వ్యక్తి విషయంలో కూడా పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. ఆ వ్యక్తి డీఎస్సీ రాసినప్పటికీ ఉద్యోగం పొందలేదని, రాష్ట్రంలో ఎక్కడా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేయలేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ అతనికి ఉద్యోగం వచ్చిందని, రూ.15 లక్షలు ఇచ్చి ఉద్యోగం సంపాదించాడని జగన్ మోహన్ రెడ్డి, వైఎస్సార్సీపీ అనుకూల మీడియా ప్రచారం చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమన్నారు.

### లోకేష్ ప్రజాదరణకు ఓర్వలేకనే..

వాస్తవాలు తెలుసుకోకుండా, ఆధారాలు లేకుండా నిరుద్యోగ యువతపై ఇలాంటి ఆరోపణలు చేయడం వారి జీవితాలతో ఆటలాడటమేనన్నారు. ఒక యువకుడు కష్టపడి చదివి, పోటీ పరీక్ష రాసి ఉద్యోగం సాధిస్తే, ఎలాంటి ఆధారం లేకుండా అతన్ని అవినీతిపరుడిగా చిత్రీకరించడం జగన్ మోహన్ రెడ్డి నీచ రాజకీయానికి నిదర్శనమన్నారు. విద్యాశాఖపై, మంత్రి లోకేష్ పై పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే జగన్ మోహన్ రెడ్డి ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని రాంగోపాల్ రెడ్డి విమర్శించారు. తన రాజకీయ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షంలో ఉన్నప్పుడల్లా అబద్ధాల ప్రచారాన్ని ఆయుధంగా మార్చుకోవడం జగన్ రెడ్డికి అలవాటేనన్నారు. వ్యవస్థలను సమూలంగా మారుస్తానని చెప్పే జగన్, గతంలో వ్యవస్థలను ఎలా ఉపయోగించుకున్నారో ప్రజలకు తెలుసన్నారు. గతంలో డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవకతవకల గురించి జగన్ రెడ్డి ముందు తెలుసుకోవాలని అన్నారు. 2006లో కడప డీఎస్సీ సందర్భంగా జరిగిన నియామకాలపై వచ్చిన ఆరోపణలు, వివాదాలు, చివరకు పరీక్షను ఎందుకు రద్దు చేయాల్సి వచ్చిందో జగన్ రెడ్డి తన పార్టీ సీనియర్ నాయకులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. గత చరిత్రను మరిచిపోయి ఇప్పుడు నీతులు చెప్పడం హాస్యాస్పదమన్నారు.

### తప్పుదోవ పట్టించొద్దు

ఇప్పటికైనా నిరుద్యోగ యువత జీవితాలతో రాజకీయాలు చేయడం మానుకోవాలని జగన్ రెడ్డికి సూచించారు. నిజంగా ఏవైనా నిర్దిష్టమైన ఫిర్యాదులు ఉంటే ఆధారాలతో ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వం ప్రతి ఫిర్యాదును పరిశీలించేందుకు సిద్ధంగా ఉందన్నారు. కానీ ఆధారాలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, విద్యాశాఖ మంత్రి లోకేష్‌ని లక్ష్యంగా చేసుకుని రాజకీయ ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులందరికీ సంబంధించిన పూర్తి ఆధారాలను బయటపెడతామని రాంగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. 372 మంది స్పోర్ట్స్ కోటా అభ్యర్థులు అర్హత, ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు సాధించారని తెలిపారు. అవసరమైతే ఆ 372 మంది అభ్యర్థులను, వారి క్రీడా సర్టిఫికెట్లు, అవార్డులు, సాధించిన విజయాలకు సంబంధించిన ఆధారాలతో సహా జగన్ రెడ్డి ఎదుటకు తీసుకువచ్చే రోజు కూడా వస్తుందని అన్నారు. తాడేపల్లిలో కూర్చొని వేలాది మంది యువతపై ఆరోపణలు చేయడం సులభమని, కానీ ప్రతి ఆరోపణకు సమాధానం చెప్పే ఆధారాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయని అన్నారు. డీఎస్సీపై అసత్య ప్రచారం చేస్తూ 16 వేల మంది ఉద్యోగుల జీవితాలపై అనుమానాలు సృష్టించే ప్రయత్నాన్ని వెంటనే మానుకోవాలని జగన్ రెడ్డికి రాంగోపాల్ రెడ్డి హితవు పలికారు. నిజంగా అక్రమం జరిగిందని ఆధారాలు ఉంటే ప్రభుత్వం ముందు పెట్టాలని, లేనిపక్షంలో అబద్ధాలతో యువతను, ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హెచ్చరించారు.

# వైసీపీ నేతల కబ్జాలో
# రూ.24 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి

- రికార్డులు తారుమారు చేసి భూమి ఆక్రమణ
- రీసర్వే ముసుగులో ఎకరం భూమి మాయం, రెవెన్యూ అధికారుల మాయాజాలం
- సరిహద్దు గట్లు తొలగించి వారసత్వ భూమిపై కన్నేసిన అక్రమార్కులు
- పొన్నూరులో రియల్ ఎస్టేట్ పేరుతో రూ.14 లక్షలు స్వాహా.. ప్లాట్ అడిగితే ముఖం చాటేసిన రియల్టర్
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో బాధితుల వినతులు
- అర్జీలు స్వీకరించిన ఏపీ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పాలంరెడ్డి దినేష్ రెడ్డి



అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన ప్రజల నుంచి ఏపీ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ పాలంరెడ్డి దినేష్ రెడ్డి అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేశారు.

వైఎస్సార్ కడప జిల్లా మడకలవారిపల్లి గ్రామానికి చెందిన బి.నారాయణ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఆంజనేయులు అర్జీ ఇచ్చి.. తమ గ్రామంలో ఉన్న సర్వే నంబర్ 977/3లో 2.34 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. సుమారు రూ.24 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని వైఎస్సార్‌సీపీ నాయకులు అక్రమ పద్ధతుల్లో ఆక్రమించి, రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగిస్తున్నారు. ఈ భూమికి సంబంధించి గతంలో నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ ఆక్రమణలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో జిల్లా, డివిజన్, మండల స్థాయి రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదు. తగు చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని అభ్యర్థించారు.

కృష్ణా జిల్లా పెదపారుపూడి మండలం దోసపాడు గ్రామానికి చెందిన నెక్కలపూడి విజ్ఞప్తి చేస్తూ.. బాపులపాడు మండలం వీరవల్లి పరిధిలోని సర్వే నం. 256/16 లోని 76 సెంట్లు, అలాగే సర్వే నం. 256/15, 19 సబ్-డివిజన్లలో కలిపి మొత్తం దాదాపు 1 ఎకరం 49 సెంట్ల భూమి సుమారు 90 సంవత్సరాల క్రితం తన తాత ఆలపాటి వెంకయ్య నుంచి తన తండ్రి ఆలపాటి రాఘవయ్యకు వాటాగా దక్కిందన్నారు. 2012లో ఈ భూమిపై ఆక్రమణలు జరగడంతో అప్పటి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాం. అయితే, ఆ సమయంలో రెవెన్యూ వర్గాలు దీనిని 'బీడు భూమి'గా నివేదిక ఇచ్చి చేతులు దులుపుకున్నాయి. తన బాబాయి విక్రయించిన భూమితో పాటు, తమ వాటాగా వచ్చిన 76 సెంట్ల భూమిని కూడా రెవెన్యూ అధికారులు రికార్డుల్లో తారుమారు చేసి ఒక వ్యక్తికి అనుకూలంగా మార్చారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

విజయనగరం జిల్లా వంగర మండలం నీలయ్యవలస గ్రామానికి చెందిన వంజరాపు నారాయణ స్వామివిజ్ఞప్తి చేస్తూ..సర్వే నంబర్ 176లో ఉన్న తన భూమిని, రీసర్వే సమయంలో సర్వేయర్ తప్పుడు ఎల్పీ మ్యాప్ రూపొందించి ఇబ్బందులకు గురిచేశారన్నారు. స్థానిక వీఆర్వో సహకారంతో తన సోదరుడి అల్లుడు ఎకరం భూమికి సంబంధించి అక్రమంగా 1- బీ సృష్టించుకున్నాడు. భూమి వద్ద సర్వే రాళ్లు వేస్తుంటే అడ్డుకోవడమే కాకుండా, రెవెన్యూ సదస్సులో కొత్త 1-బీ కోసం దరఖాస్తు చేసుకోకుండా తన సోదరుడు, అతని అల్లుడు తీవ్రంగా భయభ్రాంతులకు గురిచేసి, తల్లిని కించపరుస్తూ దూషించారు. చనిపోయిన మేనమామ భూమి ఎప్పుడో ఆయన కుమార్తె పేరిట నమోదై ఉండగా, ఇప్పుడు రీసర్వేను ఆసరాగా చేసుకుని తన తల్లిదండ్రుల ఆస్తిని మేనమామ భూమిగా చిత్రీకరిస్తూ రిజిస్టర్డ్ వీలునామా పేరుతో మోసానికి పాల్పడుతున్నారు. పీజీఆర్ఎస్ ద్వారా వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా సుమారు 150 రోజుల తర్వాత పాత తప్పుడు ఎండార్స్ మెంట్‌నే మళ్లీ జారీ చేశారు. ఇప్పటివరకు ఎంఆర్వో, ఆర్డీవో స్థాయిలలో ఎనిమిది సార్లు వాస్తవాలకు విరుద్ధమైన నివేదికలే ఇచ్చారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

బాపట్ల జిల్లా చినగంజాం మండలం పెదగంజాం గ్రామానికి చెందిన బీబీజాన్ విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ కుటుంబానికి సర్వే నంబర్ 448-3 పరిధిలో 1.57 ఎకరాల వ్యవసాయ భూమి ఉందన్నారు. ఇది గత వందేళ్లుగా తమకి వస్తున్న పూర్వీకుల ఆస్తి. అయితే, తమ పొలం పక్కనే ఉన్న వారి కుటుంబ సభ్యులు కలిసి తమ భూమి సరిహద్దు గట్లను తొలగించి, దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు. తగు చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన రుక్మాంగద విజ్ఞప్తి చేస్తూ.. మాచవరం దగ్గర రోడ్డు (ములుకుదురు) పరిధిలోని రియల్ ఎస్టేట్ లేఅవుట్‌లో 2004 నంబరు గల ప్లాట్ కొనుగోలు నిమిత్తం తను మొదట రూ. 11,20,000/- చెల్లించానన్నారు. అనంతరం 01-05-2025 నుండి బ్యాంక్ ఆఫ్ బరోడా పొన్నూరు శాఖ ద్వారా వాయిదాల రూపంలో మరో రూ. 2,75,556/- చెల్లించాను. ప్లాట్‌ను త్వరలోనే స్వాధీనం చేస్తామని, అంతవరకు అద్దె చెల్లిస్తామని నమ్మబలికిన నిర్వాహకులు, గత 20 నెలలుగా మాట తప్పి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి న్యాయం జరగలేదు. కావున వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

కడపకు చెందిన మల్లెం నిరంజన్ రెడ్డి, మల్లెం సాయిసౌమ్య, సిద్దవటం జయదీప్ రెడ్డి విజ్ఞప్తి చేస్తూ..నగర శివారులోని ఎర్రముక్కపల్లె పూసల వీధిలో.. సర్వే నెం. 84/1లో 0.09 ఎకరాల ఖాళీ స్థలంతో పాటు ఒక పెంకుటిల్లు ఉందన్నారు. ఈ ఆస్తిని 2013లో తిరుపతికి చెందిన ముద్దా వెంకటసుబ్బారెడ్డి అప్పటి యజమానునుండి చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ (డా.నెం.167/2013) చేయించుకుని కొనుగోలు చేశారు. ఆ తర్వాత, ఆ స్థలాన్ని, ఇంటిని తాము ముద్దా వెంకటసుబ్బారెడ్డి వద్ద నుండి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ (డా.నెం. 2270, 2271, 2272) చేయించుకుని కొనుగోలు చేశాం. అయితే, తాము ఆ ఆస్తిని కొనుగోలు చేసి ఏడాదిన్నర దాటుతున్నా.. పాత యజమానులు ఆ ఇంటిని ఖాళీ చేయడం లేదు. ముద్దా వెంకటసుబ్బారెడ్డి ఈ ఆస్తిని కొనుగోలు చేసి 13 ఏళ్లు గడుస్తున్నా.. సదరు పాత యజమానులు ఆ ఇంటిని అక్రమంగా తమ ఆధీనంలోనే ఉంచుకున్నారు. ఇప్పుడు ఆ ఇంటిని ఖాళీ చేయాలని అడిగితే.. "మాకు రూ. 50 లక్షలు ఇస్తేనే ఖాళీ చేస్తాం, లేదంటే చేయము. ఎవరికైనా చెప్పుకోండి, ఏమైనా చేసుకోండి.. మేము భయపడేది లేదు" అంటూ బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్నారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం విరాట్ నగర్ బీసీ కాలనీకి చెందిన అన్నపూర్ణమ్మ విజ్ఞప్తి చేస్తూ..గత 15 ఏళ్ల క్రితం ప్రభుత్వం తమ బంధువులకు 3 సెంట్ల పట్టా భూమిని మంజూరు చేసిందన్నారు. అయితే, వారు అనారోగ్యంతో మరణించడంతో, తమ అత్త ఆర్థిక అవసరాల నిమిత్తం ఆ స్థలానికి సంబంధించిన పత్రాలను తమకు అప్పగించారు. అప్పటి నుంచి ఆ స్థలంలో రెండు గదుల ఇల్లు నిర్మించుకుని, పంచాయతీకి క్రమం తప్పకుండా పన్నులు చెల్లిస్తున్నాం. అయితే, తాము ఇంట్లో లేని సమయం చూసి పక్కంటి వారు కుమ్మక్కై, సుమారు సెంటున్నర స్థలాన్ని ఆక్రమించి తమ ఇష్టానుసారం రోడ్డు వేసుకున్నారు. ఈ అక్రమాలపై పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం. మండల, జిల్లా సర్వేయర్లు క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చినప్పటికీ, ఆక్రమణదారులు వేసుకున్న రోడ్డును (సుమారు 12 అడుగులపైగా) స్థలంలోనే కలిపి తప్పుడు కొలతలతో ఎండార్స్‌మెంట్ ఇచ్చారు. వాస్తవ రికార్డులు పరిశీలించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినప్పటికీ.. కింది స్థాయి అధికారులు కాలయాపన చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ దశలో ఈ నెల 4వ తేదీన తమ పట్టా హద్దుల ప్రకారం ప్రహరీ గోడ నిర్మించుకునే ప్రయత్నం చేశాం. తమ పొరిగింటి వారు అనుచరులతో వచ్చి, దౌర్జన్యంగా ఆ గోడను కూల్చివేశాడు. మళ్లీ ఇక్కడ గోడ కడితే మీ ఇల్లు కూడా కూల్చేస్తామంటూ బెదిరింపులకు దిగారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ముక్కామల గ్రామానికి చెందిన జయ విశ్వనాథ్ విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామ పరిధిలోని తమ పూర్వీకుల రిజిస్టర్డ్ ఆస్తికి సంబంధించి కొందరు తప్పుడు క్లెయిమ్‌లు చేయగా, పంచాయతీ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేశారు. సంబంధిత ధ్రువీకరణ పత్రంపై ఉన్న పంచాయతీ కార్యదర్శి సంతకం తీవ్ర అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారం స్థానిక అధికారుల దృష్టికి వెళ్లినా ఎలాంటి విచారణ చేపట్టలేదు. ఈ అంశంపై ఎంపీడీవో, ఎమ్మార్వోలకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి పరిష్కారం లభించలేదు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

బాపట్ల జిల్లా పేరలి గ్రామానికి చెందిన ఏపూరి విజయవాణి విజ్ఞప్తి చేస్తూ..పదేళ్ల రాత్రి కొందరు వ్యక్తులు తమపై దౌర్జన్యం చేసి, తమకు చెందిన వ్యవసాయ పొలం, రెండు నివాస గృహాలను అక్రమంగా కబ్జా చేశారన్నారు. అప్పటినుంచి నుంచి ఇప్పటివరకు న్యాయం కోసం స్థానిక అధికారులను ఆశ్రయించినా ఎటువంటి ఫలితం లేకుండా పోయింది. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.



# డీఎస్సీపై పసలేని... నస ఆరోపణలు

ఉపాధ్యాయ నియామకాలపై జగన్ ముఠా పదే, పదే చేస్తున్న ఆరోపణలు రాజకీయ దుర్బుద్ధితో, నిరుద్యోగులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం ప్రజల ముందుకు తీసుకెళుతున్న అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాల కల్పనను ఎదుర్కొనేందుకు రాజకీయంగా సరైన అంశం దొరకక పోవడంతోనే జగన్ ముఠా ఇప్పుడు డీఎస్సీని నిర్వహణను వివాదాస్పదం చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుంది. ప్రభుత్వాన్ని విమర్శించడానికి ఎటువంటి అంశం లేదు. రాజకీయ ఉనికి కోసం అబద్ధాలనే పెట్టుబడిగా మార్చుకోవడం జగన్‌రెడ్డికి వెన్నతో పెట్టిన విద్య. డీఎస్సీపై పస లేని, నస ఆరోపణలు చేయడం తన ఉనికి కోసమే తప్ప ఉపాధ్యాయులపై ప్రేమతో మాత్రం కాదు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడాన్ని చూసి తట్టుకోలేక ఉపాధ్యా యులలో లేని పోని అభద్రతా భావాన్ని సృష్టించి రాజకీయంగా పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. ఈ తప్పుడు ప్రచారం వెనుక ఉన్న వ్యూహం అంతా ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చడమే. ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ లక్షలాది నిరుద్యోగ యువత జీవితాలతో ముడిపడి ఉంది. అలాంటి అత్యంత కీలకమైన నియామక ప్రక్రియపై ఆధారాలు లేకుండా అవినీతి ఆరోపణలు చేయడం కేవలం ప్రభుత్వాన్నే కాదు,ఉద్యోగాల కోసం కష్టపడి పరీక్షలు రాసిన అభ్యర్థుల ప్రతిభను కూడా అవమానించడమే. డీఎస్సీ నియామకాలు సాధారణంగా కంప్యూటర్ ఆధారిత పరీక్షలు, మెరిట్ ఆధారిత జాబితాలు, రిజర్వేషన్ నిబంధనలు, ఆన్‌లైన్ కౌన్సెలింగ్ వంటి బహుళ దశల్లో జరుగుతాయి. అభ్యర్థుల మార్కులు, ర్యాంకులు, ఎంపిక ప్రక్రియ అన్నీ సాంకేతిక వ్యవస్థల ఆధారంగా నమోదవుతాయి. ఇలాంటి వ్యవస్థలో అవినీతి జరిగిందని ఆరోపిస్తే దానికి బలమైన ఆధారాలు, నిర్దిష్ట ఉదాహరణలు, నష్టపోయిన అభ్యర్థుల వివరాలు చూపించాల్సిన బాధ్యత జగన్ ముఠాపై ఉంది.

జగన్ వద్ద ఆధారాలు ఉంటే బహిరంగ చర్చకు సిద్ధం అంటూ విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ పదే, పదే సవాల్ చేస్తున్నా చర్చకు రాకుండా ఆరోపణలు చెయ్యడం రాజకీయ లబ్ధికోసం తప్ప మరొకటి కాదు. ఆరోపణలు కాదు ధైర్యం ఉంటే చర్చకు ఎందుకు రావడం లేదు. అట్లాగే మీ వద్ద ఆధారాలు ఉంటే ఈ మధ్య జరిగిన అసెంబ్లీకి వచ్చి డీఎస్సీపై ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించలేదు. డీఎస్సీలో అక్రమాలు జరిగాయని ఏడుస్తున్న జగన్ ముఠా అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయలేదు? అక్రమాలు జరిగాయని ఆధారాలు ఉన్నాయని చెబుతున్నప్పుడు, వాటిని అసెంబ్లీ వేదికపై పెట్టి ప్రభుత్వాన్ని నిలదీయడానికి వచ్చిన అవకాశాన్ని ఎందుకు ఉపయోగించుకోలేదు? ప్రెస్‌మీట్లు పెట్టడం, సీబీఐ విచారణకు డిమాండ్ చెయ్యడం కాదు, ప్రజల తరపున ప్రశ్నించే అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక శాసనసభ. అక్కడ ప్రశ్నించాలి..ఆధారాలు చూపెట్టి ప్రభుత్వం నుంచి సమాధానాలు రాబట్టాలి కదా? డీఎస్సీలో అక్రమాలు జరిగాయని అంత నమ్మకం ఉన్నప్పుడు అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయలేదని ప్రజలు కూడా ప్రశ్నిస్తున్నారు. ఆధారాలు లేని ఆరోపణలు చేసి, అపోహలు సృష్టించి కూటమి ప్రభుత్వాన్ని రాజకీయంగా అస్థిరపరచాలనే వైసీపీ కుట్రపై హైకోర్టు చీవాట్లు పెట్టింది. స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ పెంపుపై అభ్యంతరం ఉంటే మొదట్లోనే అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించేవారని, ఈ వ్యవహారంపై ఏ ఒక్కరూ కోర్టు ముందుకు రాలేదని, రిక్రూట్‌మెంట్ ప్రక్రియను సవాల్ చేస్తూ ఇప్పటికే 335 రిట్ పిటిషన్లు, మూడు పిల్స్ దాఖలయ్యాయని, అందులో 69 కేవలం స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్‌పైనే దాఖలయ్యాయని, స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వ విధానానికి అనుగుణంగా ఉంటుందని, అందుకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేదు కదా అని హైకోర్టు నిలదీసింది. డీఎస్సీ నోటిఫికేషన్, అభ్యర్థుల ఎంపిక, టీచర్ల నియామకానికి సంబంధించి పూర్తి సమాచారం పబ్లిక్ డొమైన్‌లో ఉందని, వివాదాల పరిష్కారా నికి గ్రీవెన్స్ రెడ్రెసల్ కమిటీని ఏర్పాటు చేశారని హైకోర్టు గుర్తు చేసింది. కొందరు అభ్యర్థులు తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన ట్లు ఆరోపణలు చేస్తున్నారని, వారిని ప్రతివాదులుగా ఎందుకు చేర్చలేదని ప్రశ్నించింది. మరి బాధితులే ముందుకు రానప్పుడు ప్రజాహిత వ్యాజ్యాన్ని విచారించే ప్రశ్నే ఉత్పన్నం కాదని హైకోర్టు చీవాట్లు పెట్టింది. అయినా డీఎస్సీపై పదే,పదే ఆరోపణలు చేస్తున్న జగన్ ముఠా కొత్తగా ఆధారాలు ఉంటే మళ్లీ కోర్టుకు ఎందుకు వెళ్లడం లేదు? జగన్ ముఠా ఆరోపణలను రాజకీయ విమర్శలతో కాకుండా రికార్డులు, నియామక నిబంధనలు, అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన, అధికారిక వెరిఫికేషన్ ప్రక్రియ ఆధారంగా ప్రభుత్వం సమాధానం చెబుతోం ది. రెండురోజుల క్రితం కూడా అధికారులు స్పోర్ట్స్ కోటా ఎంపికలు నిబంధనలకు అనుగుణంగానే జరిగాయని స్పష్టం చేశారు. కావున ఆరోపణలు కాదు..ఆధారాలు కావాలి. రాజకీయ డ్రామాలు కాదు..రికార్డులు చూపాలి. అనుమానాలు కాదు..నిరూపణ చేయాలి. ఆధారాలు లేకుండా పదేపదే ఆరోపణలు చేయడం రాజకీయ ఆరోపణ అవుతుంది. కావున ఏడాది తర్వాత రాజకీయంగా కొత్త ఆరోపణలు చేస్తే నిజమై పోవు.

అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం బాధ్యతతో నిరుద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అతి తక్కువ సమయంలో కేవలం 148 రోజుల్లో పారదర్శకంగా 15,941 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసింది. కానీ గత ఐదేళ్ల పాలనలో ఒక్క ఉపాధ్యాయ పోస్టును కూడా భర్తీ చేయని పెద్ద మనిషి ఇప్పుడు వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడాన్ని ఓర్వలేక డీఎస్సీపై ద్వేషంతో దుష్ప్రచారం చేస్తున్నారు. డీఎస్సీ పరీక్షల నిర్వహణలో ఎక్కడా ఎలాంటి లోపాలకు తావు లేకుండా అత్యంత కట్టుదిట్టంగా కంప్యూటర్-బేస్డ్ టెస్ట్ సీబీటీ విధానంలో 154 కేంద్రాల్లో నిర్వహించింది ప్రభుత్వం. 13 సబ్జెక్టులకు సంబంధించి సుమారు 42,000 ప్రశ్నలను నిపుణుల కమిటీ పర్యవేక్షణలో ఎంపిక చేసి, పక్కాగా మెరిట్-కమ్-రోస్టర్ విధానం ద్వారానే ఎంపిక చేసింది. అభ్యర్థుల మెరిట్ జాబితాలను ఆన్‌లైన్‌లో ఉంచినప్పటికీ కావాలనే రాజకీయ లబ్ధి కోసం పదే,పదే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు జగన్ ముఠా. స్పోర్ట్స్ కోటా, హారిజాంటల్ రిజర్వేషన్ల అమలులో సుప్రీంకోర్టు మార్గదర్శ కాలను, జీవో నెం 77 నిబంధనలను తూచా తప్పకుండా పాటిం చింది ప్రభుత్వం. నిబంధనల ప్రకారం క్రీడా ధృవీకరణ పత్రాలను సంబంధిత అసోసియేషన్లు, విశ్వవిద్యాలయాల ద్వారా క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే అర్హులను ఎంపిక చేశారు. దీనిపై ప్రభుత్వ అధికారులు అనేకసార్లు స్పష్టమైన వివరణ ఇచ్చినప్పటికీ జగన్ రోత మీడియా, మురికి మీడియా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలపై సంబంధిత ఉన్నతాధికారులు అధికారిక రికార్డులు, వెరిఫికేషన్ నివేదికలను ప్రస్తావిస్తూ ఎంపికలు నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని వెల్లడించారు. ఏ పోస్టులో అక్రమం? ఏ అభ్యర్థి అనర్హుడు? ఏ నిబంధన ఉల్లంఘించారు? ఎవరికి లబ్ధి చేకూరింది? దానికి ఆధారం ఏమిటి? వంటి ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా డీఎస్సీలో అక్రమాలు అంటూ పసలేని నస ఆరోపణలు చేస్తే తుచ్ఛ ఆరోపణలుగానే మిగిలిపోతాయి. వేలాది మంది నిరుద్యోగ యువత ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగ నియామక ప్రక్రియపై తుచ్ఛ ఆరోపణలు చెయ్యడం ఎంతవరకు సమంజసం? ఆధారాలు లేకుండా మొత్తం నియామక ప్రక్రియనే అవినీతి, అక్రమాల మయం అంటూ ప్రచారం చేయడం నిరుద్యో గుల భవిష్యత్తుతో ఆడుకోవడమే. అట్లాగే స్పోర్ట్స్ కోటా ఎంపికలపై వచ్చిన ఆరోపణల విషయంలో పాఠశాల విద్యాశాఖ, సంబంధిత క్రీడా అధికారులే వివరణ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయ ఉద్యోగాల నియామకమే చెయ్యకుండా ఉపాధ్యాయులను అనేక విధాలుగా ఇబ్బంది పెట్టిన చరిత్ర జగన్‌దే. ఆయనకి ఉపాధ్యాయ వృత్తిపై గౌరవం లేదు. తాను చేసిన తప్పులను, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను కప్పిపుచ్చుకోవడానికే జగన్ ముఠా రోజుకో కొత్త కుట్రతో డీఎస్సీపై విషం కక్కుతుంది. ఉపాధ్యాయుల నియామకం ద్వారా లక్షలాది మంది నిరుద్యోగుల స్వప్నం, ఎన్నో కుటుంబాల భవిష్యత్తు, వేలాది మంది నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిన డీఎస్సీపై పసలేని, నస ఆరోపణలు చెయ్యడం జగన్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం.

**- నీరుకొండ ప్రసాద్**

# అహంకారం నెత్తికెక్కి.. చంద్రబాబు అక్రమ అరెస్ట్!

- **2023 సెప్టెంబర్ 9.. ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు**
- **రూ.241 కోట్లతో 2.30 లక్షల మందికి నైపుణ్య శిక్షణ ఇస్తే నేరమా?**
- **స్కిల్ సెంటర్లను మూసేసి, అక్రమ కేసులో అరెస్ట్ చేశారు**
- **విపరీత పోకడలకు ప్రజలే గుణపాఠం చెప్పారు.. వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారు**
- **సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

నెల్లూరు (చైతన్యరథం): నాడు అహంకారం నెత్తికెక్కిన జగన్ రెడ్డి.. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేయించి జైలుకు పంపించి కసి తీర్చుకున్నారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. 2023 సెప్టెంబర్ 9ను తలచుకుంటేనే బాధ కలుగుతుంది.. అది ఒక చీకటి రోజు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అహంకారంతో, రాజకీయ కక్షతో నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్ట్ చేయించారని ఆరోపించారు. ప్రజల కోసం పనిచేసిన నాయకుడిని అర్ధరాత్రి అరెస్ట్ చేసి జైలుకు పంపడం ద్వారా అప్పటి ప్రభుత్వం రాజకీయ ప్రతీకారానికి పరాకాష్ట చూపిందని మండిపడ్డారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం కూడా నేరమేనా అని సోమిరెడ్డి ప్రశ్నించారు. రూ.241 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా 43 స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసి 2.30 లక్షల మంది యువతకు శిక్షణ అందించారని తెలిపారు. సీమెన్స్ సంస్థ పర్యవేక్షణలో డిజైన్‌టెక్ సంస్థ ద్వారా కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ కేంద్రాలను మూసివేసి, చివరకు అదే వ్యవస్థపై కేసులు పెట్టి చంద్రబాబును నిందితుడిగా చేర్చి అరెస్ట్ చేయించిందని ఆరోపించారు.

## నిజాలు చెప్పినా.. జైలు బెదిరింపులా?

అప్పట్లో తాను ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావుతో కలిసి పుణే వెళ్లి డిజైన్‌టెక్ సంస్థ ఎండీ వికాస్ కన్వేల్కర్‌ను కలిసినట్లు సోమిరెడ్డి తెలిపారు. ఏపీలో తక్కువ ధరకు కోట్ చేసి విజయవంతంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని కన్వేల్కర్ చెప్పినట్లు పేర్కొన్నారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని తనపై ఒత్తిడి తెచ్చారని, అంగీకరించకపోతే మళ్లీ జైలుకు పంపుతామని బెదిరించినట్లు కన్వేల్కర్ వెల్లడించారని సోమిరెడ్డి చెప్పారు. తాను జైలుకు వెళ్లేందుకు సిద్ధమేనని, చంద్రబాబుకు వ్యతిరేకంగా మాత్రం స్టేట్‌మెంట్ ఇవ్వబోనని



కన్వేల్కర్ స్పష్టం చేశారని తెలిపారు. ఆయన చేసిన వ్యాఖ్యలు అప్పట్లో సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం పొందాయని పేర్కొన్నారు.

## స్కిల్ సెంటర్లలో కళ్లముందే పరికరాలు

నెల్లూరులో టీడీపీ సీనియర్ నాయకులతో కలిసి విక్రమ సింహపురి యూనివర్సిటీలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను సందర్శించామని సోమిరెడ్డి తెలిపారు. శిక్షణకు అవసరమైన పరికరాలతో కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మూతపడిందన్నారు. అనంతరం ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించగా.. అక్కడ 9 వేల మందికి పైగా శిక్షణ పొందినట్లు పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారని చెప్పారు.

## ప్రపంచవ్యాప్తంగా నిరసన.. ప్రజల్లో ఆగ్రహం

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఎన్నడూలేనివిధంగా నిరసనలు వెల్లువెత్తా యని సోమిరెడ్డి అన్నారు. యూకేలో కడపకు చెందిన మోహన్‌రెడ్డి తనకు ఉన్న 35 రెస్టారెంట్లను ఒకరోజు మూసివేశారని తెలిపారు. దేశ,విదేశాల్లో తెలుగువారిలో తీవ్రఆవేదన, ఆగ్రహాన్ని రేకెత్తించాయని పేర్కొన్నారు.

## రాజకీయ కక్షకు ప్రజలే చెక్ పెట్టారు

చంద్రబాబును 37వ నిందితుడిగా చేర్చి అర్ధరాత్రి నంద్యాలలో అరెస్ట్ చేసి జైలుకు పంపించారని సోమిరెడ్డి ఆరోపించారు. నంద్యాల నుంచి విజయవాడ కోర్టు, రాజమండ్రి జైలు వరకు చోటుచేసుకున్న పరిణామాలను ప్రజలు మరిచిపోలేదన్నారు. జగన్‌రెడ్డి గతంలో జైలు జీవితం గడిపిన కారణంగానే చంద్రబాబును కూడా జైలుకు పంపాలనే కక్షతో కేసులు పెట్టించారని ఆయన ఆరోపించారు.

అయితే ప్రజలు అన్నింటినీ గమనించారు.. సమయం వచ్చినప్పుడు తీర్పు చెప్పారని సోమిరెడ్డి గుర్తుచేశారు. అహంకారానికి, రాజకీయ ప్రతీకారానికి ప్రజాస్వామ్యంలో స్థానం లేదని ప్రజలు ఎన్నికల ద్వారా నిరూపించారన్నారు. వైసీపీని 11 సీట్లకు పరిమితం చేయడం ప్రజల ఆగ్రహానికి ప్రతిఫలమని అన్నారు. రాజకీయాల్లో హద్దులు దాటి ప్రజలను తక్కువగా అంచనా వేస్తే ఎలాంటి పరిస్థితి ఎదురవుతుందో వైసీపీ పరిస్థితే నిదర్శనమని సోమిరెడ్డి వ్యాఖ్యానించారు.

# ఏపీపీఎస్సీ స్కాం డైవర్షన్ కోసమే

# మెగా డీఎస్సీపై గొడ్డలి పార్టీ విషప్రచారం

రాష్ట్రంలో విద్యావ్యవస్థను గాడిన పెట్టడం, లక్షలాది మంది నిరుద్యోగ యువత కలలను సాకారం చేయడం ప్రధాన లక్ష్యాలుగా కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టింది. గత ఐదేళ్ల పాలనలో నిరుద్యోగ యువతకు నిరాశే ఎదురైంది. గత ప్రభుత్వంలో జాబ్ క్యాలెండర్ల పేరుతో జరిగిన మోసాలు, ఉద్యోగాల నియామకాల్లో చోటు చేసుకున్న అవకతవకలను సమూలంగా రూపుమాపే దిశగా ప్రభుత్వం అడుగులు వేసింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే చేసిన మొట్టమొదటి సంతకం మెగా డీఎస్సీ ఫైల్‌పైనే చేశారు. మాటలకే పరిమితం కాకుండా విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రత్యక్ష పర్యవేక్షణలో అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికన పనిచేసింది. దేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని రీతిలో కేవలం 148 రోజుల్లోనే 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియను అత్యం త పారదర్శకంగా, నిష్పాక్షికంగా పూర్తి చేసి వేలాది మంది అర్హులైన అభ్యర్థుల చేతుల్లో నియామక పత్రాలు ఉంచడం రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం. ఈ మహత్తర విజయాన్ని జీర్ణించుకోలేని గొడ్డలి పార్టీ, దాని అధినేత జగన్‌రెడ్డి మొదటి రోజు నుంచే కోర్టుల్లో వందలాది కేసులు వేసి ప్రక్రియను అడ్డుకోవాలని చూసి విఫలమయ్యారు. మీడియా ముఖంగా లేనిపోని అవాస్తవాలను ప్రచారం చేస్తూ నిరుద్యోగుల్లో ఆందోళన రేకెత్తించే కుట్రలకు పాల్పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ కుంభ కోణంపై సిట్ దాఖలు చేసిన చార్జిషీట్ నుంచి ప్రజల దృష్టి మళ్లిం చేందుకే ఈ డ్రామాలు కొనసాగుతున్నాయి.

**రికార్డు సమయంలో మెగా డీఎస్సీ-పారదర్శకతకు నిదర్శనం**

కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ ప్రక్రియ యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచింది. ఎక్కడా ఒక్క చిన్న సాంకేతిక లోపానికి గానీ, పైరవీలకు గానీ, లంచాలకు గానీ ఆస్కారం లేకుండా అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈ రిక్రూట్‌మెంట్ పూర్తి చేశారు.

**ప్రశ్నాపత్రాల రూపకల్పన-అత్యున్నత భద్రత (TCS iON విధానం)**

పరీక్షల నిర్వహణ బాధ్యతను జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన 'టీసీఎస్ అయాన్' సంస్థకు అప్పగించారు. ఎస్‌సీఈఆర్టీ నిపుణుల ద్వారా ప్రత్యేక భద్రతా గదిలో 42,000 ప్రశ్నలతో కూడిన భారీ క్వశ్చన్ బ్యాంకును రూపొందించారు. ప్రశ్నపత్రాల వ్యవహారంలో ఎలాంటి కాంట్రాక్ట్ లేదా ఔట్ సోర్సింగ్ సిబ్బంది ప్రమేయం లేకుండా కేవలం ఇద్దరు శాశ్వత ఉన్నతాధికారులకు మాత్రమే ఎన్క్రిప్టెడ్ యాక్సెస్ కల్పించారు. ప్రతిరోజూ పాస్‌వర్డ్‌ల ను మారుస్తూ పరీక్ష ప్రారంభానికి కొద్ది నిమిషాల ముందే కంప్యూ టర్ ద్వారా ఆటోమేటెడ్ ర్యాండమైజేషన్, జంబ్లింగ్ విధానంలో ప్రశ్నాపత్రం జనరేట్ అయ్యేలా వ్యవస్థను రూపొందించారు. దీంతో ప్రశ్నపత్రం లీకేజీ అనే మాటకు తావులేకుండా పోయింది.

**బహిరంగ వేదికపై పూర్తి సమాచారం**

గత ప్రభుత్వంలో జీవోలను రహస్యంగా ఉంచడం, ఫలితాల లింకులను సైట్లలో దాచేయడం వంటి సంస్కృతి ఉండేది. దానికి భిన్నంగా కూటమి ప్రభుత్వం..నోటిఫికేషన్ నుంచి పరీక్షల షెడ్యూల్, ప్రాథమికకీ, అభ్యంతరాల స్వీకరణ, తుది కీ, టెట్ వెయిటేజీ మార్కులు, మెరిట్ జాబితాలు, తుది ఎంపిక జాబితాల వరకు సమస్త సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్లలో బహిరంగంగా అందుబాటులో ఉంచింది. అభ్యర్థుల వ్యక్తిగత లాగిన్లలో పూర్తి సమాచారం ఉంచడంతో పాటు ప్రతి అభ్యర్థికి సెల్‌ఫోన్ల ద్వారా రిజిస్టర్డ్ మెసేజ్‌లు పంపడం జరిగింది. సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న ఎవరికైనా పూర్తి వివరాలను తక్షణమే అందించేలా పారదర్శక విధానాన్ని అమలు చేశారు.

**త్రీ-టైర్ గ్రీవెన్స్ వ్యవస్థ**

నిరుద్యోగుల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, సందేహాలను పరిష్కరించేందుకు దేశంలోనే తొలిసారిగా సమగ్రమైన త్రీ-టైర్ గ్రీవెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. మొత్తంగా అభ్యర్థుల నుంచి అందిన 33,830 వినతులను/ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనావళికి అనుగుణంగా పరిష్కరించి ప్రతి మెరిట్ అభ్యర్థికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నారు.

**వైసీపీ అసత్య ఆరోపణలు - ప్రభుత్వ సమాధానాలు**

కూటమి ప్రభుత్వం సాధించిన రికార్డు స్థాయి విజయాలను తట్టుకోలేక వైసీపీ పన్నిన కుట్రలను, చేసిన అసత్య ఆరోపణలను ప్రభుత్వం పక్కా ఆధారాలతో బట్టబయలు చేసింది:

| అంశం | వైసీపీ ఆరోపణ | వాస్తవ పరిస్థితి/ కూటమి ప్రభుత్వ సమాధానం |
|---|---|---|
| **హారిజాంటల్ రిజర్వేషన్లు** | మెరుగైన ర్యాంకులు వచ్చిన పలువురు అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వకుండా అన్యాయం చేశారు. | ఈ గందరగోళానికి కారణమైన హారిజాంటల్ రిజర్వేషన్ జీవో 77ను తీసుకొచ్చింది 2023లో గత వైసీపీ ప్రభుత్వమే. ఫిక్స్ రోస్టర్ పాయింట్లు రద్దు చేసి హారిజాంటల్ విధానం తెచ్చినందున మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికులు, క్రీడా కోటా అభ్యర్థుల ను వారి సామాజిక వర్గాల్లో చివరి స్థానాల్లో సర్దుబాటు చేయాల్సి వచ్చింది. నిబంధనల ప్రకారమే ఎంపికలు జరిగాయి. |
| **గత ప్రభుత్వ 6,100 డీఎస్సీ రద్దు** | గత ప్రభుత్వం ఇచ్చిన 6,100 పోస్టుల నోటిఫికేషన్‌ను కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా రద్దు చేసింది. | సుప్రీంకోర్టు తీర్పును (ఎస్‌జీటీ పోస్టులకు డీఈడీ మాత్రమే అర్హులన్న నిబంధన) గత ప్రభుత్వం పాటించలేదు. హారిజాంటల్ రిజర్వేషన్లు ఇవ్వలేదు. దీనిపై హైకోర్టు స్టే ఇచ్చింది. కూటమి ప్రభుత్వం ఆ న్యాయపరమైన చిక్కులను పరిష్కరించి, పోస్టులను 16,347కు పెంచి కొత్త నోటిఫికేషన్ ఇచ్చింది. |
| **మెరిట్ లిస్టుల కేంద్రీకరణ** | మెరిట్ లిస్టులను రద్దు చేశారని, కలెక్టర్లను పక్కనపెట్టి కేంద్రీ కృతం చేశారని ఆరోపణ | టెట్, డీఎస్సీ మార్కులతో కూడిన మెరిట్, సెలెక్షన్ లిస్టులు ఇప్పటికీ అధికారిక పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయి. కలెక్టర్ల సమక్షంలోనే నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. పరిశీలన పిలుపు అంటే ఉద్యోగం ఖాయం కాదని నిబంధనలు ముందే స్పష్టం చేశాయి. |
| **ప్రశ్నపత్రాల లీకేజీ** | ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి బాధ్యతలు అప్పగించి ప్రశ్నపత్రాలు లీక్ చేశారు. | పరీక్షలను టీసీఎస్ అయాన్ ద్వారా జాతీయ ప్రమాణాలతో నిర్వహించారు. 42 వేల ప్రశ్నల బ్యాంక్ కేవలం ఇద్దరు రెగ్యులర్ అధికారుల ఎన్క్రిప్షన్ ఆధీనంలో ఉంది. రోజూ పాస్‌వర్డులు మారుస్తూ ర్యాండమ్ జంబ్లింగ్ పద్ధతిలో ప్రశ్నలిచ్చారు. లీకేజీకి ఏ మాత్రం ఆస్కారం లేదు. |
| **నవీన్ అనే అభ్యర్థి వివాదం** | ఎస్‌ఈఈఆర్టీలో పనిచేసే నవీన్‌కు టాప్ ర్యాంక్ వచ్చినా ఉద్యోగం ఇవ్వలేదు. | నవీన్ సర్టిఫికెట్ల పరిశీలనకు/కౌన్సెలింగ్‌కు గైర్హాజరయ్యారు. నిబంధనల ప్రకారం కౌన్సెలింగ్‌కు రాకపోతే నియామకం చెల్లదు. ఈ అంశంపై కోర్టు సైతం స్టే ఇవ్వడానికి నిరాకరించింది. |
| **ఈడబ్ల్యూఎస్ (EWS) సర్టిఫికెట్లు** | తప్పుడు ఈడబ్ల్యూఎస్ ధ్రువపత్రాలతో బీసీ అభ్యర్థులకు ఓసీ-ఈడబ్ల్యూఎస్ కింద ఉద్యోగాలు ఇచ్చారు. | ధ్రువీకరణ పత్రాలను 7 దశల్లో పరిశీలించారు. ఆరోపణలు వచ్చిన వెంటనే తహసీల్దార్ జారీ చేసిన ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లను రెవెన్యూ శాఖ ద్వారా పునఃపరిశీలనకు ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకే అర్హతలను పరిశీలించి చర్యలు చేపట్టారు. |
| **బ్రిడ్జ్ క్రీడపై ఆరోపణలు** | పేకాట లాంటి ఆటను చేర్చి నకిలీ ఉద్యోగాలు కట్టబెట్టారని దుష్ప్రచారం చేశారు. | బ్రిడ్జ్ అనేది అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ, ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఏషియా గుర్తించిన వ్యూహాత్మక మైండ్ స్పోర్ట్. 2018 ఆసియా క్రీడల్లో భారత్ దీనిపై పతకాలు సాధించింది. కేంద్ర ప్రభుత్వం గెజెట్ ద్వారా ఆమోదించిన 65 క్రీడల్లో ఇది ఒకటి. అసలు మెగా డీఎస్సీలో బ్రిడ్జ్ కోటా కింద ఒక్కరికి కూడా ఉద్యోగం ఇవ్వలేదు, దరఖాస్తులే రాలేదు! |

(తరువాయి 14లో..)



# ఏపీపీఎస్సీ స్కాం డైవర్షన్ కోసమే

# మెగా డీఎస్సీపై గొడ్డలి పార్టీ విషప్రచారం

(13వ పేజీ తరువాయి..)

| అంశం | వైసీపీ ఆరోపణ | వాస్తవ పరిస్థితి/ కూటమి ప్రభుత్వ సమాధానం |
|---|---|---|
| జూడో అసోసియేషన్ వివాదం | జూడో అసోసియేషన్ సర్టిఫికెట్లు నకిలీవని, కౌతాళం మండలానికి చెందినవారికే ఎక్కువ ఇచ్చారని ఆరోపణ. | శాప్ విడుదల చేసిన తాత్కాలిక జాబితాపై గానీ, హైకోర్టులో దాఖలైన 69 రిట్ పిటిషన్లలో ఎక్కడా జూడో సర్టిఫికెట్లు నకిలీవని రుజువు కాలేదు. |
| సాఫ్టబాల్ అసోసియేషన్ పత్రాలు | ఎమ్మెల్యే కూన రవికుమార్ సాఫ్ట్‌బాల్ పత్రాలపై సంతకాలు చేసి బోగస్ ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపణ. | సాఫ్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధికారికంగా ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ బాధ్యతలను లేఖ ద్వారా అప్పగించింది. సదరు సంస్థను శాప్ సైతం గుర్తించింది. ఇందులో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదు. |
| దుర్గయ్య (ఆర్చరీ గోల్డ్ మెడల్) | గోల్డ్ మెడల్ సాధించిన దుర్గయ్యకు కావాలనే ఉద్యోగం ఇవ్వలేదని ప్రచారం | అభ్యర్థి అంతర్‌జిల్లా, సీనియర్ నేషనల్ ఆర్చరీ సర్టిఫికెట్లు పెట్టినా 32వ నేషనల్ గేమ్స్‌లో పాల్గొన్నట్లు అవసరమైన ధ్రువీకరణ వివరాలు సమర్పించలేదు. హైకోర్టు ఆదేశాల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించినా రికార్డులు సరిపోలనందునే నిబంధనల ప్రకారం ప్రయోజనం కల్పించడం సాధ్యం కాలేదు |

**ఉపాధ్యాయులపై వైసీపీ మూకల భౌతిక దాడులు-అరాచక పర్వం**

మెగా డీఎస్సీ ద్వారా వేలాది మంది పేద, మధ్యతరగతి యువ త ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహిస్తుంటే వైసీపీ మూకలు మీడియా ముసుగులో పాఠశాలలను తమ ఫ్యాక్షన్ రాజకీయాలకు అడ్డాలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నాయి. మీడియా ముసుగులో పాఠశాలల్లోకి అక్రమంగా చొరబడి విధుల్లో ఉన్న ఉపాధ్యాయు లను కెమెరాల ముందు బెదిరించడం, బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్ప డటం వంటి నీచ చర్యలకు దిగారు. సరిహద్దుల్లో దేశ సేవ చేసి మాజీ సైనికుల కోటాలో ఎంపికైన రిటైర్డ్ ఆర్మీ అధికారి కాలర్ పట్టుకుని విద్యార్థుల ముందే దౌర్జన్యం చేయడం వైసీపీ సంస్కార హీన రాజకీయాలకు పరాకాష్ట. కష్టపడి మెరిట్ సాధించిన ఉపాధ్యాయులను "దొంగ సర్టిఫికెట్లు, బోగస్ ఉద్యోగులు" అంటూ అవమానించడం వారి శ్రమను, తల్లిదండ్రుల ఆత్మగౌరవాన్ని కాలరాయడమే. పాఠశాలల పవిత్రతను దెబ్బతీసే ఇలాంటి సంఘ విద్రోహ చర్యలపై ప్రభుత్వం నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటోంది.




| అంశం | వైసీపీ ఆరోపణ | వాస్తవ పరిస్థితి/ కూటమి ప్రభుత్వ సమాధానం |
|---|---|---|
| పెద్ది అప్పలరాజు (బాక్సింగ్) | వేరే వారి సర్టిఫికెట్ పెట్టి ఉద్యోగం పొందారని ఆరోపణ | దరఖాస్తు సమయంలో సాంకేతిక కారణాలతో పొరపాటున సోదరుడి సర్టిఫికెట్ అప్లోడ్ అయింది. అయితే ప్రభుత్వం కల్పించిన గ్రీవెన్స్/వెరిఫికేషన్ అవకాశంలో అభ్యర్థి తన ఒరిజినల్ సర్టిఫికెట్‌ను సమర్పించి అర్హతను రుజువు చేసుకున్నారు. |
| కొనడ పద్మజ (అథ్లెటిక్స్ ) | అర్హత లేని వ్యక్తికి శ్రీకాకుళంలో అథ్లెటిక్స్ కోటాలో పోస్టు ఇచ్చారని ప్రచారం | 2021 సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ రికార్డులను పరిశీలించి, రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అధికారిక 'ఫామ్-2' సర్టిఫికేషన్ ఆధారంగానే పూర్తి నిబంధనలతో ఎంపిక చేశారు. |

**ఏపీపీఎస్సీ స్కాం..జగన్ దగాకోరు పాలనకు పరాకాష్ట**

మెగా డీఎస్సీపై నిరాధార ఆరోపణలు చేస్తున్న వైఎస్ జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో నిరుద్యోగ యువత భవిష్యత్తును ఏ విధంగా నాశనం చేశారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఏపీపీఎస్సీ గ్రూప్-1 నియామకాల్లో జరిగిన ఘోర కుంభ కోణంపై ప్రత్యేక దర్యాప్తు బృందం దాఖలు చేసిన చార్జిషీట్‌పై జగన్ ఎందుకు నోరు మెదపడం లేదు?

**గ్రూప్-1 స్కామ్‌పై జగన్‌కు సూటి ప్రశ్నలు**

- డిజిటల్ మూల్యాంకనం చట్టవిరుద్ధమని హైకోర్టు తీర్పు నిచ్చిన తర్వాత ఏపీపీఎస్సీ కార్యాలయంలో ఉండాల్సిన అభ్యర్థుల ఒరిజినల్ జవాబు పత్రాలను 'కామన్ సైన్' సంస్థ ఆధీనంలో ప్రైవేట్ రిసార్ట్ అయిన హాయల్యాండ్‌లో 84 రోజుల పాటు ఎందుకు దాచి ఉంచారు?
- అత్యున్నత సర్వీసులకు ఎంపిక చేయాల్సిన గ్రూప్-1 పేపర్లను ప్రైవేట్ వ్యక్తులు, ఇళ్లల్లో పనిచేసేవారు, ఆటోడ్రైవర్ల చేత దిద్దించిన మాట వాస్తవం కాదా?
- భారతదేశ పరీక్షల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకే పరీక్ష జవాబు పత్రాలను మూడుసార్లు మూల్యాంకనం చేయించా ల్సిన అవసరం ఎందుకు వచ్చింది?
- 87 మంది అభ్యర్థుల మూల్యాంకన స్లిప్పుల్లో చీఫ్ ఎగ్జామినర్ సంతకాల బదులు ఎవరు సంతకాలు చేశారు?
- డేటా ఎంట్రీ ఆపరేటర్లతో ఓఎంఆర్ స్లిప్పులపై మార్కులు ఎందుకు మార్పించారు?
- ఏపీపీఎస్సీ చైర్మన్ అనుమతి లేకుండానే హడావిడిగా డిజిటల్ మూల్యాంకనం ఎందుకు చేయించారు?
- డిజిటల్లో వచ్చిన మార్కులకు, మాన్యువల్ మార్కులకు భారీ తేడాలు ఎందుకు వచ్చాయి?
- అసలు జవాబు పేపర్లు చదవకుండానే, ముందుగానే నిర్ణయించుకున్న మార్కులను ఓఎంఆర్ షీట్లపై వేసి ఎగ్జామినర్లుగా సంతకాలు పెట్టినట్లు సిట్ చార్జిషీట్లో తేలింది నిజం కాదా?
- ఈ అక్రమాల ఫలితంగా నేడు 160 మందికి పైగా గ్రూప్-1 అధికారుల భవిష్యత్తు కోర్టుల పాలైంది. కోర్టు ఆదేశాల తో వారిని నాన్-ఫోకల్ పోస్టులకు బదిలీ చేయాల్సి రావడం వల్ల ఆయా కుటుంబాలు క్షోభను అనుభవిస్తుంటే జగన్ ఎందుకు మౌనంగా ఉన్నారు?

**సీబీఐ విచారణ అంటూ డ్రామాలు**

మెగా డీఎస్సీని అడ్డుకోవడానికి వైసీపీ నేతలు హైకోర్టులో 360కి పైగా పిటిషన్లు వేయించారు. మద్యం కుంభకోణంలో నిందితులను రక్షించడానికి పెట్టిన లాయర్లనే నిరుద్యోగుల పొట్ట కొట్టేందుకు నియమించారు. హైకోర్టు సైతం వీరి పిటిషన్లను కొట్టివేస్తూ తీవ్రంగా మొట్టికాయలు వేసింది. కోర్టు పరిధిలో కేసులను కొనసాగిస్తూనే బయటకు వచ్చి సీబీఐ విచారణ అంటూ డ్రామాలు ఆడటం జగన్ ద్వంద్వ వైఖరికి నిదర్శనం. ఏపీపీఎస్సీ గ్రూప్-1 స్కామ్‌పై సిట్ చార్జిషీట్‌కు సమాధానం చెప్పలేని జగన్ రెడ్డికి, దేశంలోనే ఆదర్శంగా నిర్వహించిన మెగా డీఎస్సీని విమ ర్శించే నైతిక హక్కు లేదు.

**యువతకు కూటమి ప్రభుత్వం అండ**

రానున్న రెండు నెలల్లోనే రాష్ట్రంలో మరో డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఎలాంటి పైరవీలు, లంచాలకు తావులేకుండా కేవలం మెరిట్, రిజర్వేషన్ నిబంధనల ఆధారంగానే ఉద్యోగాలు భర్తీ చేయబడతాయి. జగన్ రెడ్డి, ఆయన ముఠా ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా, ఎన్ని కేసులు వేసినా నిరుద్యోగ యువత సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభు త్వం ముందుకెళ్తుంది. ప్రజల విశ్వాసమే పెట్టుబడిగా, పారదర్శ కతే విధానంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ ప్రస్థానంలో నిరుద్యో గ యువత భవిష్యత్తు సురక్షితంగా ఉంది. భవిష్యత్తులోనూ విద్యా రంగాన్ని పటిష్టం చేస్తూ, నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.



## తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోండి : ఎమ్మెల్యే గంటా

●తాటిపూడి రిజర్వాయర్ సరఫరాపై మంత్రి నారాయణతో చర్చ



విశాఖపట్నం (చైతన్యరథం): మధురవాడ, భీమిలి జోన్ లలో తాగునీటి సమస్య తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. గురువారం ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో జీవీఎంసీ అధికారులతో తాగునీటి ఎద్దడిపై ఆయన సమీక్ష నిర్వహించారు. తాటిపూడి రిజర్వాయర్ విషయంలో తాగు నీటికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విశాఖకు నీటి విడుదల అంశంపై విజయనగరం, విశాఖ జిల్లాల కలెక్టర్లు మాట్లాడుకుని ప్రాధాన్యాలు నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని మంత్రి నారాయణకు వివరించి.. మధురవాడ, భీమిలి జోన్ లలో నెలకొన్న నీటి కొరత తీరడానికి తాటిపూడి జలాలు అత్యావశ్యకమని తెలియజేశారు. విశాఖకు గోదావరి నీరు చేరినా తాగు నీటి సరఫరా మెరుగుపడక పోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మధురవాడ అవసరాల కోసం రూ.550 కోట్లతో చేపట్టిన ప్రాజెక్టు పూర్తయితే గోదావరి నీరు అందుబాటులోకి వచ్చి.. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం వస్తుందని అధికారులు వివరించారు. వర్షాభావం కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోవడం కూడా సమస్య తీవ్రత పెంచిందని తెలిపారు. అలాగే 4 వ వార్డులో మంచినీటి ఎద్దడి నివారణకు రూ.4 కోట్లతో సిద్ధం చేసిన ప్రాజెక్టు డిజైన్లు చూపించారు. వాటర్ సప్లై ఎస్.ఇ. పల్లంరాజు, ఈఈ సుధాకర్, జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న పేదలకు సీఎంఆర్ఎఫ్ ఆసరా : టీడీపీ అధ్యక్షుడు పల్లా



గాజువాక (చైతన్యరథం): తీవ్ర అనారోగ్య సమస్యలతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది, ఆర్థికంగా చితికిపోయిన నిరుపేద కుటుంబాలను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి సంజీవనిలా పనిచేస్తోందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... వైద్యం ఖరీదైన నేటి రోజుల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. దానిలో భాగంగానే నియోజకవర్గానికి చెందిన 22 మందికి సుమారు 30 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఆపదలో ఉండి తమ వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరికీ వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా త్వరితగతిన నిధులు మంజూరు చేయిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి పేదవాడికి చేరేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, సూర్యనారాయణ గోమాడ వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి తీర్చడం మహా పుణ్యకార్యం: ఎంపీ చింతకాయల విజయ్



నర్సీపట్నం (చైతన్యరథం): శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయం వద్ద ప్రతి నెల అమావాస్య సందర్భంగా నర్సీపట్నం బాబు స్టూడియో బాబు మరియు వారి మిత్రబృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు చింతకాయల విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు స్వయంగా ఆహారం వడ్డించారు. అనంతరం విజయ్ మాట్లాడుతూ... ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం ఎంతో పుణ్యకార్యమని, బాబు మరియు ఆయన మిత్రబృందం ఇలాంటి సామాజిక కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. అమావాస్య రోజున మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం నూతనంగా నిర్మించిన ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించడం ద్వారా సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఈ పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం సంతోషకరమన్నారు. అమ్మవారి గుడిలో భక్తులకు అందించే ఈ అన్నదానం ప్రసాదం లాంటిదని, దీనిని ఎవరూ వృథా చేయకుండా స్వీకరించాలని కోరారు. పద్మావతి స్ఫూర్తితో ప్రారంభించిన ఈ అన్నదాన కార్యక్రమం ఎప్పటికీ నిరంతరాయంగా కొనసాగాలని, భవిష్యత్తులో బాబు బృందం ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింతగా చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్ రద్దు చేయాలని ఎమ్మెల్యే లలిత కుమారికి ఉపాధి కూలీల వినతి

ఎల్.కోట (చైతన్యరథం): తమ గ్రామాలకు సంబంధించిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కరరావుపై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే రద్దు చేసి, విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ శృంగవరపుకోట (ఎస్.కోట) శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారికి పలు గ్రామాల ఉపాధి హామీ కూలీలు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా చింతడిమ్మ, అర్ధనపాలెం, ఎర్రవానిపాలెం, గొల్లపేట, పాతసుంకరపాలెం మరియు అడ్డుపాలెం గ్రామాల పరిధిలోని గ్రూపు లీడర్లు, కూలీలు మాట్లాడుతూ... తమ ఫీల్డ్ ఆఫీసర్ భాస్కరరావుపై ఎవరో కావాలని, వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు ఫిర్యాదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాలుగా ఆయన తమ ప్రాంతంలో ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నారని, ఈ కాలంలో



కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించారని గుర్తుచేశారు.

## సహకార బ్యాంకింగ్ అభివృద్ధిపై చర్చ : డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున



విజయవాడ (చైతన్యరథం): విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంకు కేంద్ర కార్యాలయంలో గురువారం నిర్వహించిన బోర్డు సమావేశంలో విజయనగరం జిల్లా డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల డీసీసీబీ ఛైర్మన్లు సమావేశానికి హాజరయ్యారు. సహకార బ్యాంకింగ్ రంగాన్ని మరింత బలోపేతం చేయడం, జిల్లాల వారీగా డీసీసీబీల పనితీరు, రైతులకు అందుతున్న బ్యాంకింగ్ సేవలు, రుణాల మంజూరు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. సహకార బ్యాంకుల ద్వారా రైతులు, ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించే విధానాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. సహకార బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు రైతులకు అవసరమైన రుణాలు, బ్యాంకింగ్ సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరంపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. జిల్లాల డీసీసీబీల అభివృద్ధికి అవసరమైన చర్యలపై కూడా సమావేశంలో సమీక్ష జరిగింది.

## విజయనగరం జిల్లా అభివృద్ధిలో వీఎంఆర్డీఏ కీలకపాత్ర

●రూ.32 కోట్లతో జిల్లాలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట

●వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్



విజయనగరం (చైతన్యరథం): వీఎంఆర్డీఏ కేవలం పట్టణాలకు మాత్రమే పరిమితం కాకుండా విశాఖ జీవీఎంసీ దాటిన తర్వాత ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, పట్టణ పురపాలకశాఖ మంత్రి నారాయణ సలహాలు, సూచనలతో వీఎంఆర్డీఏ ద్వారా పల్లెలను సైతం పట్టణాలుగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రధానంగా పట్టణాల మాదిరిగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు కనీస సదుపాయాలైన తాగునీరు, రహదారుల అభివృద్ధి, ఉద్యానవనాల అభివృద్ధి, కాలువలు, కల్వర్టుల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు వంటి వాటికి పెద్దపీట వేయటం జరుగుతుందని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ అన్నారు. విజయనగరం మున్సిపాల్టీ పరిధిలోని వీఎంఆర్డీఏ నిధులు రూ.10 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మీ గజపతిరాజుతో కలిసి పాల్గొన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విజయనగరం జిల్లాకు మంచి రోజులు వచ్చాయన్నారు. జిల్లాలోని విజయనగరంతో పాటు మిగిలిన నియోజకవర్గాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విజయనగరం జిల్లాకు అంతర్జాతీయ విమానాశ్రయం రావటంతో రూపురేఖలు మారనున్నాయని పేర్కొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఐటి శాఖమంత్రి నారాలోకేష్ ఉత్తరాంధ్రను ఉత్తమ ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా విశాఖతో పాటు ఉత్తరాంధ్రకు చెందిన అన్ని జిల్లాల అభివృద్ధికి పాటు పడుతున్నారని, అదే స్థాయిలో విజయనగరం జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు వారి వారి ప్రాంతాల అభివృద్ధి కోసం ఎంతో శ్రమిస్తున్నారని, దీంతో గత రెండేళ్లలో అన్ని ప్రాంతాల్లోను పాలన అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. ప్రధానంగా ప్రజలకు అవసరమైన కనీస, మౌలిక సదుపాయాల కల్పనకు అన్ని ప్రాంతాల్లోను పెద్ద పీట వేయటం అభినందనీయమని పేర్కొన్నారు.

స్థానిక ఎమ్మెల్యేల కోరిక మేరకు విజయనగరం జిల్లాలోని విజయనగరం మున్సిపాలిటీతో పాటు ఎస్‌కోట, నెల్లిమర్ల, గజపతినగరం, చీపురుపల్లి ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ గత రెండేళ్లలో ఆయా ప్రాంతాల్లో ప్రజలకు కనీస అవసరాలైన పార్కుల అభివృద్ధి, రహదారులు, కాలువలు, కల్వర్టులు, వీధి దీపాలు, సామాజిక భవనాలు, తాగునీరు తదితర వాటి నిమిత్తం విజయనగరం జిల్లాకు వీఎంఆర్డీఏ తరుపున సుమారు రూ.32కోట్లను కేటాయించటం జరిగింది. విజయనగరం మున్సిపాల్టీలో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.11.17 కోట్లను, సీతం కళాశాల నుంచి జేఎన్‌టీయూ వరకు రహదారి అభివృద్ధి కోసం రూ.7.20 కోట్లను కేటాయించటం జరిగిందన్నారు. అలానే నెల్లిమర్ల నగర పంచాయితీలో శాసన సభ్యురాలు నాగ మాదవి కోరిక మేరకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రూ.5.35కోట్లను కేటాయించగా, వాటితో రహదారులు, కాలువలు, కల్వర్టులు నిర్మాణానికి సంబంధించి పనులు జరుగుతున్నాయన్నారు. ఎస్‌కోట ఎమ్మెల్యే లలిత కుమారి కోరిన వెంటనే రూ.1 కోటి రూపాయలను రహదారుల అభివృద్ధి కోసం కేటాయించామని, గజపతినగరం ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచనలతో పలు ప్రాంతాల్లో తాగునీరును అందించేందుకు రూ.1.5 కోట్లు, చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకటరావు కోరిన మేరకు రహదారుల విస్తరణ, అభివృద్ధి పనుల నిమిత్తం రూ.5 కోట్లను కేటాయించటం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి కి పెద్ద పీట వేయటం జరుగుతోంది. అనే దానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎంపీ శ్రీభరత్

●ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ సహాయం ఎంతో ఊరటనిస్తుంది



విశాఖపట్నం (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సహాయం మంజూరైన లబ్ధిదారులకు విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ గురువారం తన కార్యాలయంలో చెక్కులను అందజేశారు. మొత్తం పది మంది లబ్ధిదారులకు రూ.5,23,497 విలువైన ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సకు దూరమవుతోన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు.. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం ప్రజాప్రతినిధిగా మా బాధ్యతని, అత్యవసర వైద్య చికిత్సలకు ఆర్థిక సహాయం అవసరమైన వారు సంబంధిత ప్రక్రియ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రయోజనాలను పొందేలా అవగాహన కల్పిస్తున్నట్లు శ్రీభరత్ తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిన ఆర్థిక సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

## డీఎస్సీపై దమ్ముంటే చర్చకు సిద్ధమా జగన్

● వైసీపీకి సవాల్ చేసిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): తన పదవికాలంలో ఒక్క టీచరు పోస్ట్ ఇవ్వలేని జగన్మోహన్‌రెడ్డి నేడు నారా లోకేష్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం టీచర్ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేస్తే ప్రతిరోజు అబద్ధాలతో బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని, దమ్ముంటే చర్చకు రావాలని జగన్మోహన్‌రెడ్డికి టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు సవాల్ విసిరారు. గురువారం ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా దాసరి శేషు మాట్లాడుతూ... డీఎస్సీ నోటిఫికేషన్ ఆపడం మొదలుపెట్టి ఉద్యోగ భర్తీ ఆపడం వరకు దాదాపు 355 కోర్టు పిటిషన్‌లో వేశారు.... కానీ కోర్టులో వాటన్నిటిని తోసిపచ్చడంతో పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ జరగడంతో లోకేష్ నాయకత్వంలో ఈ క్రతు అంతా పూర్తయిన అక్కస్తో పదే పదే అవాస్తవ మరియు తప్పుడు వార్తలతో మీడియా ముఖంగా ప్రెస్ మీట్లు పెట్టడం తన సొంత పత్రిక ఛానల్లో తప్పుడు కథనాలు ప్రచరించడం ఫేక్ ఉద్యమాలు నిర్వహిస్తూ తన వక్రబుద్ధిని చూపుతున్నాడని నారా లోకేష్ తాడేపల్లిలోని నీ ప్యాలస్‌కి కూతవేటు ద్వారంలో వచ్చి ఛాలెంజ్ విసిరితే తోక ముడిచి పారిపోయిన వ్యక్తి జగన్ అని మండిపడ్డారు. అసెంబ్లీలో చర్చికి మేము సిద్ధంగా ఉన్నామని, దమ్ముంటే చర్చకు రండి అంటే అసెంబ్లీకి రాకుండా పారిపోయి మీడియా ముందు తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటున్నారు. ఇప్పటికైనా దమ్ముంటే వైసీపీ దగ్గర ఆధారాలు ఉంటే చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని దాసరి శ్యాం సవాల్ చేశారు.

**అర్హులైన ప్రతి ఒక్కరూ నూతన పెన్షన్ల కోసం దరఖాస్తూ చేసుకోవాలి**

రాష్ట్రంలోని డప్పు కళాకారులకు చర్మకారులకు పెన్షన్లు నిమిత్తం ఎటువంటి సర్టిఫికెట్ లేకుండా వ్యక్తిగత ధ్రువీకరణ పత్రం తోటి అప్లై చేసుకునే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు దీనిని వినియోగించుకోవాలని దాసరి శ్యాం కోరారు. గీత కార్మికులకు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారు ఇవ్వాల్సిన ఐడి కార్డును కాలయాపన లేకుండా వెంటనే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నూతన పెన్షన్ల కోసం అర్హులైన ప్రతి ఒక్కరు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశం వినియోగించుకుని అప్లై చేసుకోవాలని కోరారు.

## తిరుమల శ్రీవారి భక్తులకు శుభవార్త... కేవలం గంటలోనే విజయవాడ నుంచి తిరుపతికి... కొత్త విమాన సర్వీస్ ప్రారంభం



విజయవాడ (చైతన్యరథం): తిరుమల వెళ్లే శ్రీవారి భక్తులకు శుభవార్త.. మరో కొత్త విమాన సర్వీస్ అందుబాటులోకి వచ్చింది. తిరుపతి టు విజయవాడ టు తిరుపతి మరో ప్రత్యేక విమాన సర్వీసు అందుబాటులోకి వచ్చింది. ఫ్లై 91 విమానయాన సంస్థ తిరుపతి నుంచి విజయవాడకు విమాన సర్వీస్‌ను ప్రారంభించింది. ఈ విమానం ఉదయం 8:05 గంటలకు తిరుపతిలో బయలుదేరి 9:15గంటలకు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటుంది. మళ్లీ తిరుగు ప్రయాణంలో ఉదయం 9:45 గంటలకు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరి.. 10:50 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. జస్ట్ గంటలో విజయవాడ నుంచి తిరుపతికి వెళ్లొచ్చు.. వారంలో నాలుగు రోజులపాటు ఈ సర్వీసు అందుబాటులో ఉంటుంది. విమాన టికెట్ ధర రూ.3 వేల నుంచి రూ.3,500ల మధ్య ఉంటుందని విమానయాన సంస్థ తెలిపింది. సాధారణంగా విజయవాడ నుంచి తిరుపతికి రోడ్డు మార్గంలో వెళ్లాలంటే 7 గంటల నుంచి 8 గంటల సమయం పడుతుంది. కానీ ఈ విమానంలో కేవలం గంటలోనే తిరుపతికి చేరుకోవచ్చు.. ప్రయాణ సమయం చాలా తగ్గుతుంది. అంతేకాదు విమానంలో తిరుమలకు వెళ్లే భక్తులకు టీటీడీ మరో అద్భుత అవకాశం కల్పిస్తోంది. విజయవాడ నుంచి తిరుపతి ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే భక్తులు టీటీడీ జారీచేసే శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్లు తీసుకుని శ్రీవారిని దర్శించుకోవచ్చు. తిరుపతి విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో విమానం బోర్డింగ్ పాస్‌తో పాటుగా ఆధార్ కార్డు తీసుకెళితే దర్శన టికెట్ తీసుకోవచ్చు. టీటీడీ ప్రతిరోజూ 200 టికెట్లను జారీ చేస్తోంది. రూ.10వేలు శ్రీవాణి ట్రస్ట్‌కు, దర్శన టికెట్ కోసం మరో రూ.500 చెల్లిస్తే టికెట్ ఇస్తారు. విజయవాడ నుంచి ఇప్పటికే తిరుపతికి విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. కానీ నేరుగా తిరుపతికి వెళ్లే విమానాలు లేవు.. విజయవాడలో బయల్దేరే విమానం హైదరాబాద్ వెళుతుంది.. మళ్లీ అక్కడి నుంచి ప్రారంభమై తిరుపతికి చేరుకుంటుంది. ఫ్లై 91 విమానయాన సంస్థ గురువారం ప్రారంభించిన విమాన సర్వీసులో కేవలం గంటలోనే విజయవాడ నుంచి తిరుపతికి వెళ్లొచ్చు. విజయవాడ నుంచి గంటలో తిరుపతికి వెళ్లడం, టికెట్ ధర కూడా రూ.3వేల నుంచి రూ.3,500 మధ్య ఉండటంతో ప్రయాణికుల నుంచి మంచి స్పందన వస్తుందని భావిస్తున్నారు.

## సీఎం చంద్రబాబుపై జరిగిన కక్షపూరిత చర్యలను ప్రజలు ఎన్నటికీ మర్చిపోరు

విజయవాడ (చైతన్యరథం): నాడు వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించి ప్రజా నేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేసి 53 రోజులు జైలులో నిర్బంధించిన చీకటి రోజులను గుర్తు చేసుకుంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తులు వెలిగించి నిజం గెలిచిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ, చంద్రబాబుపై నాడు జరిగిన అన్యాయాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని అన్నారు. సీఎం చంద్రబాబును అరెస్ట్ చేసిన సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగుజాతి మొత్తం ఆయనకు మద్దతుగా నిలిచిందని ఎంపీ చిన్ని పేర్కొన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా ప్రజా నేతను అక్రమంగా అరెస్ట్ చేసి, 53 రోజులు జైలులో నిర్బంధించిన నాటి చీకటి రోజులను గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజల మద్దతుతో ఎన్నికైన నాయకుడి పట్ల కక్షపూరితంగా వ్యవహరించడం, ప్రజా సమస్యలపై పోరాడే నేతను నిర్బంధించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. నాడు చంద్రబాబుకి జరిగిన అన్యాయంపై తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారు ఏకతాటిపై నిలిచారని గుర్తు చేశారు.

## తిరుమల వెంగమాంబ అన్నదాన సత్రాన్ని తనిఖీ చేసిన బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ

●భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించి రుచి, నాణ్యత, శుభ్రతపై ఆరా



తిరుమల (చైతన్యరథం): టీటీడీ పాలకమండలి సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తిరుమలలోని శ్రీ వెంగమాంబ అన్నదాన సత్రంలో జరుగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భక్తులతో కలిసి క్యూలైన్లో కూర్చుని స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. స్వయంగా రుచి చూసి, అక్కడి భక్తులను అడిగి నాణ్యత, శుభ్రత వివరాలను తెలుసుకున్నారు. అనంతరం జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... టీటీడీ ఆధ్వర్యంలో రోజూ లక్షల మంది భక్తులకు అందుతున్న నిత్య అన్నదానం అద్భుతమైన సేవ అని, అన్నప్రసాదం రుచి, నాణ్యత, పరిశుభ్రత విషయంలో ఎక్కడా రాజీ లేకుండా టీటీడీ పనిచేస్తోందన్నారు. భక్తుల సౌకర్యాల విషయంలో టీటీడీ ఎప్పటికప్పుడు మరిన్ని మెరుగైన ఏర్పాట్లు చేస్తోందని, క్యూలైన్లలో మంచినీరు, చలివేంద్రాలు, వైద్య సేవలు, ఉచిత బస్సులు, లడ్డూ ప్రసాదం, తలనీలాల కేంద్రాలు, అన్నదానం ఇలా అన్నీ అత్యుత్తమంగా ఉన్నాయన్నారు. పాలకమండలి సభ్యుడిగా భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని, కూటమి ప్రభుత్వ హయాంలో తిరుమలలో సామాన్య భక్తుడికి స్వామివారి దర్శనం మరింత సులభతరం అయిందని జ్యోతుల నెహ్రూ అన్నారు. అన్నదాన సత్రం సిబ్బంది, అధికారులు చేస్తున్న సేవలను నెహ్రూ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

## స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీల గెలుపే లక్ష్యంగా పనిచేస్తా : చిన్న శ్రీను

విజయనగరం (చైతన్యరథం): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల గెలుపే లక్ష్యంగా పని చేస్తానని విజయనగరం జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజును ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. విజయనగరం, ఉత్తరాంధ్ర అభివృద్ధి చూసి తెదేపాలో చేరానన్నారు. నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని, ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తానన్నారు.

## సీఎంఆర్ఎఫ్‌పై గోపిరెడ్డి వ్యాఖ్యలు అవాస్తవం : ఎమ్మెల్యే చదలవాడ

●పేదల వైద్యసాయాన్ని రాజకీయంగా చూడొద్దు



నరసరావుపేట (చైతన్యరథం): మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తనపై చేసిన సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) ఆరోపణలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు స్పష్టం చేశారు. నియోజకవర్గంలో పేదలకు మొత్తం పంచింది రూ.20 కోట్లు అయితే రూ.100 కోట్లు ఎలా సంపాదిస్తారని ప్రశ్నించారు. పేద ప్రజలకు వైద్యపరంగా అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవడం సరికాదన్నారు. సీఎంఆర్ఎఫ్ నిధుల్లో ఒక్క రూపాయి కూడా ఎమ్మెల్యేకు చేరదని, లబ్ధిదారులైన పేషెంట్ల బ్యాంకు ఖాతాల్లోకే నేరుగా జమ అవుతాయని తెలిపారు. గురువారం స్థానిక గుంటూరు రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో 34 మంది లబ్ధిదారులకు వైద్య సహాయం నిమిత్తం రూ.32,31,745 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు నరసరావుపేట నియోజకవర్గ పరిధిలో సుమారు 1,400 మందికి రూ.15 కోట్ల మేర సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మరో 200 మందికి రూ.5 కోట్ల విలువైన ఎల్ఓసీలు అందించినట్లు తెలిపారు.

**రూ.100 కోట్లు సంపాదించుకున్నానన్న ఆరోపణ అసంభవం**

సీఎంఆర్ఎఫ్ ద్వారా తాను రూ.100 కోట్లు సంపాదించుకున్నానని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలను అరవిందబాబు తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసి ఇప్పటికీ పేదలకు మొత్తం పంచింది రూ.20 కోట్లు మాత్రమేనని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ విధానం, నిధుల మంజూరు, లబ్ధిదారుల ఖాతాలకు చెల్లింపులు జరిగే విధానాన్ని పరిశీలిస్తే అలాంటి ఆరోపణలకు ఆధారం లేదన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులన్నీ సంబంధిత పేషెంట్లకు, వారి ఖాతాల్లోకే వెళ్తాయని స్పష్టం చేశారు. తనపై వచ్చే విమర్శలకు వాస్తవాలతోనే సమాధానం చెబుతానని, పేదల వైద్యసాయానికి సంబంధించిన అంశాలను రాజకీయ విమర్శలకు వేదికగా మార్చవద్దని కోరారు.

**వైసీపీ హయాంలో సీఎంఆర్ఎఫ్‌పై ప్రశ్నలు లేవనెత్తాను**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నిధుల విషయంలో పేదలకు తగినంత సహాయం అందలేదని అరవిందబాబు విమర్శించారు. సీఎంఆర్ఎఫ్ పేరుతో సుమారు రూ.300 కోట్ల మేర అక్రమాలు జరిగాయని తాను అప్పట్లో అసెంబ్లీలో ప్రస్తావించానని, ఆ వ్యవహారంపై విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని కోరినట్లు చెప్పారు.అలాగే ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి సంబంధించిన సుమారు రూ.400 కోట్ల నిధుల వినియోగంపై కూడా అప్పట్లో అసెంబ్లీలో ప్రశ్నలు లేవనెత్తానని తెలిపారు. ఈ అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు చెప్పారు.

**పేదల కోసం డాక్టర్‌గా, ఎమ్మెల్యేగా పనిచేస్తున్నా**

తాను ఎమ్మెల్యేగా మాత్రమే కాకుండా వైద్యుడిగా కూడా పేదలకు అందుబాటులో ఉంటున్నానని అరవిందబాబు అన్నారు. ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ఓపీ రోగులను చూస్తున్నానని, వైద్య సేవలతో పాటు ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు నిరంతరం ప్రజల్లో తిరుగుతున్నానని చెప్పారు. ప్రజల ప్రతి సమస్యను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేయడమే తన లక్ష్యమన్నారు. తనను ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఆదరిస్తున్నారని, అందరి సహకారంతోనే ఎమ్మెల్యేగా విజయం సాధించానని పేర్కొన్నారు.

చైతన్యరథం

# ప్రతి పేదవాడికి అండగా నిలుస్తున్న సీఎంఆర్‌ఎఫ్

● 25 కుటుంబాలకు రూ.10.70 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): కష్టాల్లో ఉన్న ప్రజలకు సహాయంగా ఆదుకుంటున్న సీఎం చంద్రబాబుకు ప్రజలందరూ మద్దతుగా నిలవాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని 25 బాధిత కుటుంబాలకు మంజూరైన రూ.10.70లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే రాము లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... కష్టకాలంలో ఆదుకుంటున్న సీఎం చంద్రబాబుకు ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. "కూటమి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఒక్క గుడివాడ నియోజకవర్గంలోనే ఇప్పటి వరకు రూ.7.11 కోట్లకు పైగా సీఎంఆర్‌ఎఫ్ నిధులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అంతేకాదు కోట్లాది రూపాయల ఎల్‌ఓసీలు కూడా మంజూరు చేయించామని ఎమ్మెల్యే రాము చెప్పారు. అవసరంలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది" అని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్‌ఎఫ్ ఫైళ్లు పెండింగ్‌లో ఉండేవని, కానీ ఇప్పుడు దరఖాస్తులు వచ్చిన వెంటనే పరిష్కరించి తక్షణ సహాయం అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే రాముకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో అభివృద్ధికి మారుపేరుగా నిలుస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా : లుక్కా సాయిరాం

విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో, పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ సహకారంతో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే ప్రప్రథమ స్థానం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గానికి రావడం బొండా ఉమామహేశ్వరరావు కృషి, నిజాయితీ, అభివృద్ధి పట్ల అంకితభావం ఉండడం వల్ల ఈ విజయం సాధించారని మాజీ రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ పౌరసరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో గెలవగానే వచ్చిన బుడమేరు వరదల్లో పూర్తిగా మునిగిపోయి కనీసం నెల రోజులు స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారని, అప్పుడు చంద్రబాబు బస్సులో నిద్రించి, దగ్గర ఉండి పూర్తి సహాయ సహకారాలు అందించి, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గాన్ని ఆదుకున్నారన్నారు. నియోజకవర్గ ప్రజలు చంద్రబాబుకి, బొండా ఉమాకి రుణపడి ఉన్నారన్నారు. సేవా, తయారీ రంగాలు సెంట్రల్ నియోజకవర్గం అభివృద్ధికి దోహదపడిందని, 600 కోట్ల వ్యయంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.

# జగన్ ప్రభుత్వ వైఫల్యాల కారణంగా విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు

గుంటూరు (చైతన్యరథం): జిల్లాలో బీఎస్సీ ఎంఎల్ టీ ఏఏహెచ్ ఎస్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని, గత జగన్ ప్రభుత్వంలో వైఫల్యాలు కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం స్థానిక తూర్పు కార్యాలయంలో విద్యార్థులు ఎమ్మెల్యే నసీర్ని కలిసి వినతిపత్రం అందజేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, నాలుగేళ్లలో పూర్తి కావాల్సిన బీఎస్సీ ఎంఎల్ టీ ఎలైడ్ హెల్త్ సైన్సు కోర్సులు అనేక కారణాల వల్ల ఆరు సంవత్సరాలకు పొడిగించారని, పరీక్షల నిర్వహణ, ఫలితాల విడుదలలో తీవ్ర జాప్యంతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నామని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తుతో సంబంధిత విశ్వవిద్యాలయాలు, కళాశాల యాజమాన్యాలు చెలగాటమాడుతున్నాయని తెలిపారు. కోర్సులను సకాలంలో పూర్తి చేయాల్సిన విద్యార్థులు సంవత్సరాల తరబడి అకడమిక్ ప్రక్రియ పూర్తికాక ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇంటర్న్‌షిప్ సమయంలో విద్యార్థులు ఆసుపత్రులు, ల్యాబొరేటరీలు మరియు ఇతర ఆరోగ్య సేవా విభాగాల్లో సేవలందిస్తున్నప్పటికీ వారికి ఎలాంటి తగిన ఆర్థిక భద్రత లేదన్నారు వెంటనే నెలకు రూ.15 వేలు స్టైపెండ్ చెల్లించాలని డిమాండ్ చేశారు.



2021 బ్యాచ్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కాలానికి సంబంధించిన తగిన స్టైపెండ్ చెల్లించాలన్నారు. అన్ని కోర్సులకు స్పష్టమైన అకడమిక్ క్యాలెండర్‌ను ప్రకటించాలన్నారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే నసీర్ హామీ ఇచ్చారు.

# కష్టాల్లో ఉన్న మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యం



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ సింగ్‌నగర్‌లోని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుల కార్యాలయం వద్ద 62వ డివిజన్ ప్రకాష్ నగర్‌కు చెందిన గొర్లె రాణికి స్వయం ఉపాధి నిమిత్తం టీవీఎస్ ఎలక్ట్రిక్ ఆటోను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్దార్థ చేతుల మీదుగా అందజేశారు. రాణి తన కుటుంబ ఆర్థిక పరిస్థితులను వివరించి, జీవనోపాధి కోసం ఆటో అందజేయాలని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే, ఆమెకు స్వయం ఉపాధి కల్పించేందుకు అవసరమైన సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. బొండా సిద్ధార్థ మార్గదర్శకత్వంలో రూ.25,000 డౌన్ పేమెంట్ చెల్లించి ఎలక్ట్రిక్ ఆటోను అందించేలా సహకరించారు.

**ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ...** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామని చెప్పారు. కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని, మాటలు చెప్పడం మాత్రమే కాకుండా ఆచరణలో పనులు చేసి చూపించడమే తమ విధానమని బొండా ఉమ పేర్కొన్నారు. అవసరమైన వారికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలు మరింత బలోపేతం అవుతాయని, అందుకే మహిళలను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించేందుకు భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా ఆటో అందుకున్న రాణి మాట్లాడుతూ... తన కుటుంబ పరిస్థితులను అర్థం చేసుకుని స్వయం ఉపాధి కోసం ఆటోను అందించిన బొండా ఉమామహేశ్వరరావుకి, బొండా సిద్ధార్థకి, సహకరించిన ప్రతి ఒక్కరికీ తన కుటుంబం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న బొండా ఉమకి జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

# చిట్యాల ఐలమ్మ ధైర్యం, తెగువ భావితరాలకు స్ఫూర్తి

●వీరవనిత చిట్యాల ఐలమ్మ 41వ వర్థంతి సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఘన నివాళులు



గుంటూరు (చైతన్యరథం): చిట్యాల ఐలమ్మ ధైర్యం, తెగువ భావితరాలకు స్ఫూర్తి" అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గురువారం వీరవనిత చిట్యాల ఐలమ్మ (చాకలి ఐలమ్మ) 41వ వర్థంతి సందర్భంగా గుంటూరు రింగ్ రోడ్ చంద్రమౌళినగర్ లోని ఆమె విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... చిట్యాల ఐలమ్మ కేవలం ఒక సామాజిక వర్గానికే కాదు, యావత్ సమాజానికి స్ఫూర్తిగా నిలిచిన మహోన్నత మహిళ అని కొనియాడారు. ఒక జాతికి గుర్తింపు, గౌరవం తీసుకురావాలంటే కొందరి త్యాగాలు, పోరాటాలు కారణమవుతాయని, అలాంటి త్యాగమూర్తుల్లో చిట్యాల ఐలమ్మ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. సామాజిక వివక్ష, అన్యాయాలకు ఎదురొడ్డి పోరాడిన ధైర్యసాహసాలు నేటికీ ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఎవరికి భయపడకుండా పోరాడిన సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ అని, "నా భూమి - నా హక్కు" అనే సంకల్పంతో అన్యాయాన్ని ఎదిరించి ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని ఎమ్మెల్యే తెలిపారు. మహిళ అయినప్పటికీ ఆమె చూపిన తెగువ, నిజాన్ని నిర్భయంగా నిలదీసే తత్వం, పోరాట పటిమ నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. ఇలాంటి మహనీయులను కేవలం ఒక వర్గానికి పరిమితం చేయకుండా సమాజానికి అంకితం చేయాల్సిన అవసరం ఉందని, భావితరాలు వారి జీవితాల నుంచి స్ఫూర్తి పొందేలా చేయాలని గళ్ళా మాధవి సూచించారు. నేటి యువత చిన్న చిన్న సమస్యలకు నిరాశకు గురికాకుండా చిట్యాల ఐలమ్మలాంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

● శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో అందజేత



వినుకొండ (చైతన్యరథం): శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక పదో వార్డు పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. దాత పఠాన్ మహబూబ్ సుభాని ఖాన్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులే సమాజానికి ఆస్తి అని, ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తన వంతుగా పాఠశాలకు ఫ్యాన్లు, తాగునీటి కోసం మోటారును విరాళంగా అందజేశారు. మండల విద్యాశాఖ అధికారి సయ్యద్ జప్రుల్లా మాట్లాడుతూ విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టి పట్టుదలతో శ్రమించాలని సూచించారు. దాత సుభాని ఖాన్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పఠాన్ లాల్ ఖాన్, అల్లావలి ఖాన్, పేర్లపాడు సుభాని, గోల్డ్ కరీముల్లా, సత్తార్ మాస్టర్, జిలాని, పఠాన్ బుజ్జి, కరీముల్లా, ఖదీర్, హుస్సేన్, యాడ్ డైరెక్టర్ సిద్దారపు ఫరీద్, షేక్ కాజా, నన్నే బచ్చే, పేర్లపాడు ఖలీల్, జానీ భాషా, ఫ్రూట్స్ భాషా, మేడపి ఖలీల్, పేర్లపాడు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కుట్రపూరితంగానే నాడు చంద్రబాబుపై అక్రమ కేసు

● కొవ్వూరులో నిజం గెలిచింది కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి



కొవ్వూరు (చైతన్యరథం): సరిగ్గా మూడేళ్ల క్రితం సెప్టెంబర్ 9న రాజకీయ దురుద్దేశంతో నాటి వైసీపీ ప్రభుత్వం, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుట్రపూరితంగా నమోదు చేయించిన తప్పుడు కేసులో తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అర్ధరాత్రి వేళ అరెస్ట్ చేసి, 53 రోజుల పాటు జైలులో నిర్బంధించింది. ఆ చీకటి రోజులను నిరసిస్తూ "నిజం గెలిచింది" అనే నినాదంతో కొవ్వూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, టూమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మద్దిపట్ల శివరామకృష్ణ, అర్జిల్లి రామకృష్ణ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పదకొండు సీట్లకే పరిమితం చేసినా

# తీరు మారని వైసీపీ మూర్ఖులు

నెల్లూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో శాసనమండలి సభ్యుడు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ శాసనమండలి సభ్యుడు బూదాటి రాథయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీలు జెన్ని రవణయ్య, భూలక్ష్మి, పి యల్ రావు, మామిడాల మధు, అమృల్లా, దర్శి హరికృష్ణ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బీద మాట్లాడుతూ...

వీపీఆర్ దంపతులపై అనిల్, ప్రసన్న పదేపదే చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు, వ్యక్తిగత దూషణలను, బెదిరింపులను తెలుగుదేశం పార్టీ తరుపున తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ వీపీఆర్ దంపతులపై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హద్దులు మీరి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. వీపీఆర్ తెలుగుదేశం పార్టీలో చేరాక ఏమైనా కాంట్రాక్టర్ అయ్యారా? ఆయన 1989 నుంచే మైనింగ్ రంగంలో ఉన్నారు. వారి కుటుంబం 1951 నుంచే మైనింగ్ వ్యాపారం చేస్తోందన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాత వై ఎస్ రాజా రెడ్డికి సైదాపురం, రాపూరు ప్రాంతాలలో మైనింగ్ భూములు అమ్మిన చరిత్ర వీపీఆర్ కుటుంబానిదని గుర్తు చేశారు. నల్లపరెడ్డి, ఆనం, మాగుంట, ఆదాల.... వంటి కుటుంబాల సేవల గురించి వీపీఆర్ ఏనాడు ప్రస్తావన తేలేదు, తమ కుటుంబం ఒక్కటే సేవ చేస్తోందని వీపీఆర్ ఏనాడు చెప్పలేదన్నారు. కుట్ర పూరితంగా లేని పోని పోలికలను అనిల్ తెస్తున్నారన్నారు. రాజకీయాలకు అతీతంగా వీపీఆర్ ట్రస్ట్ స్థాపించి 2 వేల పేద విద్యార్థులకు అండగా నిలిచారన్నారు. వీపీఆర్ నేత్ర ద్వారా 1.2 లక్షల మందికి నేత్ర పరీక్షలు, 70 వేల కంటి అద్దాలు అందించారన్నారు. 200 కు పైగా ఆర్వో ప్లాంట్‌లు పెట్టి దాహార్తి తీర్చడమే కాక, ప్రత్యేక టీమ్‌లు పేర్పాటు చేసి వాటి నిర్వహణ ను సమర్థవంతంగా సాగిస్తున్నారన్నారు. 2029 ఎన్నికల వరకు వేచి చూసే ఓపిక లేకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా, ప్రజా మద్దతు ఏ పాటిదో వీపీఆర్ దంపతులకు ప్రసన్న, అనిల్ చూపించాలని కోరుకుంటున్నానన్నారు. చదువు రాని సోమిరెడ్డి అంటూ కాకాణి చేసిన వ్యాఖ్యలతో కాకాణి స్థాయి, మానసిక స్థితి ఏమిటో జిల్లా ప్రజలు తెలుసుకున్నారన్నారు. సోమిరెడ్డి స్థాయి తగ్గించి మాట్లాడుతున్నా అనుకుని, తన స్థాయిని కాకాణి దిగజార్చుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పేదల పక్షాన, నమ్మిన పార్టీ కోసం నిలబడే నాయకుడు సోమిరెడ్డి అని అందరికీ తెలుసన్నారు. జడ్పీ ఛైర్మన్‌గా రెండు సార్లు ఎమ్మెల్యే, మంత్రిగా పని చేసిన కాకాణికి "ఎదుటి వారి గురించి ఎలా మాట్లాడాలి" అనే కనీస స్పృహ లేకపోవడం విచారకరం. అన్నారు.

ఏపీపీఎస్సీ నిర్వహణలో జరిగిన అక్రమాల గురించి న్యాయస్థానాలలో విచారణ మొదలు కాగానే వైస్సార్సీపీ కొత్త డ్రామాలు మొదలు పెట్టిందన్నారు. ఏపీపిఎస్సీ నిర్వహణలో నాటి మంత్రులు, సకల శాఖల నిర్వాహక సజ్జల రామకృష్ణా రెడ్డితో సహా కీలక నేతలు జైలుకు వెళ్ళాల్సి వస్తుందని వైసీపీ నేతలు డైవర్షన్ రాజకీయాలు మొదలెట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఒక మంచి పని మొదలెట్టిన ప్రతీసారి బూటకపు ప్రచారంతో వైసీపీ నేతలు చెలరేగిపోతున్నారన్నారు. 2019 ఎన్నికల ముందు, 2014-19 మధ్య కాలంలో వైసీపీ నేతలు అబద్ధపు ప్రచారాలను నమ్ముకున్నారన్నారు. గతంలో పింక్ డైమండ్, కమ్మ కులస్థులకే డీఎస్పీ పదోన్నతులు, వివేకా హత్య, కోడి కత్తి శీను ఘటన....వంటి విష ప్రచారాలతో ప్రజలను మోసం చేశారన్నారు. వైస్సార్సీపీ పార్టీ పుట్టిన నాటి నుండి నేటి వరకు అబద్ధపు ప్రచారాలనే నమ్ముకుందన్నారు. ఆ పార్టీ 11 సీట్లకు పరిమితం అయినా నేతల బుద్ధి మాత్రం మారలేదు.

2024 ఎన్నికల ముందు వరకు వేమిరెడ్డి దంపతుల వయస్సు, వారి డబ్బు, అహంకారం గురించి తెలీదా, పార్టీ మారాకే తెలుసుకున్నావా అని నిలదీశారు. వ్యవసాయం, ఇరిగేషన్ శాఖల గురించి సోమిరెడ్డి ఔపోసన పట్టాగలిగారు తప్ప కాకాణిలా వింత చదువులు చదవలేకపోయారని ఎద్దేవా చేశారు. కల్తీ మద్యం లో డిప్లొమా, డాకుమెంట్స్ ఫోర్జరీలో డిగ్రీ, కోర్టుల్లో డాకుమెంట్స్ ఎలా మాయం చేయాలనే అంశం పై పీజీని కాకాణి లా సోమిరెడ్డి గారు చదవలేకపోయారన్నారు.

వీపీఆర్ దంపతుల ఇంటి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నప్పుడు, పట్టాభిషేకాలు చేస్తున్నప్పుడు వీపీఆర్ దంపతుల అవినీతి అనిల్, ప్రసన్నలకు తెలియలేదా అని నిలదీశారు. విశ్వాసం, పార్టీ మార్పుల గురించి ప్రశ్నించే అర్హత ప్రసన్న కుమార్ రెడ్డి కి లేదు. అవసరానికి పొగడటం, తర్వాత నోటికొచ్చినట్టు తిట్టడం ప్రసన్నకు అలవాటేనన్నారు. అనిల్.... సూటిగా అడుగుతున్నా నీకేం కావాలి ? ఏం ఆశించి వీపీఆర్ దంపతులపై విమర్శలు చేస్తున్నావ్? 15 రోజులుగా గందరగోళం చేస్తున్నావ్ అని ప్రశ్నించారు. వీపీఆర్ భుజాలపై తుపాకి పెట్టి ఎవరిని కాల్చాలని అనుకుంటున్నావ్ అనిల్ ? నీ కోపం ద్వేషం ఎవరిపై? సేవా కార్యక్రమాలపై కూడా బురద చల్లడమేనా? నీ నైజం అని ఎద్దేవా చేశారు. పదే పదే దమ్ము, ధైర్యం, మగతనం గురించి మాట్లాడుతున్న అనిల్......

వీపీఆర్ దమ్ము ఏపాటిదో 2019, 2024 ఎన్నికల్లో చూడలేదా? 2029 ఎన్నికల్లో మరోసారి చూడటానికి సిద్ధంగా ఉండు అని సవాలు విసిరారు. కలిసి ఉన్నప్పుడు, ప్రయోజనాలు కలుగుతున్నపుడు మంచివారుగా, పార్టీ మారాక చెడ్డవారుగా వేమిరెడ్డి దంపతులు మారిపోయారా అనిల్ అని ప్రశ్నించారు. యువనేత నారాలోకేష్ చేతుల మీదుగా కోవూరు పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ త్వరలో జరగనుంది. 1983 నుండి 2009 వరకు కోవూరు తెలుగుదేశం పార్టీ బాధ్యతలు చూసిన నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి కి సాధ్యం కానిది, వీపీఆర్ దంపతులు సుసాధ్యం చేశారని వెల్లడించారు.

# తాలీమే హునర్‌కు అంతర్జాతీయ గుర్తింపు

## ఏపీ వక్ఫ్ బోర్డుకు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం చైర్మన్ అబ్దుల్ అజీజ్ వెల్లడి




నెల్లూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చరిత్రలో మరో అరుదైన ఘనత నమోదైంది. పేద, ప్రతిభావంతమైన ముస్లిం విద్యార్థులకు నాణ్యమైన ఉచిత రెసిడెన్షియల్ విద్యను అందించేందుకు చేపట్టిన ప్రతిష్టాత్మక తాలీమ్-ఎ-హునర్ కార్యక్రమానికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఈ కార్యక్రమాన్ని గుర్తిస్తూ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డును అధికారిక రికార్డ్ హోల్డర్‌గా ప్రకటించింది. మోస్ట్ మెరిటోరియస్ స్టూడెంట్స్ గాట్ ఫ్రీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ (మాస్) విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు పేరును సంస్థ తన అధికారిక రికార్డుల్లో నమోదు చేసి, ఇందుకు సంబంధించిన వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లోనూ ప్రచురించింది. ఈ సందర్భంగా ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, వక్ఫ్ బోర్డు విద్యా రంగంలో చేపట్టిన తాలీమ్-ఎ-హునర్ కార్యక్రమానికి అంతర్జాతీయ గుర్తింపు రావడం ఎంతో గర్వకారణం అన్నారు. ఆర్థిక పరిస్థితి కారణంగా ప్రతిభావంతులైన విద్యార్థుల కలలు ఆగిపోకూడదనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఇప్పుడు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఏపీ వక్ఫ్ బోర్డు అధికారిక రికార్డ్ హోల్డర్‌గా స్థానం సంపాదించడం మా కృషికి లభించిన గొప్ప గుర్తింపు అని తెలిపారు. ఈ విజయం కేవలం వక్ఫ్ బోర్డుదే కాదు. తాలీమ్-ఎ-హునర్ ద్వారా కొత్త భవిష్యత్తును నిర్మించుకుంటున్న ప్రతి విద్యార్థిదీ అన్నారు. ఈ గుర్తింపు మాపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేపట్టి పేద, ప్రతిభావంతమైన విద్యార్థులకు అండగా నిలుస్తాం" అని అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి నారా లోకేశ్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ప్రోత్సాహం, సహకారంతో వక్ఫ్ బోర్డు విద్యా సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఆయన తెలిపారు. ఈ అంతర్జాతీయ గుర్తింపు సాధనలో కృషి చేసిన వక్ఫ్ బోర్డు సభ్యులు, అధికారులు, సిబ్బంది, పరీక్షల నిర్వహణలో భాగస్వాములైన అధికారులు, విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అభినందనలు తెలిపారు.





బుజబుజ నెల్లూరు రావూస్ కాలేజీలో జరిగిన' కార్యక్రమంలో పాల్గొన్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సావధానంగా సమాధానాలు ఇచ్చారు.



మూడేళ్ల క్రితం సీఎం చంద్రబాబును అక్రమంగా జైలుకు పంపిన దుర్దినాన్ని, తరువాత నిలకడ మీద తేలిన నిజాన్ని గుర్తు చేస్తూ కొవ్వొత్తులు వెలిగించి ఆ వెలుగులో అధినేత విజయ చిహ్నాన్ని ప్రదర్శిస్తున్న డాక్టర్ జెడ్ శివ ప్రసాద్

# అర్హులందరికీ పారదర్శకంగా పెన్షన్లు : పనబాక



తిరుపతి (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని క్లస్టర్--1, వార్డులు 3 4కు సంబంధించిన కొరమేనుగుంట సచివాలయంలో ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ పనబాక లక్ష్మి పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, అవసరమైన తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందేలా దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి, అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డా. పనబాక లక్ష్మి మాట్లాడుతూ "ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ కుమారమ్మ, క్లస్టర్--1 ఇంచార్జ్ కృష్ణ యాదవ్, పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ యశ్వంత్ రెడ్డి, పార్లమెంట్ ఆఫీస్ సెక్రటరీ చెంగయ్య, పార్లమెంట్ సెక్రటరీ రేవతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తిరుమలలో అన్నదాన సేవలు అమోఘం

### టీటీడీ పాలకమండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ

తిరుమల (చైతన్యరథం): టీటీడీ పాలకమండలి సభ్యులు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తిరుమలలోని శ్రీ వేంగమాంబ అన్నదాన సత్రంలో జరుగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భక్తులతో కలిసి పంక్తిలో కూర్చుని స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. స్వయంగా రుచి చూసి, అక్కడి భక్తులను అడిగి నాణ్యత, శుభ్రత గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ టీటీడీ ఆధ్వర్యంలో రోజూ లక్షల మంది భక్తులకు అందుతున్న నిత్య అన్నదానం అద్భుతమైన సేవ అన్నారు. అన్నప్రసాదం రుచి, నాణ్యత, పరిశుభ్రత విషయంలో ఎక్కడా రాజీ లేకుండా టీటీడీ పనిచేస్తోందన్నారు. భక్తుల సౌకర్యాల విషయంలో టీటీడీ ఎప్పటికప్పుడు మరిన్ని మెరుగైన ఏర్పాట్లు చేస్తోందన్నారు. క్యూలైన్లలో మంచినీరు, చలివేంద్రాలు, వైద్య సేవలు, ఉచిత బస్సులు, లడ్డూ ప్రసాదం, తలనీలాల కేంద్రాలు, అన్నదానం ఇలా అన్నీ అత్యుత్తమంగా ఉన్నాయన్నారు. పాలకమండలి సభ్యుడిగా భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తా. కూటమి ప్రభుత్వ హయాంలో తిరుమలలో సామాన్య భక్తుడికి స్వామివారి దర్శనం సులభతరం అయింది అని జ్యోతుల నెహ్రూ అన్నారు.



## పదవుల్లేక, పిచ్చెక్కిన వైసీపీ నేతలు అనిల్, ప్రసన్న, కాకాణి

# ప్రజాసేవకుడు వీపీఆర్‌పై కారుకూతలు కూస్తున్నారు...!



కోవూరు (చైతన్యరథం): తన భర్త నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి (వీపీఆర్)పైనా తనపైనా వైసీపీ నేతలు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌లు చేస్తున్న కక్షపూరిత ఆరోపణలపై కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆధారాలతో సహా వైసీపీ నేతల మోసాలను, అక్రమాలను ఎండగట్టారు. అమరావతిలో ఇటీవల జరిగిన టీడీపీ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్‌లో సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ గారు ఇచ్చిన సూచనల మేరకే, ప్రజలకు వాస్తవాలను వివరించేందుకు మీడియా ముందుకు వచ్చానని స్పష్టం చేశారు.

### అనిల్ దయనీయమైన గతం ఇదే

అనిల్ కుమార్ యాదవ్ విశ్వాసఘాతుక రాజకీయాలకు చిరునామా అని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ధ్వజమెత్తారు. 2019 ఎన్నికల ఫలితాల రోజు సాయంత్రం అనిల్ తన చిన్నాన్న రూప్ కుమార్‌ను వెంటబెట్టుకుని వచ్చి, 'మీరే శివపార్వతులు.. ఎన్నికల్లో ఓడిపోతే రోడ్డున పడతాను, నా దగ్గర రూపాయి లేదు' అని వేడుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ఆ నాడు దయతో ఆదుకున్న వీపీఆర్‌పైనే ఈనాడు నోరు పారేసుకోవడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. మంత్రి పదవి ఊడిపోయాక అనిల్‌కు మైండ్ పనిచేయడం లేదని, 2024 ఎన్నికల్లో నెల్లూరు ప్రజలు తన్ని తరిమేస్తే నర్సారావుపేటకు, అక్కడ కూడా తరిమేస్తే చెన్నైకి పారిపోయాడని ఎద్దేవా చేశారు. వీపీఆర్‌కు దందాల అవసరం లేదన్నారు. మైనింగ్ దొంగలు వైసీపీ నేతలేనన్నారు. వీపీఆర్ కి దేశవ్యాప్తంగా రూ.50 వేల కోట్ల విలువైన అధికారిక మైనింగ్ కాంట్రాక్టులు ఉన్నాయని, ఇంకా 35 ఏళ్లకు సరిపడా వ్యాపారాలు చేతుల్లో ఉన్నాయని చెప్పారు. సంపాదించిన తర్వాత ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చిన వీపీఆర్‌కు ఎలాంటి దందాలు చేయాల్సిన అవసరం లేదన్నారు. నెల్లూరు యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతోనే 2024లో క్వార్ట్జ్ పరిశ్రమ దిశగా అడుగులు వేశామని, అయితే రాజకీయ రాద్ధాంతం ఇష్టం లేక 2025లోనే అధికారికంగా ఆ భాగస్వామ్యం నుంచి బయటకు వచ్చేశామని వివరించారు. ఈ రోజుకూ క్వార్ట్జ్ మైనింగ్ పేరిట అనిల్ యాదవ్ ఎవరెవరి దగ్గర ఎంతెంత దోచుకున్నాడో 76 మంది బాధితుల జాబితా తన వద్ద ఉందన్నారు. ఇంకా ఎంతో మంది నష్టపోయారని చెప్పారు.

### మైనారిటీలకు అండగా నిలిచింది మేమే

మైనారిటీల గురించి మాట్లాడే అర్హత అనిల్‌కు లేదన్నారు. మైనారిటీ నాయకుడు అజీజ్ మేయర్ కావడానికి వీపీఆర్ సహాయం చేశారని తెలిపారు. ఖలీల్ అనే మైనారిటీ నేత డిప్యూటీ మేయర్ పదవిని తీసేసి, ఇప్పుడు తన కారు డోర్లు తీయడానికి పరిమితం చేసిన నీచ చరిత్ర అనిల్‌ది అని మండిపడ్డారు. మైనారిటీల సంక్షేమం కోసం మంత్రి నారాయణ రూ.30 కోట్లు ఇస్తే, వీపీఆర్ రూ.14 కోట్లు అధికారికంగా ఇచ్చారని, వారి పిల్లల చదువుల కోసం రూ.20 కోట్లతో పాఠశాల నిర్మిస్తున్నామని వివరించారు.

### ప్రసన్న అక్రమ మైనింగ్‌పై విజిలెన్స్ విచారణ

కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి తలమంచి, పంచేడు, రాజుపాళెం ప్రాంతాల్లో చేసిన ఇల్లీగల్ మైనింగ్‌పై ఇంటెలిజెన్స్ ఐజీ నివేదికలు సిద్ధంగా ఉన్నాయని, త్వరలోనే ఆయన అక్రమాల జాతకం బయటపడుతుందని హెచ్చరించారు. ఓ కాంట్రాక్టరును ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చిన ఘనత ప్రసన్నదని, రూ.85 లక్షల బ్యాంకు స్కామ్ వెనుక ఉన్న మస్తానయ్య వ్యవహారం త్వరలోనే తేలుతుందన్నారు. ప్రస్తుతం కోవూరులో ఎలాంటి అవినీతికి తావులేదని, కలెక్టర్ సూచనల మేరకే నిబంధనల ప్రకారం పోతిరెడ్డిపాళెంలో ఇసుక అందుబాటులోకి తెచ్చామని స్పష్టం చేశారు. వైసీపీ నేతల అసత్య ప్రచారాలకు, కుట్రలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే కోలుకోలేని దెబ్బతీస్తారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హెచ్చరించారు.

# నాన్నే ఆదర్శం.. ప్రజాసేవే పరమార్థం!

### మంత్రి డాక్టర్ నారాయణ కుమార్తె షరణి స్పష్టీకరణ



నెల్లూరు (చైతన్యరథం): పేదరికం కష్టాలను స్వయంగా అనుభవించిన తన తండ్రి మంత్రి నారాయణ పేదల పక్షాన నిలిచే నాయకుడిగా ముందుకు సాగుతున్నారని ఆయన కుమార్తె పొంగూరు షరణి అన్నారు. సిటీ నియోజకవర్గంలోని వీధి వ్యాపారులు, వికలాంగులు, అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు అండగా నిలుస్తూ తమ కుటుంబం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోందన్నారు. గోమతి నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో 92 మంది పేద వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు, 12 మంది వికలాంగులకు ట్రైసైకిళ్లు, 40 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పొంగూరు షరణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి నారాయణ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా షరణి మాట్లాడుతూ తన తండ్రి నారాయణ నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగారని, పేదల కష్టాలను స్వయంగా అనుభవించారని చెప్పారు. ఎన్నికల ప్రచార సమయంలో వీధి వ్యాపారుల సమస్యలను దగ్గరగా చూశారని, తోపుడు బండ్లకు అద్దె చెల్లించలేక వారు పడుతున్న ఇబ్బందులను గుర్తించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పేద వీధి వ్యాపారులకు ఉచితంగా తోపుడు బండ్లు అందిస్తానని నాన్న మాట ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ విడతల వారీగా ఇప్పటివరకు 865 తోపుడు బండ్లను పంపిణీ చేశామని తెలిపారు. వికలాంగులకు ఇప్పటివరకు 25 ట్రైసైకిళ్లను అందించామని, పేదల వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అండగా నిలుస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 529 మందికి రూ.4.88 కోట్ల సీఎంఆర్ఎఫ్ సాయం అందించామని వెల్లడించారు. సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట సంజీవనిలా పనిచేస్తోందని షరణి అన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారు సహాయం కోరినప్పుడు మానవతా దృక్పథంతో సీఎంఆర్ఎఫ్ మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు.

### పేద పిల్లల చదువుపై ప్రత్యేక దృష్టి

పేద పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా యువనేత నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా విద్యారంగంలో కూడా తన తండ్రి నారాయణ ప్రత్యేక దృష్టి పెట్టారని షరణి తెలిపారు. నెల్లూరులోని వీఆర్సీ స్కూల్ తరహాలో మరో 15 ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరిస్తున్నారని వెల్లడించారు. నిరుపేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించాలన్నదే నాన్న లక్ష్యమన్నారు. పేద విద్యార్థుల కోసం ఒలింపియాడ్, ఐఐటీ ఫౌండేషన్ కోర్సులను కూడా ప్రారంభించారని తెలిపారు. ఆధునీకరించిన ఆర్ఎస్ఆర్, డీఎస్ఆర్ పాఠశాలలను ఈ నెల 16న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించనున్నారని తెలిపారు. తన తండ్రి చేపట్టిన విద్యాయజ్ఞంలో తాను కూడా భాగస్వామి కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నెల్లూరు నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని చెప్పారు. నమ్మిన ప్రతి ఒక్కరికీ తమ కుటుంబం అండగా నిలుస్తుందన్నారు. నాన్నగారికి అండగా నిలిచి అత్యధిక మెజారిటీ ఇచ్చిన సిటీ ప్రజల రుణాన్ని సేవా కార్యక్రమాల ద్వారా తీర్చుకుంటామని షరణి అన్నారు.

### అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో

డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ నెల్లూరు సిటీలో మంత్రి నారాయణ అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. రాజకీయ నాయకుడంటే ఎలా ఉండాలో చూపించేలా రోల్‌మోడల్‌గా నిలుస్తున్నారని కొనియాడారు. పేదల పక్షపాతిగా ఆయన మన్ననలు పొందుతున్నారని, సొంత నిధులతో పాటు స్నేహితుల సహకారాన్ని కూడా సమీకరించి నగర రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో అపార అనుభవమున్న కుమార్తె షరణిని కూడా ఈ విద్యాయజ్ఞంలో భాగస్వామిని చేయడం అభినందనీయమన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణం స్పందించే కుటుంబంగా మంత్రి నారాయణ కుటుంబం నిలుస్తోందని అన్నారు.

ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు మామిడాల మధు, కార్పొరేటర్లు కర్తం ప్రతాప్‌రెడ్డి, కరీముల్లా, మాజీ జెడ్పీటీసీ విజేతారెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ క్లస్టర్ ఇన్‌చార్జిలు, అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నిజం గెలిచింది... నీతి నిలిచింది

## ఎన్ఆర్ఐ టీడీపీ నేతల ఉద్ఘాటన... టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పిలుపు మేరకు చంద్రబాబుకు సంఘీభావంగా కొవ్వొత్తుల ప్రదర్శన

**వాషింగ్టన్ (అమెరికా):** అప్రజాస్వామిక, కక్షపూరిత పాలనకు నిదర్శనంగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టు జరిగి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా అమెరికా రాజధాని ప్రాంతంలో ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పిలుపు మేరకు "నిజం గెలిచింది" పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని మాగులూరి భానుప్రకాష్ సమన్వయపరిచారు. తొలుత ఎన్ఆర్ఐ ప్రతినిధులు, తెలుగు అభిమానులు నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబునాయుడికి సంఘీభావంగా కొవ్వొత్తులు వెలిగించి నాటి వైసీపీ ప్రభుత్వ దుశ్చర్యలను, కక్ష సాధింపు ధోరణిని తీవ్రంగా ఖండించారు. పలువురు ఎన్ఆర్ఐ నాయకులు మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి ఆధారాలు లేకుండా అర్ధరాత్రి వేళ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో నిర్బంధించినా, ఆయన పోరాట స్ఫూర్తిని,


అమెరికా రాజధాని ప్రాంతంలో...

ప్రజాస్వామ్యంపై ఉన్న విశ్వాసాన్ని చెరిపివేయలేక పోయారని గుర్తు చేశారు. ఆ క్లిష్ట సమయంలో "నిజం గెలవాలి" అంటూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాస తెలుగు జాతి మొత్తం ఆయనకు బాసటగా నిలిచిందని పేర్కొన్నారు. నాటి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు జనసేనాని పవన్‌కళ్యాణ్, బీజేపీ అధిష్ఠానం కలిసి వచ్చి రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాయన్నారు. ఈ కూటమి




ఐక్యత ఇలాగే కొనసాగి, సమర్థవంతమైన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖాభివృద్ధి సాధించాలని ప్రవాసాంధ్రులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎన్ఆర్ఐ తెలుగు ప్రముఖులు, టీడీపీ అభిమానులు పాల్గొన్నారు.




## ఎన్ఆర్ఐ టీడీపీ యూకే ఆధ్వర్యంలో...

**లండన్:** గత ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై అక్రమంగా కేసు బనాయించి అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఎన్ఆర్ఐ టీడీపీ యూకే ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు ఏ తప్పూ చేయకపోయినా అధికార బలంతో కనీసం ముందస్తు నోటీసులు కూడా ఇవ్వకుండా అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో ఉంచి తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని నాయకులు మండిపడ్డారు. మూడేళ్ల క్రితం సెప్టెంబరు 9న జరిగిన ఆ అక్రమ అరెస్టును గుర్తు చేసుకుంటూ ఆ రోజును తెలుగు ప్రజలందరూ 'చీకటి రోజు'గా అభివర్ణించారని ఎన్ఆర్ఐ టీడీపీ ప్రతినిధులు పేర్కొన్నారు. న్యాయస్థానాలు సైతం ఆయన నిరపరాధి అని స్పష్టం చేయడంతో కుట్రలు ఓడాయని... చంద్రబాబు కడిగిన ముత్యంలా




బయటకు వచ్చారని, చివరికి 'నిజమే గెలిచిందని' ఏపీఎన్ఆర్‌టీ యూకే కో–ఆర్డినేటర్ లింగా రవితేజ అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత, స్వరాంధ్ర రూపకర్త అయిన చంద్రబాబుపై కక్ష సాధింపు చర్యలు చెల్లవని స్పష్టం చేశారు. "వర్ధిల్లాలి చంద్రబాబు నాయకత్వం", "నిజం గెలిచింది" అంటూ ప్రతినిధులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టీడీపీ యూకే సభ్యులు, పలువురు తెలుగు ప్రముఖులు పాల్గొన్నారు.



## సౌదీ అరేబియాలోని రియాద్‌లో...

**రియాద్:** మూడేళ్ల క్రితం సెప్టెంబరు 9న టీడీపీ అధినేత చంద్రబాబుని అరెస్టు చేసి 53 రోజులు జైలులో నిర్బంధించిన చీకటి సందర్భానికి నిరసనగా సౌదీ అరేబియాలోని ఆ పార్టీ శ్రేణులు 'నిజం గెలిచింది... నీతి నిలిచింది' అనే కార్యక్రమాన్ని నిర్వహించాయి. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ పిలుపు మేరకు బుధవారం రాత్రి రియాద్ నగరంలో టీడీపీ నేతలు జానీ బాషా, రాజశేఖర్ ఆధ్వర్యంలో 53 కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు చంద్రబాబు అరెస్టు ఏపీ చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా మిగిలిందని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో నాయకులు చెన్నుపాటి నరేశ్, గుత్తా వెంకటరావు, సత్యశ్రీనివాస్, ముజ్జమ్మీల్ షేక్, పోకూరి ఆనంద్ పాల్గొన్నారు.







## టెక్సాస్ వర్సిటీకి ప్రవాసాంధ్రుల భారీ విరాళం

**వాషింగ్టన్:** అమెరికాలో స్థిరపడిన తెలుగు మూలాలున్న భారత సంతతి దంపతులు తమ దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. ప్రముఖ విద్యావేత్త, పారిశ్రామికవేత్త వికాస్ సిన్హా, ఆయన సతీమణి అనురాధ టెక్సాస్‌లోని 'యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సాస్' (UNT)కు ఏకంగా 20 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.190 కోట్లు) భారీ విరాళం అందజేశారు. వర్సిటీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), అడ్వాన్స్‌డ్ అనలిటిక్స్ కాలేజీలో విద్యా బోధన, పరిశోధనలను విస్తరించేందుకు ఈ నిధులను వినియోగిస్తామని విశ్వవిద్యాలయ ప్రతినిధులు వెల్లడించారు. దంపతుల దాతృత్వానికి గౌరవార్థంగా ఆ కళాశాలకు "అనురాధ –వికాస్‌సిన్హా కాలేజ్" అని పేరు పెట్టినట్టు వర్సిటీ ఒక ప్రకటనలో తెలిపింది. వికాస్ సిన్హా హైదరాబాద్ ఉప్పల్‌లోని కేంద్రీయ విద్యాలయంలో ప్రాథమిక విద్యను పూర్తి చేశారు. 1984–1988 మధ్య కాలంలో తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ నుంచి ఇంజినీరింగ్ పూర్తి చేసి పట్టా పొందారు. అనంతరం ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి మాస్టర్స్, UNT నుంచి డేటా సైన్స్ విభాగంలో పీహెచ్‌డీ పట్టా సాధించారు. ఐటీ రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న వికాస్ సిన్హా ప్రస్తుతం ప్రముఖ 'బ్రాడ్‌కామ్' (Broadcom) కంపెనీలో మెయిన్‌ఫ్రేమ్ సాఫ్ట్‌వేర్ విభాగానికి వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. యూఎన్‌టీ కాలేజీలో ఇన్ఫర్మేషన్ లీడర్‌షిప్ బోర్డులోనూ సేవలందిస్తున్నారు. తమ జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవడానికి విద్యే మార్గం చూపిందని, అదే అవకాశాలను ఇతరులకు అందించాలనే లక్ష్యంతోనే వర్సిటీకి విరాళం అందించామని సిన్హా దంపతులు తెలిపారు.

# ప్రధాని మోదీతో ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్ భేటీ

## ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, యువత, మహిళా సాధికారత తదితర అంశాలపై చర్చ



భారత పర్యటనలో ఉన్న షియా ఇస్మాయిలీ ముస్లింల 50వ ఆధ్యాత్మిక నాయకుడు (ఇమామ్), ఆగా ఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ ఏకేడీఎన్ చైర్మన్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ఎ ఇవాళ ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, యువత, మహిళా సాధికారత వంటి కీలక రంగాలలో ఏకేడీఎన్‌తో ఉన్న సుదీర్ఘ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఇరువురు నాయకులు విస్తృతంగా చర్చించారు.

ఈ సమావేశం అనంతరం ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదిక ద్వారా స్పందిస్తూ... 'హిజ్ హైనెస్ ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్ ఏని కలవడం చాలా సంతోషంగా ఉంది. ఆయన తండ్రి, దివంగత ఆగా ఖాన్ అభివృద్ధి రంగంలో చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నాం. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, మహిళా, యువజన సాధికారత వంటి రంగాల్లో ఏకేడీఎన్‌తో మన భాగస్వామ్యాన్ని పెంచుకునే మార్గాలపై చర్చించాం' అని పేర్కొన్నారు.

**ప్రిన్స్ రహీమ్ పర్యటన విశేషాలు**

**తొలి అధికారిక పర్యటన:** ఇస్మాయిలీ సమాజం 50వ ఇమామ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రిన్స్ రహీమ్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి.

**ముఖ్య నేతలతో భేటీ:** ఈ పర్యటనలో భాగంగా ఆయన ఉపరాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌లతో ఇప్పటికే సమావేశమయ్యారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, హోంమంత్రి అమిత్ షాలను కూడా కలవనున్నారు. పలు నగరాల్లో పర్యటన: సెప్టెంబర్ 15 వరకు సాగే ఈ వారపు రోజుల పర్యటనలో భాగంగా ఆయన ఢిల్లీతో పాటు అహ్మదాబాద్, ముంబై, హైదరాబాద్ నగరాలను సందర్శించనున్నారు. అక్కడ ఆఖణచీ ఆధ్వర్యంలో నడుస్తున్న పలు సామాజిక, వారసత్వ, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రిన్స్ రహీమ్ పరిశీలిస్తారు. భారత ప్రభుత్వం, ఆగా ఖాన్ ఫౌండేషన్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న సంబంధాలను ఈ పర్యటన మరింత ముందుకు తీసుకెళ్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎంఈఏ తెలిపింది.



# ఎర్రకోట వద్ద పేలుడు ఆత్మాహుతి ఉగ్రదాడే!

## గతేడాది సంఘటనపై తాజాగా తేల్చిన ఎన్ఐఏ

ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో గతేడాది నవంబర్ 10న జరిగిన పేలుడు, ఆత్మాహుతి ఉగ్రదాడేనని జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) తేల్చింది. ప్రధాన నిందితుడు ఉమర్ ఉన్‌నబీ ఐ20 కారులో కూర్చుని లోపలి నుంచే ఐఈడీ బాంబును పేల్చినట్టు ఢిల్లీలోని ప్రత్యేక ఎన్ఐఏ కోర్టులో దాఖలు చేసిన 7,500 పేజీల చార్జిషీటులో పేర్కొంది. నాటి ఉగ్రదాడిలో 15 మంది ప్రాణాలు కోల్పోవడం తెలిసిందే. వృత్తిరీత్యా వైద్యుడైన నబీ ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ వర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేశాడు. పేలుడు జరిగిన ప్రదేశం నుంచి సేకరించిన నమూనాలకు డీఎన్ ఏ పరీక్ష నిర్వహించగా, ఆ సమయంలో నబీ కారులోనే ఉన్నాడని నిర్ధారణ అయిందని ఎన్ఐఏ పేర్కొంది. దాడి కోసం రెండేళ్ల ముందుగానే 2023 నుంచే ఎర్రకోట పరిసరాల్లో రెక్కీ నిర్వహించినట్లు తెలిపింది. అల్‌ఖైదా అనుబంధ విభాగమైన 'అన్సార్ గజ్వత్ ఉల్ హింద్' మాడ్యూల్‌ను పునరుద్ధరించడంతోపాటు.. ఈ మాడ్యూల్‌కు అతడే కీలక సూత్రధారిగా వ్యవహరించాడని ఎన్ఐఏ తెలిపింది.

# వందేమాతర గీతంపై మళ్లీ దుమారం

## అధికారిక వేడుకల్లో రెండు చరణాలే పాడాలని కర్ణాటక ప్రభుత్వం ఉత్తర్వులు



జాతీయ గేయం 'వందేమాతరం'పై దేశవ్యాప్తంగా కొనసాగుతున్న రాజకీయ వివాదం మరింత ముదిరే సూచనలు కనిపిస్తున్నాయి. వందేమాతర గేయానికి సంబంధించి కర్ణాటక ప్రభుత్వం తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలు, అధికారిక వేడుకల్లో 'వందేమాతరం' తొలి రెండు చరణాలను మాత్రమే పాడాలని ఆదేశించింది. ఈ నిర్ణయం కారణంగా దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేగే అవకాశం కనిపిస్తోంది. కాంగ్రెస్ నిర్ణయానికి అనుగుణంగా కేవలం తొలి రెండు చరణాలనే పాడుతామని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ గతంలోనే స్పష్టం చేశారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు జారీ చేయడంతో ఈ అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. వందేమాతరం గేయాన్ని పూర్తిగా పాడాలని కేంద్రం ఇటీవలే ఆదేశాలు జారీ చేసింది. 'వందేమాతరం' గేయానికి 'జనగణమన'తో సమాన గౌరవం కల్పించింది. ఇటీవల అధికారిక కార్యక్రమాల్లో పూర్తి 'వందేమాతరం' పాడటంపై కేంద్రం దృష్టి పెట్టింది. బీజేపీ నిర్ణయాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. ఎప్పటిలా వందేమాతరం తొలి రెండు చరణాలనే పాడాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇటీవల నిర్ణయించింది. 1937లో కాంగ్రెస్ నిర్ణయం ప్రకారం జాతీయ కార్యక్రమాల్లో తొలి రెండు చరణాలను మాత్రమే పాడాలని నిర్ణయించారు. వందేమాతరంలోని కొన్ని చరణాల్లో హిందూ దేవతలకు సంబంధించిన ప్రస్తావనలు ఉండటం, వాటిపై ముస్లిం వర్గాల్లో అభ్యంతరాలు వ్యక్తం కావడం వంటి కారణాలతో తొలి రెండు చరణాలనే కాంగ్రెస్ ఆలపిస్తోంది.

# భారతీయ జనతాపార్టీకి విరాళాల వరద

ఈ ఏడాది జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల సమయంలో బీజేపీ తన కేంద్ర ప్రధాన కార్యాలయంలోనే దాదాపు రూ.1473 కోట్లు విరాళాలు అందుకుంది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి తన కేంద్ర, రాష్ట్రాల కార్యాలయాల ద్వారా రూ.207 కోట్లు మాత్రమే వచ్చాయి. కేంద్ర ఎన్నికల సంఘానికి ఈ రెండు పార్టీలు సమర్పించిన వ్యయ నివేదికల ప్రకారం వివరాలిలా ఉన్నాయి. దీన్నిబట్టి కాంగ్రెస్ కంటే బీజేపీకి ఏడు రెట్లు ఎక్కువ నిధులు వచ్చాయి. తమిళనాడు, కేరళం, పుదుచ్చేరి, పశ్చిమబెంగాల్, అసోం రాష్ట్రాలకు సంబంధించిన వ్యయ నివేదికను కాంగ్రెస్ ఇదివరకే ఈసీకి సమర్పించింది. ఈ ఎన్నికల సమయంలో మార్చి 15 నుంచి మే 6 వరకు కాంగ్రెస్‌కు రూ.207.17 కోట్లు విరాళాలు రాగా, 248.55 కోట్లు ఖర్చు చేసినట్టు వెల్లడించింది. ఈసీకి బీజేపీ సమర్పించిన వ్యయ వివరాల ప్రకారం.. ఈ సమయంలో ఆ పార్టీకి కేంద్ర కార్యాలయంలోనే రూ.1472.8 కోట్లు విరాళాలు అందాయి. అయితే అసోం, పుదుచ్చేరి, తమిళనాడుకు సంబంధించి బీజేపీ వ్యయ నివేదికలు మాత్రమే బహిర్గతం చేసింది. కేరళం, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల వ్యయ నివేదికలు(రశీదులు) ఇంకా బహిర్గతం చేయలేదు. దీంతో ఆ పార్టీ సమగ్ర ఆదాయం ఇంకా ఎక్కువగా ఉండే అవకాశముంది. మార్చి 15న బీజేపీ ఖాతాలో రూ.6722 కోట్లు ఉండగా, మే 6 నాటికి రూ.7627 కోట్లు ఉన్నాయి. అంటే.. ఎన్నికల సమయంలో బీజేపీకి నిధులు రూ.904 కోట్లు పెరిగాయి. మరోవైపు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నిధులు తగ్గాయి. ఎన్నికల ఆరంభంలో నగదు, బ్యాంకు ఖాతాల్లో కలిపి రూ.169 కోట్లు ఉండగా, ఎన్నికలు పూర్తయ్యేసరికి రూ.103 కోట్లు నిల్వ ఉన్నాయి. ఈ సమయంలో కాంగ్రెస్ నిధులు రూ.65 కోట్లు తగ్గాయి.

# బ్రిక్స్ సదస్సుకు ముందే

## భారత్, రష్యా అధినేతల మధ్య కీలక చర్చలు

బ్రిక్స్ సదస్సుకు ముందు భారత్, రష్యా అధినేతల మధ్య కీలక చర్చలు జరగబోతున్నాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ పర్యటనకు ముందే, ఇరు దేశాలు 105 విమానాల భారీ ఒప్పందంపై చర్చలు ప్రారంభించాయి. రక్షణ, పౌర విమానయాన రంగాల్లో సహకారాన్ని పెంచే దిశగా ఈ డీల్‌ను కీలకంగా భావిస్తున్నారు. భారత్‌లో ప్రాంతీయ విమానయానాన్ని విస్తరించేందుకు రష్యా 105 పౌర విమానాలను సరఫరా చేసే ప్రతిపాదనపై చర్చలు జరుగుతున్నాయి. ఇందులో ప్రధానంగా ఐఎల్-114-300 టర్బోప్రాప్ విమానాలు ఉండే అవకాశం ఉంది. ఈ విమానాలు చిన్న, మధ్యస్థ నగరాలను కలిపే ఉడాన్ వంటి ప్రాంతీయ కనెక్టివిటీ పథకాల కోసం అనువుగా ఉంటాయని రష్యా చెబుతోంది. రష్యా కేవలం విమానాలను విక్రయించడం మాత్రమే కాదు, భారత్‌లోనే తయారీ, మెయింటెనెన్స్, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ అంశాలను కూడా ప్రతిపాదించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పుతిన్ మధ్య శుక్రవారం ద్వైపాక్షిక సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో విమానాల ఒప్పందంతో పాటు ఎస్-400, ఎస్‌యు-57 స్టెల్త్ ఫైటర్ జెట్‌లు, బ్రహ్మోస్ అప్‌గ్రేడ్‌లు, అణుశక్తి సహకారం వంటి కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ముఖ్యంగా రష్యా భారత్‌కు ఎస్‌యు-57 జెట్‌లను విక్రయించడమే కాకుండా, సాంకేతిక పరిజ్ఞానం బదిలీకి కూడా సిద్ధంగా ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. రక్షణ రంగంతో పాటు వాణిజ్య సంబంధాలను కూడా విస్తరించాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. 2030 నాటికి భారత్, రష్యా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 100 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా నిర్ణయించారు.



# గెలిపిస్తే 5 వేల డాలర్ల చొప్పున ఇస్తా



❑ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

అమెరికా: అమెరికాలో త్వరలో మిడ్‌టర్మ్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో గెలిచి తీరాలని పట్టుదలతో ఉన్న అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ తాజా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈసారి చట్టసభల్లో తమకు మెజారిటీ దక్కేలా చేస్తే వయోజనులైన అమెరికన్లకు ఒక్కొక్కరికీ 5 వేల డాలర్ల చొప్పున ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ చెల్లింపులకు ట్రంప్ డివిడెండ్ అని కూడా ఆయన పేరుపెట్టారు. 'డివిడెండ్' ఇచ్చేందుకు అధ్యక్షుడు ట్రంప్ ఓ షరతు కూడా విధించారు. ఈ డబ్బును అమెరికాలో మాత్రమే ఖర్చు పెట్టాలని స్పష్టం చేశారు. 'ఈ డబ్బును మీరు కెనడాలో ఖర్చు పెట్టకూడదు. చైనా, జర్మనీ పర్యటనలకు వెళ్లి ఖర్చు చేయకూడదు. అమెరికాలోనే ఈ డబ్బును వినియోగించాలి' అని అన్నారు. ఓటింగ్ సరళిని ప్రభావితం చేసేలా ట్రంప్ ఇలా బహిరంగంగా ఓటర్లకు డబ్బు ఆశ చూపించడం అమెరికాలో కలకలానికి దారి తీసింది. అసలు ఇది ఆచరణ సాధ్యమేనా? ఇలాంటి హామీలు ఇవ్వడం చట్టాన్ని ఉల్లంఘించడం కాదా? అనే చర్చ మొదలైంది. అమెరికాలో ప్రస్తుతం వయోజనులైన పౌరుల సంఖ్య దాదాపు 27 కోట్లు. ట్రంప్ హామీ ప్రకారం వీరందరికీ డబ్బులు చెల్లించాలంటే ఖజానాపై 1.3 ట్రిలియన్ డాలర్ల భారం పడుతుంది. అసలు ఇంత డబ్బును సమకూర్చుకోవడం ప్రభుత్వానికి ఎలా సాధ్యం అవుతుందని కొందరు ప్రశ్నిస్తున్నారు. ట్రంప్ డివిడెండ్ అమెరికాలోనే ఖర్చు అయ్యేలా పర్యవేక్షణ సాధ్యం అవుతుందా? అని మరికొందరు ప్రశ్నించారు. సాధారణంగా నిధుల విడుదలకు అమెరికా చట్టసభల అనుమతి తప్పనిసరి. కానీ కాంగ్రెస్ అనుమతి తీసుకుంటారా? లేదా? అనే విషయంలో ట్రంప్ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఇక ఈ వ్యాఖ్యల చట్టబద్ధతపై కొందరు రాజ్యాంగ నిపుణులు కూడా స్పందించారు. ఓటర్లను డబ్బులతో ప్రభావితం చేయడం ఫెడరల్ చట్టాలను ఉల్లంఘించడమేనని అన్నారు. అయితే అమెరికా రాజ్యాంగంలోని భావప్రకటనా హక్కు ట్రంప్‌నకు రక్షణగా ఉంటుందని అన్నారు. ఇక ప్రతిపక్షం మాత్రం ట్రంప్ మాటలను డొల్ల హామీగా కొట్టిపారేసింది. అయితే, కొవిడ్ సమయంలో జార్జియా రాష్ట్రంలో డెమోక్రటిక్ నేతలు కూడా దాదాపు ఇలాంటి హామీనే ఇచ్చారు. రాష్ట్ర చట్టసభల్లో తమకు మెజారిటీ కట్టబెడితే పౌరులు ఒక్కొక్కరికీ 2 వేల డాలర్ల చొప్పున కొవిడ్ సాయం అందిస్తామని అన్నారు.

# ఇరాన్‌తో యుద్ధం ముగిసేది అప్పుడే: ట్రంప్



అమెరికా: ఇరాన్‌తో యుద్ధం ముగింపుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. నవంబరులో జరగబోయే మిడ్‌టర్మ్ ఎన్నికల తర్వాత ఇరాన్ యుద్ధం ముగించే అవకాశం ఉందని చెప్పారు. బుధవారం ట్రంప్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 'ఎన్నికలు ముగిసిన వెంటనే యుద్ధం ఆగే అవకాశం ఉందని అనుకుంటున్నాను. ఎందు కంటే.. ఇరాన్ ఎక్కువ రోజులు యుద్ధంలో కొనసాగే అవకాశం లేదు. ఎన్నికలను ప్రభావితం చేయడానికి టెహ్రాన్ చాలా గట్టిగా ప్రయ త్నిస్తోంది' అని అన్నారు. కాగా, ఇరాన్‌తో యుద్ధం దీర్ఘకాలికంగా కొనసాగితే రాజకీయంగా తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందని ట్రంప్ టాప్ అడ్వైజర్లు అభిప్రాయ పడుతున్నారు. అది అధ్యక్ష పదవీ కాలంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఇప్పటికే పలుమార్లు ట్రంప్‌ను హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్ యుద్ధాన్ని ఎలాగైనా ముగించాలని భావిస్తున్నారు. ఇరాన్‌తో చర్చలు జరపడానికి ప్రయత్నిస్తున్నారు. ఇరాన్ నేతలు మాత్రం ఇందుకు సుముఖత వ్యక్తం చేయటం లేదు. హర్మూజ్‌ను ఆధీనంలోకి తీసుకుని ఇరాన్‌పై పట్టు సాధించడానికి ప్రయత్నాలు చేస్తోంది.

## ఏడేళ్ల తర్వాత భారత్‌కు వస్తున్న జిన్‌పింగ్



చైనా: చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత పర్యటనకు సంబంధించిన ఉత్కంఠకు తెరపడింది. ఏడేళ్ల తర్వాత చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌కు రానున్నారు. న్యూఢిల్లీలో సెప్టెంబర్ 12, 13 తేదీల్లో జరగనున్న బ్రిక్స్ సదస్సుకు ఆయన హాజరవుతారని చైనా అధికారికంగా ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు జిన్‌పింగ్ భారత్‌కు వస్తున్నారు. బ్రిక్స్ సదస్సుకు కేవలం రెండురోజులు మాత్రమే ఉన్న సమయంలో చైనా ఉత్కంఠకు తెరదించింది.

# మూడు భారత్ కంపెనీలపై చర్యలు



యూఎస్ సెనెటర్ల డిమాండ్

అమెరికా: అమెరికా పౌరులు, సంస్థలకు చెందిన డేటాను చోరీ చేస్తున్న కొన్ని భారతీయ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని అధికార రిపబ్లికన్, ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీలకు చెందిన ముగ్గురు సెనెటర్లు కోరారు. సెనెటర్లు రాన్ వైడెన్, షెల్డన్ వైట్‌హౌస్, పాట్ హారిగన్‌లు ఈ మేరకు ట్రంప్ ప్రభుత్వానికి లేఖ రాశారు. సన్‌కిస్డ్ ఆర్గానిక్ ప్రైవేట్ లిమిటెడ్, బెల్‌ట్రాక్స్ లిమిటెడ్, సైబర్‌రూట్ లిమిటెడ్ సంస్థలు హ్యాకింగ్‌కు పాల్పడి వేల మంది అమెరికన్ పౌరులు, సంస్థల డేటాను తస్కరించాయని ఆరోపించారు. ఈ మేరకు యూఎస్ వాణిజ్య శాఖ మంత్రి హోవర్డ్ లట్నిక్‌కు లేఖ రాశారు.

2022లో ఫిఫా వరల్డ్ కప్‌కు ఆతిథ్యమిచ్చేందుకు ఖతార్ ప్రయత్నించిన నేపథ్యంలో అడ్డంకులు తొలగించేందుకు హ్యాకింగ్ గ్రూపులు రంగంలోకి దిగినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఖతార్ ప్రయత్నాలను అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిని హ్యాకింగ్ గ్రూపులు టార్గెట్ చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. యూఎస్‌లోని ప్రైవేటు ఈక్విటీ సంస్థలు, ఫార్మా సంస్థలు, వెయ్యికి పైగా న్యాయవాద సంస్థలూ టార్గెట్‌గా మారినట్టు వార్తలు వెలువడ్డాయి. అయితే ఖతార్ మాత్రం ఈ ఆరోపణలను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. ఖతార్ ప్రభుత్వ ప్రోద్బలంతో ఈ సంస్థలు హ్యాకింగ్‌కు పాల్పడ్డాయని చెప్పేం దుకు ఆధారాలు ఉన్నాయని కూడా సెనెటర్లు తమ లేఖలో పేర్కొన్నారు. నిఘా వ్యవహారాలకు సంబంధించి ప్రతినిధుల సభ కమిటీ మాజీ చైర్మన్ కుటుంబాన్ని కూడా హ్యాకింగ్ గ్రూపులు టార్గెట్ చేశాయని అన్నారు. తమ కార్యకలాపాలను బయటపడకుండా ఉండేందుకు న్యాయ ప్రక్రియలను కూడా దుర్వినియోగం చేశాయని వారు చెప్పారు. గూగుల్ వంటి అమెరికన్ టెక్ కంపెనీలు, మీడియా సంస్థలపై ఆ మూడు కంపెనీలు కేసులు వేశాయని చెప్పారు. అమెరికా సాఫ్ట్‌వేర్, క్లౌడ్ వసతులు, సైబర్ సెక్యూరిటీ టూల్స్ ఆ కంపెనీలకు అందుబాటులో లేకుండా వాటిని ఎంటిటీ లిస్టులో చేర్చాలని వాణిజ్య మంత్రిత్వ శాఖలోని బ్యూరో ఆఫ్ ఇండస్ట్రీ అండ్ సెక్యూరిటీ విభాగాన్ని కోరారు.

# ఎయిర్‌ఫోర్స్ వన్‌లో సమస్య




అమెరికా: యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వినియోగించే ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో బుధవారం సాంకేతిక లోపం తలెత్తింది. ట్రంప్ ప్రయాణానికి ముందు తనిఖీల సందర్భంగా విమానంలోని ఎమర్జెన్సీ స్లైడ్‌ను అకస్మాత్తుగా తెరుచు కుంది. వాషింగ్టన్‌లోని జాయింట్ బేస్ ఆండ్రూస్‌లో ఈ ఘటన జరిగింది. అత్యవసర సందర్భాల్లో విమానం నుంచి కిందకు దిగేందుకు మెట్లకు బదులు ఈ స్లైడ్‌ను వినియోగిస్తారు. డాలస్‌లో ఓ కార్యక్రమానికి వెళ్లేందుకు ట్రంప్ ఎయిర్ బేస్‌కు హెలికాప్టర్‌లో వెళ్లారు. ట్రంప్ అక్కడకు చేరుకున్న సమయంలోనే స్లైడ్ తెరుచుకుంది. దీంతో కొన్ని నిమిషాలపాటు ట్రంప్ హెలికాప్టర్‌లోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఆ తరువాత ట్రంప్ యథాప్రకారం, డాలస్‌కు ఆ విమానంలో వెళ్లారు. అక్కడ దిగాక విలేకరులు విమాన భద్రతపై ట్రంప్‌ను ప్రశ్నించారు. అలాంటి సందేహాలు అవసరమే లేదని ట్రంప్ స్పష్టం చేశారు. ఏ చిన్న సందేహం ఉన్నా విమానంతో తాను ప్రయాణించనని చెప్పారు. ఈ ఎయిర్‌ఫోర్స్ వన్‌ను ఖతార్ ప్రభుత్వం ట్రంప్‌నకు బహుమతిగా ఇచ్చింది. గతంలో ట్రంప్ వినియోగించే బోయింగ్ విమానాలు పాతపడడంతో ట్రంప్ ఈ విమానాన్ని వినియోగిస్తున్నారు. కొత్త విమానాలను బోయింగ్ సరఫరా చేసే వరకూ ట్రంప్ వీటిని వినియోగిస్తారు.

## ఫెర్రీలో అగ్నిప్రమాదం: ఐదుగురి మృతి



మనీలా: ఫిలిప్పీన్స్ పలవాన్ ప్రావిన్స్‌లోని పర్యాటక కేంద్రం సమీపంలో ఫెర్రీ (పడవ)లో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఐదుగురు మరణించారు. మరో 87 మంది గల్లంతయ్యారు. ఈ మేరకు కోస్ట్ గార్డ్ ఉన్నతాధికారి గురువారం వెల్లడించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ప్రమాదంలో 42 మందిని రక్షించినట్లు వివరించారు. వారిలో 38 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది ఉన్నారని చెప్పారు. బుధవారం సాయంత్రం ఎం/వి జూన్ అస్టర్ ఫెర్రీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయని అన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫెర్రీలో సంభవించిన అగ్నిప్రమాదం వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ ప్రమాద సమయంలో ఫెర్రీలో మొత్తం 134 మంది ప్రయాణికులతో పాటు సిబ్బంది ఉన్నారని వివరించారు. మనీలా నుంచి ఈ ఫెర్రీ బయలుదేరిందని పేర్కొన్నారు. కోరన్ మున్సిపాలిటీలోని బారంగే మార్సిల్లా తీరానికి సమీపంలో రాగానే ఫెర్రీలో మంటలు చెలరేగాయిని కోస్ట్‌గార్డ్ ఉన్నతాధికారి తెలిపారు.

## డ్రోన్ దాడి నుంచి తప్పించుకున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు




ఉక్రెయిన్: ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదమిర్ జెలెన్‌స్కీ డ్రోన్ దాడి నుంచి తృటిలో తప్పించుకున్నారు. నార్వే రాజు హెరాల్డ్ అంత్యక్రియల్లో పాల్గొనడానికి జెలెన్స్కీ మంగళవారం విమానంలో మోల్డోవో నుంచి ఓస్లో బయలుదేరారు. విమానం మోల్డోవో నుంచి టేకాఫ్ అవుతున్న సమయంలో ఓ డ్రోన్ విమానాన్ని ఢీకొట్టబోయింది. విమానం వేగంగా ముందుకు కదలటంతో డ్రోన్ దాడి నుంచి తప్పించుకోగలిగింది. లేదంటే పెను ప్రమాదం జరిగి ఉండేది. ఈ విషయాన్ని నార్వే ప్రధాన మంత్రి జోనాస్ గహర్ స్టోర్ బుధవారం మీడియాకు వెల్లడించారు. 'మోల్డోవానుంచి టేకాఫ్ అవుతుండగా జెలన్‌స్కీ ప్రయాణిస్తున్న విమానాన్ని ఓ డ్రోన్ ఢీకొట్టబోయింది. తృటిలో ఆ ప్రమాదం తప్పింది. దీన్ని బట్టి ఆయన ఎలాంటి పరిస్థితుల్లో జీవిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు' అన్నారు. జెలెన్‌స్కీ మంగళవారం సాయంత్రానికి ఓస్లో చేరుకున్నారు. నార్వే ఆర్థిక మంత్రి జెన్స్ స్టోల్టెన్‌బర్గ్, విదేశాంగ మంత్రి ఎస్పెన్ బార్త్ ఐడేలతో భేటీ అయ్యారు. ఎయిర్ డిఫెన్స్ సపోర్ట్‌తో కూడిన మిలటరీ సాయం, సివిల్ అసిస్టెన్స్‌పై చర్చలు జరిపారు. బుధవారం నార్వే రాజు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంత్యక్రియల అనంతరం నార్వే నుంచి కెనడా వెళ్లిపోయారు.

# పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించి సెమీస్‌కు భారత్

**జూనియర్ మహిళా హాకీ మ్యాచ్‌లో విజయం**



జూనియర్ మహిళా ఆసియా కప్ హాకీ 2026 టోర్నీలో భారత జట్టు సంచలన విజయం సాధించింది. చిరకాల ప్రత్యర్థి అయిన పాకిస్థాన్‌ను 19-0 తేడాతో చిత్తుగా ఓడించింది. తద్వారా ఆసియా కప్2026లో సెమీస్‌లోకి దూసుకెళ్లింది. చైనాలోని మోకీ వేదికగా గురువారం క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్- పాక్ జట్లు తలపడ్డాయి. ఆట ప్రారంభమైన 7వ నిమిషంలోనే పూజా సాహూ గోల్ కొట్టడంతో భారత్ ఖాతా తెరిచింది. ఆ తర్వాత రోషిణి ఐంద్, తనుశ్రీ దినేశ్ కదూ, సుఖ్‌వీర్ కౌర్, సనికా చంద్రకాంత్ మనే వరుస గోల్స్ సాధించారు. భారత్ ప్లేయర్లు దూకుడుగా ఆడటంతో ఆది నుంచి పాకిస్థాన్‌పై ఆధిపత్యం కొనసాగించింది. ఇక 23వ నిమిషంలో మనే మరో గోల్ కొట్టింది. అలానే తనూజ, పూజా మాలిక్, పూర్ణిమా యాదవ్ కూడా గోల్స్ సాధించారు. ఫలితంగా తొలి అర్ధ భాగం ముగిసే సరికి భారత్ 10-0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో అర్ధ భాగంలోనూ భారత మహిళా జట్టు విజృంభించింది. మాలిక్ హ్యాట్రిక్ గోల్స్‌తో మెరవగా.. సుప్రియా రెండుసార్లు గోల్ కొట్టింది. క్రిష్ణా శర్మ, బినిమా ధన్, రోషిణి కూడా చక్కటి ఆటతీరును కనబరుస్తూ పాక్‌ను మరింత కష్టాల్లోకి నెట్టారు. చివరి నిమిషంలో రోషిణి మరో గోల్ కొట్టడంతో పాక్‌పై 19-0 గోల్స్ తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. తద్వారా భారత మహిళా హాకీ జూనియర్ జట్టు ఆసియా కప్ సెమీ ఫైనల్లోకి దూసుకువెళ్లింది. సౌత్ కొరియా- మలేషియా మధ్య మ్యాచ్ విజేతతో సెమీస్‌లో భారత్ తలపడుతుంది. ఇక గ్రూప్ దశలో భారత్ ఇప్పటికే జపాన్, మలేషియా, సౌత్ కొరియాలను ఓడించి టాపర్‌గా నిలిచింది.

# వావ్.. శీతల్



- ఓ స్వర్ణం, కాంస్యం కైవసం
- హర్విందర్ జోడీకి పసిడి
- చివరిరోజు భారత్‌కు 6 పతకాలు
- ప్రపంచ ఆర్చరీ పారా సిరీస్

భారత స్టార్, ప్రపంచ నెంబర్‌వన్ శీతల్ దేవి వరల్డ్ ఆర్చరీ పారా సిరీస్ స్టేజ్-3 పోటీల్లో రెండు పతకాలతో అదరగొట్టింది. వ్యక్తిగత విభాగంలో స్వర్ణం, టీమ్ ఈవెంట్‌లో కాంస్యం కొల్ల గొట్టింది. శీతల్‌కు తోడు పారాలింపిక్ చాంపియన్ హర్విందర్ సింగ్, భావన మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో పసిడి సాధించారు. దీంతో పోటీలకు ఆఖరిరోజైన బుధవారం భారత్ ఖాతాలో రెండు స్వర్ణాలు, నాలుగు కాంస్యాలు చేరాయి. ఆద్యంతం ఉత్కంఠగా సాగిన కాంపౌండ్ మహిళల వ్యక్తిగత విభాగం ఫైనల్లో శీతల్ షూటాఫ్‌లో కజకిస్థాన్ ఆర్చర్ ఐజదా సీదాన్‌ను ఓడించి విజేతగా నిలిచింది. శీతల్, ఐజదా హోరాహోరీగా పోరాడడంతో ఐదు రౌండ్లు ముగిసేసరికి స్కోర్లు 144-144తో సమమయ్యాయి. దీంతో ఫలితం తేల్చేందుకు నిర్వహించిన షూటాఫ్‌లో ప్రత్యర్థి ఐజదా పదికి 9 పాయింట్లు స్కోరు చేయగా.. శీతల్ పదికి పదికి కొట్టి స్వర్ణం అందుకుంది. అనంతరం కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ కాంస్యం పోరులో తోమన్ కుమార్ జతగా శీతల్ 157-145తో ఇరాక్ ద్వయం సారా/అబ్బసపై గెలిచి పతకం చేజిక్కించుకుంది. రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్ టైటిల్‌పోరులో హర్విందర్/భావన జోడీ 6-0తో చైనా జంట లియాంగ్ కిరోంగ్/గ్జియా లీని ఓడించి పసిడి దక్కించుకుంది. ఇక, మహిళల రికర్వ్ వ్యక్తిగత ప్లేఆఫ్‌లో భావన 6-0తో భారత్‌కే చెందిన రాజశ్రీ రాథోడ్‌పై నెగ్గి కాంస్యం పట్టేసింది. మహిళల వ్యక్తిగత కాంపౌండ్ మూడోస్థానం పోరులో సరిత 141-140తో వాంగ్ హుటింగ్ (చైనా)ను ఓడించి కాంస్యం ఖాతాలో వేసుకుంది. పురుషుల కాంపౌండ్ వ్యక్తిగత విభాగం ప్లేఆఫ్‌లో తోమన్ కుమార్ 143-138తో అబ్బాస్ ఖాదిమ్ (ఇరాక్)పై నెగ్గి కాంస్యం కైవసం చేసుకున్నాడు.

# చరిత్ర సృష్టించిన ఇషాన్ కిషన్



టీమిండియా బ్యాటర్, వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ అరుదైన ఘనతను అందుకున్నాడు. 39 ఏళ్ల పాటు ఉన్న ఓ రికార్డును బద్దలు కొట్టి తన ఖాతాలో వేసుకున్నాడు. దులీప్ ట్రోఫీ చరిత్రలోనే ఒకే మ్యాచ్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా ఇషాన్ నిలిచాడు. చెపాక్ స్టేడియం వేదికగా సౌత్ జోన్‌తో జరుగుతున్న దులీప్ ట్రోఫీ 2026 ఫైనల్‌లో ఇషాన్ 350 పరుగులు చేశాడు. మరి.. ఇషాన్ సాధించిన ఈ సంచలన రికార్డుకు సంబంధించి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. దులీప్ ట్రోఫీ 2026లో ఈస్ట్ జోన్‌కు ఇషాన్ కిషన్ నాయకత్వం వహిస్తు న్నాడు. అతడి సారథ్యంలో ఈస్ట్ జోన్ జట్టు ఫైనల్‌కు చేరి.. సౌత్ జోన్‌తో తలపడుతోంది. ఈ పాకెట్ డైనమో అసాధరణ ప్రదర్శనతో ఈస్ట్ జోన్ జట్టు విజయం దిశగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో భారీ డబుల్ సెంచరీతో ఆకట్టుకున్న ఇషాన్(270), రెండో ఇన్నింగ్స్‌లో వన్డే తరహాలో చెలరేగి ఆడాడు. కేవలం 98 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 80 పరుగులు చేశాడు. ఈ టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ మొత్తంగా రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 350 పరుగులు చేశాడు. తద్వారా 65 ఏళ్ల దులీప్ ట్రోఫీ చరిత్రలో ఒక మ్యాచ్‌లో 350 పరుగులు చేసిన తొలి బ్యాటర్‌గా కిషన్ అరుదైన రికార్డును సాధించాడు. గతంలో టీమిండియా మాజీ క్రికెటర్ రమణ్ లంబా చేసిన 320 పరుగులే అత్యధికంగా ఉండేది. 1987లో భిలాయ్ వేదికగా వెస్ట్ జోన్‌తో జరిగిన మ్యాచ్‌లో నార్త్ జోన్ తరపున లంబా ఈ ఘనత సాధించాడు. దాదాపు 39 ఏళ్ల తర్వాత తాజా నాక్‌తో లంబాను కిషన్ అధికమించి సరికొత్త చరిత్ర సృష్టించాడు.

# మౌనం వీడిన రోహిత్ శర్మ

***వన్డే ప్రపంచ కప్ 2027పై క్లారిటీ***



వచ్చే ఏడాదిలో వన్డే ప్రపంచ కప్ జరగనుంది. ఈ టోర్నీకి చాలా సమయం ఉన్నప్పటికీ.. అందరి దృష్టి టీమిండియా స్టార్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలపైనే ఉంది. వీరు 2027 ప్రపంచ కప్‌లో ఆడతారా లేదా అనే సందేహాలు అభిమానుల్లో వ్యక్తమవుతున్నాయి. అలానే పలు సందర్భాల్లో రోహిత్ శర్మ.. రానున్న టోర్నీలో ఆడతాడా అనే అంశంపైనే ఎక్కువ చర్చలు జరుగుతుంటాయి. ఈ క్రమంలో ప్రపంచ కప్2027లో తన భాగస్వామ్యం ఉంటుందా లేదా అనే దానిపై తాజాగా రోహిత్ స్పందించాడు. ముంబైలో జరిగిన 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్' కార్యక్రమంలో పాల్గొన్న రోహిత్‌ను ఓ మీడియా ప్రతినిధి 2027 వన్డే ప్రపంచకప్ ఆడటంపై ప్రశ్నించాడు. దీనికి హిట్‌మ్యాన్ స్పందిస్తూ 'అక్టోబర్ 2027 చాలా దూరంలో ఉంది, అప్పుడు ఆలోచిద్దాం' అని సమాధానమిచ్చాడు. అలానే ఇక ఒకవేళ భారత్ మళ్లీ టైటిల్ గెలిస్తే 2024 టీ20 ప్రపంచకప్ విజయానంతరం ముంబైలో నిర్వహించినట్టుగా ఓపెన్ బస్ పరేడ్ ఉంటుందా? అని మరొకరు ప్రశ్నించారు. ప్రస్తుతానికి అలాంటి బస్ పరేడ్ సాధ్యం కాకపోవచ్చని రోహిత్ తెలిపాడు. ఇక రోహిత్ శర్మ విషయానికి వస్తే.. టెస్టులు, టీ20లకు ఇప్పటికే దూరమైన రోహిత్, వన్డేల్లో మాత్రం అద్భుతమైన ఫామ్‌లో కొనసాగుతున్నా డు. ఆయన చివరిగా ఇంగ్లండ్‌పై ఆడిన వన్డే మ్యాచ్‌లో అద్భు తమైన సెంచరీ (138 పరుగులు) సాధించాడు. ఆ శతకాన్ని గుర్తు చేస్తూ రోహిత్ ఫామ్ పట్ల ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని ఇటీవలే మీడియా సమావేశంలో బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా స్పష్టం చేశారు.

# 47 ఏళ్ల వయసులో సంచలనం



సౌతాఫ్రికా మాజీ స్పిన్నర్ ఇమ్రాన్ తహీర్ 47 ఏళ్ల వయసులో సంచలనం సృష్టించాడు. కరేబియన్ ప్రీమియర్ లీగ్ 2026లో అదిరిపోయే ప్రదర్శన చేశాడు. గయానా వారియర్స్ కెప్టెన్ వ్యవహరిస్తున్న ఇమ్రాన్ తహీర్.. సెయింట్ లూసియా బ్యాటర్లను బెంబెలెత్తించాడు. దీంతో గురువారం ప్రొవిడెన్స్ స్టేడియం వేదికగా జరిగిన లీగ్ మ్యాచ్‌లో సెయింట్ లూసియా కింగ్స్‌ను 4 వికెట్ల తేడాతో గయానా చిత్తు చేసింది. ఈ విజయంతో గయానా జట్టు తమ అగ్రస్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది. ఇక ఈ మ్యాచ్‌లో గయానా కెప్టెన్ ఇమ్రాన్ తహీర్ స్పిన్ వలలో చిక్కుకుని సెయింట్ లూసియా కింగ్స్ విలవిల్లాడారు. అతడు తన నాలుగు ఓవర్ల కోటాలో కేవలం 17 పరుగులు మాత్రమే ఇచ్చి ఏకంగా 5 వికెట్లు పడగొట్టాడు. అతడితో పాటు మరో స్పిన్నర్ మెహది హసన్ మిరాజ్ మూడు వికెట్లు సాధించాడు. ఈ అద్భుత ప్రదర్శనతో తహీర్ పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. టీ20 క్రికెట్‌లో అత్యధిక ఐదు వికెట్ల ఘనత సాధించిన జాబితాలో తహీర్ రెండో స్థానంలో నిలిచాడు. తహీర్‌కు ఇది ఆరో ఫైవ్ వికెట్ హాల్ కావడం విశేషం. తాజాగా ప్రదర్శనతో దిగ్గజ క్రికెటర్లు భువనేశ్వర్ కుమార్, లసిత్ మలింగ, రషీద్ ఖాన్,షాహీన్ షా అఫ్రిది, షకీబ్ అల్ హసన్‌లను తహీర్ అధిగమించాడు. వీరంతా ఐదుసార్లు ఫైవ్ వికెట్ హాల్ సాధించారు. కాగా జాబితాలో నమీబియా మాజీ పేసర్ డేవిడ్ వీస్(7) అగ్రస్థానంలో ఉన్నాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన సెయింట్ లూసియా 18.5 ఓవర్లలో కేవలం 119 పరుగులకే కుప్పకూలింది. కింగ్స్ ఇన్నింగ్స్‌లో కమిల్ పూరన్(43), ఓబస్ పీనార్(35)లు మాత్రమే రాణించారు. అనంతరం ఈ స్వల్ప లక్ష్యాన్ని గయానా వారియర్స్ జట్టు 6 వికెట్లు కోల్పోయి 18.3 ఓవర్లలో ఛేదించింది. గయానా బ్యాటర్లలో గ్లెన్ ఫిలిప్స్(37), క్వెంటిన్ శాంప్సన్(37) టాప్ స్కోరర్లగా నిలిచారు. ఇక 47 వయస్సులోనూ అద్భుతంగా రాణిస్తున్న తహీర్‌పై క్రికెట్ అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

చైతన్య రథం సినిమా
శుక్రవారం 11 సెప్టెంబర్ 2026 X

# ఎన్టీఆర్‌కు గ్యాప్ కలిసొస్తుందా!?




ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'డ్రాగన్' మూవీ రెండడుగులు ముందుకేస్తే నాలుగడుగులు వెనక్కి సాగుతున్నట్టుగా ఉంది. అన్నీ అనుకున్నట్టు జరిగి ఉంటే 'డ్రాగన్' మూవీ ఈ యేడాది జనం ముందుకు రావాలి. అయితే మధ్యలో కొన్ని అనివార్య కారణాల వల్ల 'డ్రాగన్' షూటింగ్ ముందుకు సాగలేదు. ఈ మధ్య ఎన్టీఆర్ భుజానికి ఆపరేషన్ జరిగింది. ఈ కారణంగా కూడా షూటింగ్‌లో జాప్యం చోటు చేసుకుంది. ఇలా ఏదో ఒక కారణంగా 'డ్రాగన్' షూటింగ్ అనుకున్న తీరున సాగడం లేదు. మళ్ళీ యన్టీఆర్ 'డ్రాగన్' చిత్రీకరణలో పాలుపంచు కుంటున్నారని తెలియగానే అభిమానుల ఆనందం అంబరమంటు తోంది. ఏమైనా 'డ్రాగన్' ఈ యేడాది వెలుగు చూడడం లేదు. అందువల్ల మళ్ళీ జూనియర్ కెరీర్‌లో గ్యాప్ పడిందనే చెప్పాలి. అయితే ఈ గ్యాప్ – సక్సెస్ రూటుకు దారితీసేదే అని ఫ్యాన్స్ భావిస్తున్నారు. యన్టీఆర్ సోలో హీరోగా ఎంట్రీ ఇచ్చింది మొదలు 2001 నుంచి 2008 వరకు ప్రతి యేటా సినిమాలను రిలీజ్ చేస్తూనే వచ్చారు. అయితే 2008లో 'కంత్రి' సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. దాంతో సరైన సబ్జెక్ట్ కోసం ఎదురుచూశారు. ఆ సమయంలో కొంత గ్యాప్ తీసుకోవలసి వచ్చింది. తరువాత 2010లో సంక్రాంతికి 'అదుర్స్'తో భలేగా అలరించారు. ఆ సినిమాలో యన్టీఆర్ పంచిన వినోదాన్ని అభిమా నులు ఎప్పటికీ మరచిపోలేరు. అదే ఏడాది దసరా కానుకగా వచ్చిన యన్టీఆర్ మూవీ 'బృందావనం' సైతం అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. 2009లో యన్టీఆర్ సినిమా రిలీజ్ కాకపోయినా, మరుసటి సంవత్సరం ఫ్యాన్స్ కు డబుల్ ధమాకా అందించారు. ఆ తరువాత 2018 వరకు మళ్ళీ గ్యాప్ లేకుండా ప్రతి యేటా కనీసం ఓ సినిమానైనా జనం ముందు నిలుపుతూ వచ్చారు ఎన్టీఆర్. వాటిలో జయాపజయాలు ఉన్నాయి. 'ట్రిపుల్ ఆర్' కోసం గ్యాప్ అనివార్యమయింది. 2022లో 'ట్రిపుల్ ఆర్' వెలుగు చూసింది. ఆ సినిమా బంపర్ హిట్ కావడమే కాదు ఎన్టీఆర్‌ను గ్లోబల్ స్టార్‌గానూ నిలిపింది. 'ట్రిపుల్ ఆర్' గ్రాండ్ సక్సెస్ తరువాత మళ్ళీ వరుసగా చిత్రాలు చేస్తూ సాగాలనే ఎన్టీఆర్ నిర్ణయించారు. అయితే 2023లో ఏ సినిమానూ రిలీజ్ చేయలేకపోయారు. 2024లో 'దేవర'తో జనాన్ని మెప్పించారు. మరుసటి సంవత్సరం వచ్చిన 'వార్ -2' మెప్పిస్తుందని అందరూ ఆశించారు. అయితే ఆ సినిమా అభిమానులకు నిరాశనే మిగిల్చిం ది. దాంతో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'డ్రాగ న్'పైనే ఆశలు పెట్టుకున్నారు. ఆ మూవీ ఈ యేడాది వెలుగు చూడదని తేలిపోయింది. అలా 2026లో ఎన్టీఆర్ సినిమా రిలీజ్ కాకపోవడంతో మళ్ళీ గ్యాప్ వచ్చింది. ఈ గ్యాప్ తరువాత రాబోయే 'డ్రాగన్' ఖచ్చితంగా బంపర్ హిట్ అవుతుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇలా గ్యాప్స్ తరువాత అలరిస్తూ సాగిన యన్టీఆర్ 'డ్రాగన్'తో ఏ రేంజ్‌లో మురిపిస్తారో చూడాలి.

# ప్రశాంత్ నీల్.. మూవీకి లైన్ క్లియర్




కేజీఎఫ్, సలార్ ఫేమ్ ప్రశాంత్ నీల్ సమర్పణలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న హారర్ థ్రిల్లర్ '418'. కీర్తన్ నందగౌడ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతీ పగడాల కీలక పాత్రల్లో నటించారు. అయితే ఇప్పటికే విడుదల కావాల్సిన ఈ చిత్రం అనూహ్యంగా వాయిదా పడింది. సినిమాలో హర్రర్ సన్నివేశాల విషయంలో సెన్సార్ బోర్డ్ తీవ్ర అభ్యంతరాలు పెట్టడంతో మేకర్స్ మూవీ, ట్రైలర్, రిలీజ్ అన్నింటినీ వాయిదా వేసుకోక తప్పలేదు. అయితే.. తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డ్ ఈ చిత్రానికి 'ఏ' సర్టిఫికేట్ ఇచ్చి ప్రేక్షకులను హెచ్చరించింది. అలానే ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 18న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమాతో ఒక నెవర్ బిఫోర్ హారర్ థ్రిల్లర్ ని నీల్, మైత్రి సంస్థ తీసుకువస్తున్నట్లుగా సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. మరి '418' ఏ మేరకు ప్రేక్షకులను థ్రిల్ చేస్తుందో చూడాలి!

# బోయపాటికి.. హీరో దొరికేశాడు



టాలీవుడ్‌లో 'మాస్' అనే పదానికి నిలువెత్తు రూపం దర్శకుడు బోయపాటి శ్రీను. థియేటర్లలో సాధారణ ప్రేక్షకుడి చేత కూడా ఈలలు వేయించేలా హై-ఓల్టేజ్ యాక్షన్ సీన్లు, బాక్సాఫీస్ దద్దరిల్లిపోయే మాస్ డైలాగులు, వాటికి తోడు గుండెలను పిండేసే కుటుంబ భావోద్వేగాలు.. ఇవీ బోయపాటి శైలి ప్రత్యేకతలు. కథ పాతదే అయినా, దాన్ని తెరపై ఆయన ఆవిష్కరించే విధానం, హీరోల మాస్ ఇమేజ్‌ని వంద రెట్లు పెంచే శైలి ఆయనకే సొంతం. టాలీవుడ్ కమర్షియల్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన బోయపాటికి అఖండ లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత సరైన హిట్ పడలేదనే చెప్పాలి. ఆ తర్వాత వచ్చిన 'స్కంద', 'అఖండ-2' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో అలరించలేకపోయాయి. అఖండ-2 వచ్చి నెలలు గడుస్తున్నా బోయపాటి నుంచి తదుపరి సినిమాపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో ఆయన నెక్స్ట్ ప్రాజెక్ట్ ఎవరితో ఉంటుంది? అసలు ఆయనకు హీరో దొరికాడా లేదా? అనే చర్చ ఫిల్మ్ నగర్ వర్గాల్లో గట్టిగా సాగింది. అయితే, ఇప్పుడు బోయపాటి లైన్లో ఒక క్రేజీ తమిళ హీరో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ హీరో మరెవరో కాదు.. తెలుగులోనూ మంచి మార్కెట్ ఉన్న తమిళ స్టార్ కార్తీ. ఇటీవల కార్తీ నటించిన సర్దార్-2 ప్రీ రిలీజ్ వేడుకకు బోయపాటి శ్రీను హాజర య్యారు. ఈ వేదికపైనే బోయపాటి, కార్తీతో తనకున్న కాంబినేషన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బోయపాటి మాట్లాడుతూ కార్తీతో సినిమా చేయడం కోసం చాలా సార్లు సిట్టింగ్స్ వేశానని, అనేక కథలు వినిపించినప్పటికీ ప్రాజెక్ట్ సెట్ కాలేదని ఓపెన్‌గా చెప్పారు. అంతేకాదు అల్లు అర్జున్‌తో తీసి హిట్ కొట్టిన 'సరైనో డు' కథను బోయపాటి ముందుగా కార్తీకే వినిపించారట. కథ విన్న కార్తీ కొన్ని మార్పులు చేర్పులు సూచించగా, ఆ మార్పులు చేయడానికి బోయపాటి సుముఖం గా లేకపోవడంతో ఆ ప్రాజెక్ట్ కార్తీ చేయలేదు. అయితే ఈసారి మాత్రం బోయపాటి శ్రీను చాలా పట్టుదలగా ఉన్నట్లు కనిపిస్తోంది. ఎలాగైనా కార్తీని ఒప్పించి, ఒక కడక్ మాస్ కథను ఫైనల్ చేయాలని గట్టిగా ప్రయత్నిస్తున్నా రట. ఆ కథ లాక్ అయిన వెంటనే సినిమా పట్టాలెక్క డమే తరువాయి. ఏదేమైనా మాస్ డైరెక్టర్ బోయపాటి – కార్తీ కాంబినేషన్ సెట్ అయితే మాత్రం బాక్సాఫీస్ వద్ద పూనకాలు ఖాయమని చెప్పవచ్చు.

# 'అ' బ్లడీ హంగర్ గ్లింప్స్ విడుదల



రాహుల్ విజయ్, అర్చన అయ్యర్ హీరోహీరోయిన్లుగా రూపుదిద్దుకుంటోన్న 'అ' సినిమాపై ఇప్పటికే మంచి బజ్ నెల కొన్న విషయం తెలిసిందే. ఇటీవల అడివి శేష్ విడుదల చేసిన సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌కు మంచి స్పందన రావడంతో.. తాజాగా 'బ్లడీ హంగర్' పేరుతో ఫస్ట్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. డెబ్యూ ప్రొడక్షన్ హౌస్‌లు స్టార్ బాక్స్ స్టోరీస్, రిపుల్ స్లైడ్ స్టూడియోస్ బ్యానర్లపై రూపొందుతోన్న ఈ థ్రిల్లర్ చిత్రానికి కనకరావు తొనంగి, అభిషేక్ కె, ప్రముఖ ఎడిటర్ గ్యారీ బీఎ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. సాయి బాలి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం 2026 అక్టోబర్ 9న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలయ్యేందుకు ముస్తాబవుతోంది. డైలాగ్స్ లేకుండా రూపొందించిన ఈ గ్లింప్స్.. భయంకరమైన విజువ ల్స్, ఆసక్తికరమైన కథనంతో మొదటి నుంచే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. యువతుల అదృశ్యానికి సంబంధించిన ఓ ఉత్కంఠభరితమైన ఇన్వెస్టిగేషన్ చుట్టూ కథ సాగనున్నట్లుగా ఈ గ్లింప్స్ తెలియజేస్తోంది. అదే సమయంలో చీకటిలో పనిచేస్తున్న ఓ మిస్టీరియస్ దుష్టశక్తిని కూడా పరిచయం ఇందులో పరిచ యం చేశారు. ఆకట్టుకునే విజువల్స్, షార్ప్ ఎడిటింగ్, సస్పెన్స్ తో కూడిన నెరేషన్ సినిమాపై ఆసక్తిని పెంచేస్తున్నాయి. 'అమ్మాయి', 'అదృశ్యం', 'అన్వేషణ' అనే పదాలను ఉపయోగి స్తూ సినిమా ప్రధానంగా ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో ఈ సినిమా ఉంటుందనే విషయం తెలియజేయడంతో ఈ గ్లింప్స్ సక్సెస్ అయిందనే చెప్పుకోవాలి. శ్రీచరణ్ పాకాల అందించిన థంపింగ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్.. హైలెట్ అనేలా ఉంది. మిస్టరీ, ఎమోషన్, ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో కూడిన డార్క్ థ్రిల్లర్‌గా 'అ' తెరకెక్కుతున్నట్లు ఈ గ్లింప్స్ క్లారిటీ ఇచ్చేసింది. ఇకపై ప్రమోషన్స్ విషయంలో స్పీడ్ పెంచనున్న ట్లుగా మేకర్స్ ఈ అప్డేట్‌లో తెలిపారు.

# మోక్షజ్ఞ తొలి సినిమాలో శ్రీలీల?



బాలకృష్ణ నటవారసుడుగా మోక్షజ్ఞ తారకరామతేజను తెరపై చూడాలని అభిమానులు కొన్నేళ్ల నుంచీ ఎదురుచూస్తున్నారు. వారి అభిలాష ఈ ఏడాది ఆరంభంలో నెరవేరుతుందని భావించారు. అప్పట్లో 'హనుమాన్' దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో మోక్షజ్ఞ హీరోగా ఓ సినిమా పట్టాలెక్కాల్సి ఉంది. చివరి నిమిషం లో ఆ ప్రాజెక్ట్ క్యాన్సిల్ అయింది. ఇప్పుడు నందమూరి కళ్యాణ్ రామ్ తన 'బింబిసార'తో దర్శకునిగా పరిచయం చేసిన వశిష్ఠ డైరెక్షన్ లో మోక్షజ్ఞ సినిమా అని ప్రకటించారు. చిరంజీవి హీరోగా 'విశ్వంభర' చిత్రాన్ని తెరకెక్కించారు వశిష్ఠ. ఆ సినిమా విడుదల కావలసి ఉంది. ఈ నేపథ్యంలోనే బాలయ్య తనయుడు మోక్షు హీరోగా వశిష్ఠ డైరెక్షన్‌లో సినిమా అని ప్రకటన వెలువడడం విశేషంగా మారింది. ఈ చిత్రంలో మోక్షజ్ఞ సరసన శ్రీలీల నాయికగా నటిస్తోందని వినికిడి. బాలయ్యతో శ్రీలీల నటించిన 'భగవంత్ కేసరి' ఘనవిజయం సాధించింది. అందువల్ల మోక్షుతో శ్రీలీల జోడీ కూడా ఆకట్టుకుం టుందని ఫ్యాన్స్ ఆనందిస్తున్నారు. మోక్షజ్ఞ సరసన శ్రీలీల నటిస్తుందన్న విషయంపై ఇప్పటి దాకా ఏ క్లారిటీ లేదు. దర్శకుడు వశిష్ఠ కానీ, ఈ చిత్రాన్ని నిర్మిస్తోన్న మైత్రీ మూవీమేకర్స్ అధినేతలు కానీ హీరోయిన్ ఎవరో ప్రకటించలేదు. అయితే మోక్షు జోడీగా శ్రీలీల నటిస్తే బాగుంటుందని కొందరు ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. తండ్రి బాలకృష్ణతో శ్రీలీల కూతురులాంటి పాత్రలో నటించిన భగవంత్ కేసరి' ఘనవిజయం సాధించింది. ఆ కోణంలో చూస్తే బాలయ్య నటవారసుడు మోక్షుకు కూడా శ్రీలీల పాదం అచ్చివస్తుందని అభిమానుల అభిప్రాయం.ఇదిలా ఉంటే తెలుగు చిత్రాల్లో శ్రీలీల ట్రాక్ రికార్డ్ అంత గొప్పగా లేదు. 'భగవంత్ కేసరి'తో పాటు రవితేజతో నటించిన 'ధమాకా', అల్లు అర్జున్ సరసన చిందేసిన 'పుష్ప-2' చిత్రాలు మాత్రమే బంపర్ హిట్స్ సాధించాయి. మిగిలినవన్నీ ఏ మాత్రం మురిపించలేక పోయాయి. అందువల్ల కొందరు శ్రీలీల లెగ్‌పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. హీరోలుగా తెరంగేట్రం చేసిన కొత్తవారితో శ్రీలీల నటించింది. ఆ రెండూ కన్నడ చిత్రాలే కావడం గమనా ర్హం. శ్రీలీల తొలిసారి నాయికగా కనిపించిన చిత్రం 'కిస్' – ఆ సినిమా హీరో విరాట్‌కు కూడా అదే మొదటి చిత్రం. శతదినో త్సవం చూసింది. తరువాత కిరీటి రెడ్డి హీరోగా పరిచయమైన 'జూనియర్'లోనూ శ్రీలీలనే నాయిక. ఈ సినిమా ఆకట్టుకోలేక పోయింది. అందువల్ల మోక్షు జోడీగా శ్రీలీల నటిస్తే అంతగా రక్తి కట్టదు అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. పైగా ఇప్పటికే పవన్‌కళ్యాణ్, మహేశ్ బాబు, అల్లు అర్జున్ వంటి సీనియర్స్ తో చిందేసిన శ్రీలీల మోక్షు జోడీగా కనిపించినా మురిపించలేదనీ కొందరు చెబుతున్నారు. ఇలా మోక్షు తొలి సినిమాలో శ్రీలీల నటిస్తే బాగుంటుందని కొందరు, అంతగా ఒప్పదని మరికొంద రు భావిస్తున్నారు. నవంబరులో మొదలు కానున్న మోక్షజ్ఞ సినిమాలో ఎవరు హీరోయిన్‌గా ఎంపికవు తారో చూడాలి.